www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 51 సోమవారం, జూలై 06, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## మెట్రోపై ప్రత్యేక
# చొరవ చూపండి

**● తెలంగాణకు ఫేజ్-1 ● అప్పగింతలో వేగం పెంచాలి ● ఫేజ్-2 నిర్మాణానికి తక్షణమే అమోదం తెలపాలి ● ఎస్‌బీఐ క్యాప్స్‌ను తక్షణమే నియమించండి ● ఆలస్యమయ్యేకొద్దీ ప్రాజెక్టు వ్యయం పెరిగే ప్రమాదం ● కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి వేర్వేరు లేఖలు**



**హైదరాబాద్, జూలై 05:** హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-1ను తెలంగాణకు బదిలీ చేసే విషయంలో వేగం పెంచాలనీ, ఫేజ్-2 నిర్మాణానికి తక్ష?ణమే ఆమోదం తెలపాలని ఆయన విన్నవించారు. ఎస్‌బీఐ క్యాప్స్‌ను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేసే కొద్దీ మెట్రో రైలు ప్రాజెక్టు వ్యయం పెరిగే ప్రమాదం ఉందని మిగతా2లో...

## నన్ను, పవన్‌ను తిట్టించడానికి వైసీపీ ఫండింగ్: సీఎం చంద్రబాబు



**హైదరాబాద్,జూలై 05:**మీడియాతో చిట్‌చాట్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. తనను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను తిట్టించడానికి వైసీపీ పార్టీ సోషల్ మీడియా బ్యాచ్‌కి భారీగా ఫండింగ్ ఇస్తోందని అన్నారు. డబ్బులు ఎరచూపి తమపై దుష్ప్రచారం చేయిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా2లో...

## వచ్చే మూడు రోజులు వర్షాలు..

**- హైదరాబాద్ వాతావరణ కేంద్రం**



**హైదరాబాద్, జూలై 05:**బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందని, ఇది ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీర ప్రాంతానికి సమీపంలో కేంద్రీకృతమై మిగతా2లో...



## మజ్లిస్ అంటే భయమా? ప్రేమా?

**- కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, జూలై 05:** సల్కం చెరువు బఫర్ జోన్ లో బారిస్టర్ ఫాతిమా ఒవైసీ విద్యా సంస్థలు ఉన్నట్లు తీవ్ర ఆ రోపణలు వస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. మజ్లిస్ అంటే భయమా? ప్రేమా? లేక రెండూ ఉన్నా యా? అని ఆయన ఆదివారం 'ఎక్స్' వేదికగా రాష్ట్ర ప్ర భుత్వాన్ని ప్రశ్నించారు. మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకునే

మిగతా2లో...

## కేసీఆర్‌పై కక్షతోనే కాళేశ్వరం మోటార్లు
# నడపడంలేదు?

**- వారం రోజులు అప్పగిస్తే రాష్ట్రమంతా నీళ్లు పారిస్తాం**

**● మేడిగడ్డతో అవసరం లేకుండానే కన్నెపల్లి నుంచి నీటి తరలింపు సాధ్యం ● ప్రభుత్వం స్పందించకుంటే 50వేల మందితో పంప్‌హౌస్ ముట్టడి : బీఆర్ఎస్ వర్కింగ్ ● ప్రెసిడెంట్ కేటీఆర్ పంప్‌హౌస్ పరిశీలన**



**మహదేవపూర్/ జనగామ/అదిలాబాద్, జూలై 05:** కేసీఆర్‌పై ఉన్న రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్లను నడపడంలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల బృందం జయశంకర్ ?భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించింది.. ఈ సందర్భంగా ?ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ప్రస్తుతం 98వేల క్యూసెక్కుల గోదావరి నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని తెలిపారు. ఎంతటి కరువులోనైనా నీటి నిల్వ ఉండే అద్భుతమైన ప్రాంతం కన్నెపలి అని, మేడిగడ్డ మిగతా2లో...



## దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

**సియోల్, జూలై 05:** సౌత్ కొరియాలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. సియోల్‌లో ఇవాళ (ఆదివారం) మంత్రి లోకేశ్‌తో దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శాంసంగ్, ఎల్‌జీ, ఎస్‌కే, ఏఎస్ఐపీ-ఏపీఏసీటీ ఓశాట్‌ల ఆధారంగా ఇండియా సెమీకండక్టర్ మిషన్, ఏపీ ఎలక్ట్రానిక్స్ పాలసీ 4.0 కోసం చర్యలు చేపట్టాలని మిగతా2లో...

## మేడిగడ్డలో నీరు నింపడం
# అసాధ్యం

**ప్రమాదమని ఎన్‌డీఎస్‌ఏ హెచ్చరించింది**

**పొరపాట్లను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం**

**2027 లోగా కాళేశ్వరం మరమ్మతులు పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, జూలై 05:** మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఈ ఏడాది నీరు నింపడం సాధ్యం కాదని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సచివాల యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 'మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లో లోపాలున్నాయని నిపుణులు తెలిపారు. నీరు నిల్వ చేస్తే మేడిగడ్డ కొట్టుకుపోతుంది. భద్రాచలంతో పాటు దాదాపు 40 గ్రామాలు మునిగిపోతాయని ఇంజినీర్లు చెప్పారు. ప్రాజెక్ట్ నాణ్యతతో నిర్మించి ఉంటే వినియోగించేందుకు మాకు అభ్యంతరం లేదు. బ్యారేజీల గేట్లు దింపే మిగతా2లో...



## మేడిగడ్డపై బిఆర్ఎస్ నాయకుల రాజకీయ డ్రామాలు: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 05:** మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో బిఆర్ఎస్ నాయకులు రాజకీయ డ్రామాలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేయడం లేదని, ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ ఏకైక లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం లేదని, ప్రజల ప్రాణ రక్షణే ప్రభుత్వ లక్ష్యమని, కేంద్ర నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ స్పష్టమైన సూచనలు ఇచ్చిన తర్వాత కూడా

మిగతా2లో...

## ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఆ కలను
# సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**● హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ● ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబాటు ● 361 మంది లబ్దిదారులకు 2 బీహెచ్‌కే పట్టాల పంపిణీ : మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్**




**హైదరాబాద్, జూలై 05:** ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో లక్ష ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదలు ఉపాధి పొందుతున్న ప్రాంతాలకు సమీపంలోనే గృహాలు నిర్మించి అందజేస్తామని తెలిపారు. ఇందుకోసం అవసరమైతే విలువైన ప్రభుత్వ భూములను కేటాయించడానికీ వెనుకాడబోమన్నారు. ఆదివారం హైదరాబాద్ జిల్లా మిగతా2లో...

# మెట్రోపై ప్రత్యేక చొరవ చూపండి

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మనోహర్‌లాల్ ఖట్టర్, జి.కిషన్‌రెడ్డిలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం వేర్వేరుగా లేఖలు రాశారు. గత నెల 23, 24 తేదీల్లో కిషన్‌రెడ్డి సమక్షంలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మనోహర్‌లాల్ ఖట్టర్‌తో జరిగిన సమావేశాల్లో హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 బదిలీ, ఫేజ్-2 విస్తరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, వాటిల్లో ఏ ఒక్కటీ అమల్లోకి రాలేదని సీఎం ఎత్తిచూపారు. ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ (ఎస్‌బీఐ క్యాప్స్)కు హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 విలువ నిర్ధారణ, ఆర్థిక పరిస్థితుల సమీక్ష, తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ చేసేందుకు అవసరమైన ఆర్థిక పరిశీలన బాధ్యతలు అప్పగించేందుకు అంగీరించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతమున్న అధిక వడ్డీ రుణాలను తక్కువ వడ్డీ రుణాలుగా మార్చే రీఫైనాన్సింగ్ అవకాశాలను కూడా ఎస్‌బీఐ క్యాప్స్ పరిశీలించాలంటూ నిర్ణయించిన విషయాన్ని ప్రస్తావించారు. మెట్రో ఫేజ్-2 నిర్మాణానికి భారీ స్థాయిలో పెట్టుబడులు అవసరమవుతాయని వివరించారు. అందుకే అదే సంస్థ ద్వారా అవసరమైన ఆర్థిక నమూనా, దీర్ఘకాలిక రుణాలు, నిధుల సమీకరణ మార్గాలు, ప్రాజెక్టు అమలుకు కావాల్సిన ఆర్థిక వ్యూహాన్ని రూపొందించాలని సమావేశంలో నిర్ణయించినట్టు తెలిపారు. ఈ ప్రక్రియ కోసం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్)ను వెంటనే ఖరారు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ వ్యవహారాన్ని సమన్వయం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మున్సిపల్ పరిపాలనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని నోడల్ అధికారిగా నియమించినట్టు పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు కేంద్రం ఎస్‌బీఐ క్యాప్స్‌ను అధికారికంగా నియమించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను కూడా ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి పంపలేదని గుర్తుచేశారు. దీంతో మెట్రో ఫేజ్-1 బదిలీ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయిందనీ, రోజువారీ నిర్వహణలో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌బీఐ క్యాప్స్ జాప్యం వల్ల మెట్రో ఫేజ్-2 సమగ్ర ప్రాజెక్టు నివేదికలకు కేంద్ర అనుమతులు కూడా ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల నిధుల సమీకరణ ముందుకు సాగట్లేదనీ, ప్రాజెక్టు ప్రారంభం మరింత ఆలస్యమవుతున్నదని తెలిపారు. ఇలా ఆలస్యమయ్యే కొద్దీ ధరల పెరుగుదల, వడ్డీ భారం, నిర్మాణ సామగ్రి వ్యయం పెరగడం వంటి కారణాలతో ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటనీ, పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ, విస్తరిస్తున్న నగర పరిధి, భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుంటే మెట్రో విస్తరణ తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఫేజ్-1 బదిలీ పూర్తయి, ఫేజ్-2 వేగంగా అమలైతే నగర ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా నగరాభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. కేంద్ర మంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత శాఖలతో సమన్వయం చేయాలని సీఎం కోరారు.

# కేసీఆర్‌పై కక్షతోనే కాళేశ్వరం మోటార్లు నడపడంలేదు?

(మొదటి పేజీ తరువాయి)

బ్యారేజీతో అవసరం లేకుండానే కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేసి ఫ్లడ్ ఫ్లో ద్వారా మిడ్ మా నేరు, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లికి నీటిని తరలించవచ్చని పేర్కొన్నారు. నీళ్లు ఇవ్వాలని రైతులు, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, రసమయి బాలకి షన్ కోరినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కన్నెపల్లి పంపులు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయనే విషయం కాంగ్రెస్ నాయకులకు కూడా తెలుస న్నారు. ఒకవేళ నీళ్లిస్తే రైతులకు యూరియా, మద్దతు ధర, బోనస్, 24 గంటల కరెంట్ ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే రేవంత్ రెడ్డి సర్కార్ మోటా ర్లు ఆన్ చేయడం లేదని ఆరోపించారు. ఎన్డీఎస్‌ఏ నివేదికలను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తోందన్నారు. కేసీఆర్‌కు వారం రోజు లు కాళేశ్వరం ప్రాజెక్టును అప్పగిస్తే రాష్ట్రమంతటా నీళ్లు పారిస్తామని సవాల్ విసిరారు.

**హైదరాబాద్‌కు తాగునీటి సంక్షోభం**

రాష్ట్రంలో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, ఎల్‌నినో ప్రభావం ఉంటుందని తాము మూడు నెలల క్రితమే హెచ్చరించామని కేటీఆర్ గుర్తు చేశారు. ఉమ్మడి ఏడు జిల్లాలకు సాగునీటితో పాటు హైదరాబాద్ కు తాగునీరు అందించే సామర్థ్యం కాళేశ్వరానికి ఉందన్నారు. కాంగ్రెస్ చేతకానితనం వల్ల ప్రాజెక్టును పడావు పెట్టడంతో హైదరాబాద్‌లో రోజుకు 15 వేల వాటర్ ట్యాంకర్లు తిరుగుతున్నాయని అన్నారు. త్వరలోనే తీవ్ర తాగునీటి సంక్షోభం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రూ.94 వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే .. అందులో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేయడంపై కేటీఆర్ మండిపడ్డారు. 'సీఎం రేవంత్‌రెడ్డికి సోయి … మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి స్పృహ ఉందా..అని ప్రశ్నించారు. కాళేశ్వరం వల్లే రాష్ట్రం వరి ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటి నెంబర్ వన్ స్థానాని కి చేరిందని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో సుంకిశాల గోడ కూలినా, వట్టెం పంప్‌హౌస్ కొట్టుకుపోయినా, ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలి ఎనిమిదిమంది చనిపోయినా పట్టించుకోని ప్రభుత్వం, కాళేశ్వరంపై మాత్రం విషం చిమ్ముతోందని ధ్వజమెత్తారు. కక్షపూరిత రాజకీయాలు పక్కన పెట్టి కన్నెపల్లి మోటర్లు నడపాలని, లేనిపక్షంలో 50 వేల మంది రైతులతో కలిసి పంప్‌హౌస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. పర్యటనలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుతో పాటు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**కన్నెపల్లి పంప్ హౌస్ పర్యటన ఉద్రిక్తం**

కేటీఆర్ కన్నెపల్లి పంప్ హౌస్ పర్యటన సందర్భంగా జనగామ జిల్లా పెంబర్తి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పంప్‌హౌస్ సందర్శనకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన కేటీఆర్ కాన్వాయిను పెంబర్తి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు అడ్డుకున్నారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై భారీ సంఖ్యలో పోలీసులు మోహరించి, కేటీఆర్‌తో పాటు వస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతుల వాహనాలను పలుచోట్ల నిలిపివేశారు. పెంబర్తి వద్ద రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో కేటీఆర్ కాన్వాయి ముందుకు సాగలేకపోయింది. దీంతో కేటీఆర్ వాహనం దిగి పోలీసు అధికారులతో మాట్లాడారు. అంతలో అక్కడికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

# మేడిగడ్డలో నీరు నింపడం అసాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితి లేదు. నీరు నిల్వ చేయకుండా ఎత్తిపోయడం సాధ్యం కాదు' అని ఉత్తమ్ ఈ సదర్భంగా పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతల కక్కుర్తితో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.11 వేల కోట్లు ఖర్చు చేసిన తర్వాత కమీషన్ల కోసమే ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని విమర్శించారు. ఎక్కువ ఖర్చు చేస్తే ఎక్కువ కమీషన్లు వస్తాయని భావించి చేసిన తప్పిదం ఉత్తర తెలంగాణకు శాపంగా మారిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.1.81లక్షల కోట్లు ఖర్చు చేసి లక్ష ఎకరాల ఆయకట్టుకు కూడా నీరివ్వలేక పోయారని ఎద్దేవా చేశారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామ సాగర్, కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, నెట్టెంపాడు, డిండీ మొదలగు ప్రాజెక్ట్‌లన్ని అసంపూర్తిగానే ఉన్నాయని గుర్తు చేశారు. తాము అధికారంలో వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వివరించారు. 'ఉల్టా చోర్ కొత్వాల్‌కు దండే' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతల తీరు ఉందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది కూడా ఆయన హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు ఆన్ చేసి నీరివ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాజెక్టును సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాళేశ్వరం సమస్యను రాజకీయ కోణంలో కాకుండా ఇంజినీరింగ్ కోణంలో చూడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలక అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం బాధ్యతారాహిత్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 ఏప్రిల్ 24న కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ పూర్తి స్థాయి నివేదిక ఇస్తూ పలు సిఫారసులు చేసిందని మంత్రి గుర్తు చేశారు. అది చేసిన సూచనల మేరకు గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ సర్వేలు, 80 మీటర్ల లోతు వరకు బోర్ హోల్స్, హైడ్రాలిక్ మోడలింగ్, కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్, డిజిటల్ ట్విన్ సిమ్యులేషన్లు వంటి అత్యాధునిక పరీక్షలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ పనులను పుణేలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్), ఐఐటీ ముంబాయి, ఎన్‌డీఎస్‌ఏ, కేంద్ర జల సంఘం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. భద్రతపై పూర్తి స్థాయి నమ్మకం వచ్చిన తర్వాతే బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకొని పంపింగ్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. అపోహలు సృష్టించే రాజకీయ ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ వద్ద కనిష్ఠ పాండ్ లెవెల్ లేకపోవడంతో కన్నెపల్లి పంపింగ్ అసాధ్యంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో డిజైన్లను ఖరారు చేసి, వరదలు తగ్గిన వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని వివరించారు.

# ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు ఆ కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ, మాజీద్ హుస్సేన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలతో కలిసి మంత్రి 361 మంది లబ్దిదారులకు 2 బీహెచ్‌కే గృహాల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. పేదలు వివిధ వృత్తుల ద్వారా ఉపాధి పొందుతున్న ప్రాంతాలకు సమీపంలోనే గృహాలు నిర్మించి ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఇందుకోసం అవసరమైన ప్రభుత్వ భూములను వినియోగిస్తామని చెప్పారు. గత పదేండ్లుగా ఇండ్ల కోసం ఎదురుచూస్తూ పేదలు పడిన ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. ఆ ఆలస్యానికి ప్రభుత్వ ప్రతినిధిగా విచారం వ్యక్తం చేస్తున్నానని, ఇకపై సంక్షేమ పథకాల అమలులో జాప్యానికి తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి 48 గంటల్లోనే రేషన్ కార్డు జారీ చేస్తున్నామని మంత్రి పొన్నం తెలిపారు. నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. త్వరలో మరో రెండు లక్షల సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు.

వాంబే హౌసింగ్, జేఎన్ఎన్‌యూఆర్ఎం కింద నిర్మించిన పాత భవనాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త గృహాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కొత్త ఇండ్ల కేటాయింపులో వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ.. పేదలకు శాశ్వత నివాసం కల్పించడం సామాజిక న్యాయంలో భాగమని, ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ.. మొత్తం 361 మంది లబ్దిదారులకు గృహాల పట్టాలు పంపిణీ చేసినట్టు తెలిపారు.

ఇందులో చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడ మండలానికి చెందిన 187 మంది, నాంపల్లి నియోజకవర్గంలోని ఆసిఫ్‌నగర్ మండలానికి చెందిన 79 మంది, నాచారం కాలనీకి చెందిన 95 మంది లబ్దిదారులు ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మినరల్ కార్పొరేషన్ చైర్మెన్ అనిల్ కుమార్, వాల్మీకి బోయ కార్పొరేషన్ వైస్ చైర్మెన్ నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ నారాయణ, హైదరాబాద్ ఆర్డీఓ రామకృష్ణ, సికింద్రాబాద్ ఆర్డీఓ సాయిరామ్, ఖైరతాబాద్ తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ జ్యోతి, బండ్లగూడ తహసీల్దార్ ప్రవీణ్, గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల అధికారులులు, పాల్గొన్నారు.

# నన్ను, పవన్‌ను తిట్టించడానికి వైసీపీ ఫండింగ్: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. రాష్ట్రంలో సైబర్ దాడులు, అసభ్య పోస్టులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# వచ్చే మూడు రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే 24 గంటల్లో ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉన్నదని పేర్కొన్నది. దీని ప్రభావంతో వచ్చే మూడ్రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. వర్షాలు కురిసే సమయంలో గంటకు 50-60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నది. భారీ వర్షాలు కురుసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, రాబోయే మూడ్రోజులు గుజరాత్, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లోని ప్రాంతాలకు విస్తరిస్తాయని వెల్లడించింది.

# మజ్లిస్ అంటే భయమా? ప్రేమా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ఆయన దుయ్యబట్టారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమీషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం, సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీని కాపాడేందుకు ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని ఆయన దుయ్యబట్టారు. రేవంత్ సర్కార్ సెలక్టివ్ గవర్నెన్స్ (పక్షపాత పాలన)కు హైడ్రా ఓ ఉదాహరణ అని తెలిపారు. సామాన్య ప్రజల విషయంలో మాత్రం వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ, కఠినంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం సల్కం చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్, బఫర్ జోన్‌లో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బారిస్టర్ ఫాతిమా ఓవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్ విషయంలో మాత్రం మౌనంగా ఉంటూ మీనమేషాలు లెక్కిస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర హైకోర్టు పలుమార్లు జోక్యం చేసుకుని ప్రభుత్వ జాప్యంపై చీవాట్లు పెట్టినా ప్రభుత్వ తీరులో రావడం లేదని, హైడ్రా, విద్యా శా ఖ సహా పలు శాఖల నుంచి వివరాలు కోరినా సామాన్య ప్ర జల విషయంలో చూపే తొందరపాటును ఫాతిమా కాలేజ్ వ్యవహారంలో మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చూపించడం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మజ్లిస్ పార్టీని యా వత్ ముస్లిం సమాజానికి ప్రతినిధిగా భావిస్తున్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఇది పూర్తిగా తప్పు. హైడ్రా చర్యల వల్ల పేద ముస్లింల ఇళ్లు కూడా కూల్చివేయబడ్డాయని, వారి జీవనోపాధి దెబ్బతిన్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమయంలో వారి తరపున మజ్లిస్ గానీ, కాంగ్రెస్ గానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆ యన తెలిపారు. కానీ ఒవైసీ సోదరుల ఆస్తుల విషయంలో మాత్రం ఈ రెండు పార్టీలు ఒకే ఆలోచనతో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ముస్లిం సమాజంపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమలేదని, తమ మిత్రుడైన ఒవైసీకి ఇబ్బంది కలగకూడదన్నట్లుగా, మజ్లిస్ ప్రయోజనాలకు కాపాడేలా రేవంత్ సర్కారు వ్యవహరిస్తోందని స్పష్టంగా అర్థమవుతోందని ఆ యన పేర్కొన్నారు. ఫాతిమా విద్యా సంస్థల వ్యవహారం కాం గ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలను, మజ్లిస్ ద్వం ద్వ వైఖరిని బట్టబయలు చేసిందని ఈ రెండు పార్టీలకు తా ము ముస్లిం సమాజానికి ప్రతినిధులం అని చెప్పుకునే హ క్కులేదని ఈ విషయం తేటతెల్లం చేసిందని తెలిపారు.


# దక్షిణ కొరియా భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌తో మంత్రి లోకేశ్ భేటీ..

(మొదటి పేజీ తరువాయి)

గౌరంగలాల్ దాస్‌ని లోకేశ్ కోరారు. ఇందుకు అనుగుణంగా కొరియన్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు, చిప్ దిగ్గజాలను ఆంధ్రప్రదేశ్‌కు రప్పించేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో శ్రీసిటీ, నాయుడుపేట, కొప్పర్తి, విశాఖపట్నంలో రెడీ టు యూజ్ క్లస్టర్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి లోకేశ్ తెలిపారు. ఐఐటీ తిరుపతి, ఐఐఐటీ శ్రీసిటీ, ఆంధ్ర విశ్వవిద్యాలయాలతో కలిసి కొరియా-అనుసంధాన నైపుణ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఏప్రిల్ 2026లో సౌత్ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ భారత్ పర్యటన సందర్భంగా 'కొరియా ఎన్‌క్లేవ్'కు సిద్ధంగా ఉన్నామన్నారు. కొరియన్ చిన్న, మధ్య తరహా పరిశ్రమల కోసం ఉద్దేశించిన ప్లగ్-అండ్-ప్లే టౌన్‌షిప్‌కు శ్రీసిటీలో ఆతిథ్యం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కొరియా ప్రాధాన్యతారంగ పరిశ్రమలను ఏపీకి తీసుకొచ్చేందుకు చొరవ చూపాలని ఈ సందర్భంగా గౌరంగలాల్ దాస్‌ను కోరారు. అనంతపురంలో కియా, హ్యుందాయ్ మోబిస్ ఆటో-ఈవీ క్లస్టర్‌ను విస్తరించడంపైనా వారిద్దరూ చర్చించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తీరంలో హెచ్‌డీ హ్యుందాయ్ తరహా గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్, బ్యాటరీ/గ్రీన్-హైడ్రోజన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేశ్ సూచించారు. ఏపీ-సౌత్ కొరియా మధ్య సంబంధాల బలోపేతానికి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొరియా ప్లస్, ఖూ=ూ, భారత్-కొరియా పారిశ్రామిక సహకార కమిటీలను అనుసంధానిస్తూ ఒక ప్రత్యేక ఏపీ-కొరియా డెస్క్ ఏర్పాటు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. 10న నిర్వహించే సియోల్ ఇన్వెస్టర్ రోడ్‌షో, +2+ అవగాహన ఒప్పందాల వైపు మళ్లించేలా చొరవ చూపాల్సిందిగా భారత రాయబారి గౌరంగలాల్ దాస్‌కి మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# మేడిగడ్డపై బిఆర్ఎస్ నాయకుల రాజకీయ డ్రామాలు: మంత్రి సీతక్క

(మొదటి పేజీ తరువాయి)



బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీలో నీటిని నిల్వ చేయొద్దని, కన్నేపల్లి పంప్‌హౌజ్ నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు హెచ్చరించారని గుర్తుచేశారు. అయినప్పటికీ కెటిఆర్, కెసిఆర్‌లు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరంగా కాకుండా బిఆర్ఎస్ అవినీతికి ప్రతీకగా మారిందని ఆరోపించారు. లక్షన్నర కోట్లు ఖర్చుపెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరమైందన్నారు. మేడిగడ్డ కుంగిపోవడం, పంపులు మునిగిపోవడం, వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా కావడం బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతికి శాశ్వత సాక్ష్యాలన్నారు. ఇది నీళ్ల ఎత్తిపోతల పథకం కాదని, నిధుల ఎత్తిపోతల పథకమని తెలంగాణ ప్రజలు ఇప్పటికే తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కెటిఆర్ ఒక మాట, కెసిఆర్ మరో మాట మాట్లాడుతున్నారని, నిజంగా తమ మాటలపై విశ్వాసం ఉంటే ఢిల్లీలోని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎదుట తమ వాదనను నిరూపించాలని సవాల్ విసిరారు. మీడియా కెమెరాల ముందు డ్రామాలు చేయడం కంటే నిపుణుల ముందు నిలబడి సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం ప్రకటిత ఇంజినీర్ల మాటలు వినదని, నిపుణుల సూచనల మేరకే ముందుకుసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# మనసు చదవని మనిషి కథ!

చేతిలో ఓ అద్భుతమైన పుస్తకం ఉంది. రంగురంగుల అట్టలు, లోపల అమూల్యమైన అక్షరాల నిధులు. కానీ, దాన్ని ఒక్కసారి కూడా తెరవకుండా, ఆ అందమైన అల్మారాలో ఒక మూలన పడేస్తే ఎంత విచారకరం? నేటి ఆధునిక మనిషి తన సొంత జీవితాన్ని కూడా సరిగ్గా ఇలాగే గడిపేస్తున్నాడు. పుట్టిన క్షణం నుండి తుది శ్వాస విడిచే వరకు ప్రతి ఒక్కరి జీవితం ఒక అద్భుతమైన నవల, ఒక అపురూపమైన కావ్య సృష్టి. అందులో నవరసాలు ఉన్నాయి, భావోద్వేగాల ప్రవాహాలు ఉన్నాయి, గెలుపోటముల మలుపులు ఉన్నాయి. కానీ, ఈ బిజీ ప్రపంచంలో ఈ కథను ఎంతమంది మనస్ఫూర్తిగా చదువుతున్నారు? ఎంతమంది ఆ పేజీల మధ్య ఆగి, ఆలోచించి, ఆ అనుభూతిని గుండెల్లో నింపుకుంటున్నారు? ఉదయం అలారం మోగడంతోనే మొదలయ్యే పరుగు, రాత్రి మళ్లీ కళ్లు మూసేంత వరకు ఓ నిరంతర యుద్ధంలా సాగుతూనే ఉంటుంది. ఆఫీసు ఫైళ్లు, డెడ్‌లైన్లు, బ్యాంక్ బ్యాలెన్స్‌లు, సామాజిక బాధ్యతలుఇవే జీవిత పరమార్థం అనుకుంటూ మనిషి రోబోలా మారిపోతున్నాడు. ఈ క్రమంలో తన చుట్టూ ఉన్న చిన్న చిన్న అద్భుతాలను గమనించడమే మానేశాడు. ఉదయాన్నే కిటికీ పక్కన పిట్టల కిలకిలారావాలు వినిపించినా, వాటిని ఆస్వాదించే ఓపిక నేటి తరానికి లేదు. సాయంత్రం వేళ సూర్యాస్తమయం ఆకాశపు కాన్వాస్‌పై రంగుల జాతర చేస్తున్నా, కళ్లు పైకెత్తి చూసే తీరిక లేదు. ఇంట్లో పిల్లల అమాయకపు నవ్వులు, ముసలి తల్లిదండ్రులు పంచుకునే పాత జ్ఞాపకాల ముచ్చట్లు, ప్రాణస్నేహితుడి ఆత్మీయ పలకరింపులుఇవన్నీ జీవితం అనే పుస్తకంలో సువర్ణ అక్షరాలతో రాసిన వాక్యాలు. కానీ, మనిషి వాటన్నింటినీ దాటేసి, కేవలం ఐదు అంగుళాల స్మార్ట్‌ఫోన్ తెరపైనే తన దృష్టిని కేంద్రీకరిస్తూ ముందుకు సాగిపోతున్నాడు. నిజానికి జీవితం ఒక సుదీర్ఘమైన ధారావాహిక లాంటిది. ఇక్కడ ప్రతి రోజు ఒక కొత్త అధ్యాయం, ప్రతి అనుభవం ఒక రసవత్తరమైన మలుపు. కష్టాలు వచ్చినప్పుడు కథలో ఉత్కంఠ పెరుగుతుంది, సంతోషాలు వెల్లివిరిసినప్పుడు మనసు తేలికపడుతుంది. అయితే ఈ కథను ఆస్వాదించే ఓపిక లేక, మనిషి దీన్ని ఎంత తొందరగా ముగిస్తే అంత మంచిదన్నట్లు, తదుపరి అధ్యాయం కోసం పరుగులు తీస్తున్నాడు. ఫలితంగా, అత్యంత విలువైన వర్తమానం ఇసుకలా చేజారిపోతోంది. నేడు మనిషి చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్ ప్రపంచాన్నంతా అరచేతిలోకి తెచ్చి పెడుతోంది. కానీ, దురదృష్టవశాత్తూ పక్కనే కూర్చున్న తోటి మనిషిని మాత్రం చూడనివ్వడం లేదు. సోషల్ మీడియా ఖాతాల్లో వేలమంది ఫ్రెండ్స్ లైకులు కొడుతుంటారు, కానీ అర్ధరాత్రి వేళ మనసు విప్పి బాధను పంచుకుందామంటే ఒక్క నిజమైన స్నేహితుడు కూడా కనిపించని పరిస్థితి. ప్రతి క్షణాన్ని కెమెరాలో బంధించి, అందరికీ ప్రదర్శించాలనే ఆరాటంలో, ఆ క్షణాన్ని కళ్లారా చూసి, మనసారా అనుభవించడం మర్చిపోతున్నాడు. ఒక అందమైన జలపాతాన్ని లేదా సూర్యోదయాన్ని చూసినప్పుడు, ఆ ప్రకృతి నిశ్శబ్దాన్ని ఆస్వాదించడం కంటే, ముందుగా ఫోన్ కెమెరా ఆన్ చేయడమే ఆధునిక మనిషికి అలవాటైన మొదటి విద్యగా మారింది. ప్రపంచంలో ఎక్కడో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి గంటల తరబడి సమయం వెచ్చించే మనిషి, అసలు తన లోపల ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి రోజుకు ఐదు నిమిషాలు కూడా కేటాయించడం లేదు. తన అసలైన సంతోషాలు ఏమిటి, తనను వేధిస్తున్న బాధలు ఏంటి, తన అంతరాత్మ కోరుకుంటున్న కలలు ఏమిటి అని గుండెపై చేయి వేసుకుని ఆలోచించే తీరికే లేకుండా పోయింది

అమ్మ చేతి వేడి వేడి వంటకాల రుచి, నాన్న ఇచ్చే చిన్న సలహా వెనుక దాగున్న అనంతమైన ప్రేమ, పాత స్నేహితుడి భుజంపై చేయి వేసి నవ్విన నవ్వు, మొదటి వర్షపు జల్లుల్లో తడిసినప్పటి ఆ మట్టి వాసనఇవన్నీ చాలా చిన్న విషయాలుగా అనిపించవచ్చు. కానీ, జీవితం అనే సుదీర్ఘ ప్రయాణంలో ఇవే అత్యంత కాంతివంతమైన పేజీలు.

సమాజం నిర్దేశించిన పెద్ద పెద్ద లక్ష్యాల వెనుక, లగ్జరీ కార్లు, బంగ్లాల వెనుక పరుగెత్తుతూ ఈ సహజసిద్ధమైన సంతోషాలను మనిషి తృణీకరిస్తున్నాడు. రేపటి కోసం ఈ రోజును బలి ఇస్తున్నాడు. తీరా ఆ రేపు వచ్చినప్పుడు కూడా అదే పరుగు, అదే యాంత్రికత రిపీట్ అవుతూనే ఉంటుంది. వృద్ధాప్యంలోనో, లేదా జీవితపు చివరి అంచుల్లోనో వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు మాత్రమే చాలామందికి ఒక చేదైన నిజం బోధపడుతుంది. తాము సంపాదించిన కోట్ల డబ్బు కంటే, పంచుకున్న కొద్దిపాటి ప్రేమే ఎక్కువ విలువైనదని, సాధించిన హోదాల కంటే ఆత్మీయులతో గడిపిన సమయమే గొప్పదని అప్పుడు తెలుసుకుంటారు. కానీ, అప్పటికే జీవితంలోని ముఖ్యమైన పేజీలన్నీ తిరగేయడం అయిపోతుంది, మళ్లీ వెనక్కి వెళ్లి చదవడానికి సమయం అస్సలు మిగలదు. అయితే, కాలం ఇంకా మించిపోలేదు. జీవితం అనే ఈ అద్భుతమైన కథను మళ్లీ మొదటి నుండి శ్రద్ధగా చదవడం ప్రారంభించడానికి ఎప్పుడూ ఆలస్యం కాదు. రోజువారీ బిజీ లైఫ్ నుండి ప్రతి రోజు కొన్ని నిమిషాలైనా విరామం తీసుకుని, మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని నిదానంగా గమనించడం నేర్చుకోవాలి. రోజులో కొంత సమయం ఫోన్‌ను పక్కన పెట్టి, కుటుంబ సభ్యుల కళ్లల్లోకి చూస్తూ మాట్లాడండి. కాసేపు కాంక్రీట్ వనాన్ని విడిచి, పచ్చని ప్రకృతిలో నడుస్తూ, చల్లని గాలి స్పర్శను ఆస్వాదించండి. వారంలో ఒక్కసారైనా మీతో మీరు మాట్లాడుకోండి, మీ మనసుకు నచ్చిన పని చేయండి. జీవితం అనేది అందరికంటే ముందుగా ముగించాల్సిన రేస్ కాదు, అది అడుగడుగునా ఆస్వాదించాల్సిన ఒక సుందరమైన యాత్ర. ఇందులోని ప్రతి అధ్యాయంలో ఒక పాఠం ఉంది, ప్రతి పాత్రలో ఒక కొత్త అనుభవం దాగుంది. ఈ కథను మనం ఎప్పుడైతే శ్రద్ధగా, ప్రేమతో చదువుతామో, అప్పుడే జీవితం మనకు అందించే అసలైన పరమార్థం బోధపడుతుంది. లేకపోతే, పుస్తకం చేతిలో ఉండి కూడా చదవలేకపోయిన అభాగ్యుల్లా, భూమిపై జన్మించి కూడా జీవితాన్ని జీవించకుండానే వెళ్లినవారిగా మిగిలిపోతాం. అందుకే, ఈ క్షణం నుంచే కాస్త నిదానించి ఆలోచిద్దాం నా జీవితమనే కథను నేను నిజంగా చదువుతున్నానా, లేదా కేవలం పేజీలు తిప్పుతూ కాలం వెళ్లదీస్తున్నానా? ఈ ప్రశ్నకు మీ అంతరాత్మ ఇచ్చే సమాధానమే, మిమ్మల్ని అసలైన జీవనం వైపు నడిపించే మొదటి అడుగు అవుతుంది.

**డా .సూర్యదేవర రామకృష్ణ ,**
**9490754169**

# నేర పరిశోధన, ప్రాసిక్యూషన్ నాణ్యతను పెంపొందించడమే లక్ష్యం

**- అదనపు పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 05 (పీపుల్స్ న్యూస్):** నేర పరిశోధన, ప్రాసిక్యూషన్ నాణ్యతను పెంపొందించడమే లక్ష్యమని అదనపు పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ఒ సిట్) వారి కార్యాలయం లో ప్రాసిక్యూషన్ సమీక్షా కమిటీ సమావేశం హైదరాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ఒ సిట్) శ్రీ ఎం. శ్రీనివాస్, అధ్యక్షతన శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సమావేశంలో లీగల్ అడ్వైజర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు హైదరాబాద్ పరిధిలోని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు పాల్గొన్నారు. 2026 జనవరి , మార్చి నెలలకు సంబంధించి కోర్టులలో నిందితులు విముక్తి పొందిన తీవ్రమైన నేరాల కేసులను ఈ సమావేశంలో సమగ్రంగా వివరంగా సమీక్షించారు. సదరు కేసులలో నిందితులు నిర్దోషులుగా విడుదల కావడానికి గల కారణాలను, నేర పరిశోధన , ప్రాసిక్యూషన్‌లో దొర్లిన లోపాలను, లోటుపాట్లను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించింది. నేర పరిశోధనలో జరిగిన లోపాల వల్లే కేసులు కోర్టులో వీగిపోయాయని తేలిన పక్షంలో, అందుకు బాధ్యులైన సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకునేందుకు మెమోలు జారీ చేయనున్నారు. దర్యాప్తులో ఇటువంటి లోపాలు పునరావృతం కాకుండా ఉండేందుకు, నేర పరిశోధన , ప్రాసిక్యూషన్ నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన అవసరమైన దిద్దుబాటు చర్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశం హైదరాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (క్రైమ్స్ ఒ సిట్) ఎం. శ్రీనివాస్ నేతృత్వంలో విజయవంతంగా ముగిసింది.

# ఒకే రిజిస్ట్రేషన్ నంబర్‌తో మూడు ద్విచక్ర వాహనాలకు ఉపయోగిస్తున్న ముగ్గురు నింధితులు అరెస్టు





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 05 (పీపుల్స్ న్యూస్) :** ఒకే రిజిస్ట్రేషన్ నంబర్‌తో మూడు ద్విచక్ర వాహనాలకు ఉపయోగిస్తున్న ముగ్గురు నింధితులను వారాసిగూడ పోలీసులు అరెస్టు చేశారు. వివరాల ప్రకారం..... ఈ నెల 3న చార్మినార్ జోన్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహిస్తుండగా, సికింద్రాబాద్, పార్సిగుట్ట కు చెందిన భీమ్ అజయ్ రెడ్డి(29) టీఎస్ 09 ఎఫ్ఈ 4997 రిజిస్ట్రేషన్ నంబర్ గల హోండా యాక్టివా వాహనాన్ని నడుపుతూ పట్టుబడ్డాడు. అతనితో పాటు నాకోటి మల్లికార్జున్ (28), కొప్పుల ధనరాజ్(30) కూడా ఉన్నారు. అధికారిక వాహన డేటాబేస్ ద్వారా సదరు వాహనాన్ని పరిశీలించగా మరియు నిందితులను విచారించగా, ఇంజన్ మరియు చాసిస్ నంబర్లలో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ వాహనం సాయి రామ్ అనే వ్యక్తికి చెందిన ఫైనాన్స్ చేయబడిన అన్-రిజిస్టర్డ్ (రిజిస్ట్రేషన్ కాని) వాహనం. సాయి రామ్ తనకున్న అప్పు బకాయి కింద ఆ వాహనాన్ని నాకోటి మల్లికార్జున్‌కు ఇచ్చాడు. అయితే, ఇండస్ ఇండ్ బ్యాంక్‌కు రూ. 36,000/- లోన్ బకాయి ఉండటంతో, బ్యాంక్ వారు వాహనాన్ని సీజ్ చేయకుండా దాచడానికి నాకోటి మల్లికార్జున్ ఒక ఉపాయం పన్నాడు. అతని వద్ద ఉన్న అసలైన హోండా యాక్టివా వాహనం యొక్క రిజిస్ట్రేషన్ నంబర్ (టీఎస్ 09 ఎఫ్ఈ 4997) ను నకిలీ నంబర్ ప్లేట్‌గా తయారు చేయించి, ఈ ఫైనాన్స్ వాహనానికి తగిలించి భీమ్ అజయ్ రెడ్డికి ఇచ్చాడు. అంతేకాకుండా, రిజిస్ట్రేషన్ లేని వాహనాన్ని నడుపుతున్నందుకు ట్రాఫిక్ చలానాల నుండి తప్పించుకోవడానికి, నాకోటి మల్లికార్జున్ తన మరో స్నేహితుడైన కొప్పుల ధనరాజ్‌కు కూడా ఇదే నంబర్ ప్లేట్‌ను ఉపయోగించడానికి అనుమతించాడు. మల్లికార్జున్ సూచనల ప్రకారం, వీరంతా కలిసి ప్రభుత్వ అధికారులను, ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్థలను , ఫైనాన్స్ కంపెనీలను మోసం చేయాలనే ఉద్దేశంతో ఒకే నంబర్ ప్లేట్‌ను మూడు వేర్వేరు హోండా యాక్టివా వాహనాలకు ఉపయోగిస్తున్నారు. ఈ మేరకు నిందితులపై వారాసిగూడ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 318(4) , 316(2) కింద క్రైమ్ నంబర్ 243/2026 గా కేసు నమోదు చేశారు. ఈ కేసును చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ టీం ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు పర్యవేక్షణలో, సబ్ ఇన్‌స్పెక్టర్లు కె. రామారావు, ఎమ్. మహేష్ , ఎమ్. మధు, పోలీస్ కానిస్టేబుల్ ఎన్. లక్ష్మణ్ , చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం , వారాసిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా ఛేదించారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా కాండూరి నరేందర్ ఆచార్యకు దరఖాస్తు అందజేత



**బాలానగర్ జలై 06 (పీపుల్స్ న్యూస్)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా బాలానగర్ డివిజన్‌లో ఎన్నికల శాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, వివరాల సవరణపై అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్యను ఫిరోజ్‌గూడలోని ఆయన నివాసంలో కలిసి ఓటరు నమోదు దరఖాస్తును అందజేశారు. ఈ సందర్భంగా కాండూరి నరేందర్ ఆచార్య మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, సవరణలు నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకురాలు స్వాతి, బూత్ స్థాయి అధికారి కుమారి, బూత్ స్థాయి ప్రతినిధులు ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల కవిత పాల్గొన్నారు.

# భరత్ నగర్ కాలనీలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై ఇంటింటి అవగాహన కార్యక్రమం

**-- భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి.**



**బాలానగర్ జలై 06 (పీపుల్స్ న్యూస్** భరత్ నగర్ కాలనీలో శనివారం ఉదయం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా కాలనీలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రాంతంలో ఇంటింటికీ తిరుగుతూ విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బూత్ స్థాయి అధికారులు మరియు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ప్రతినిధులు ప్రతి ఇంటిని సందర్శించి దరఖాస్తు పత్రాలను అందజేస్తూ, వాటిని ఎలా నింపాలి, అవసరమైన ధ్రువపత్రాలను ఎలా జతచేయాలి, ఎక్కడ సమర్పించాలి వంటి విషయాలను ప్రజలకు వివరించారు. ఓటరు జాబితాలో పేర్లు సక్రమంగా నమోదై ఉన్నాయా లేదా అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, కొత్తగా ఓటు హక్కు పొందిన వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, చిరునామా మార్పులు, ఇతర వివరాల్లో సవరణలు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో వివరాలు సరిగా ఉండటం ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులు మంచి స్పందన వ్యక్తం చేస్తూ, అధికారులు అందించిన సమాచారాన్ని ఆసక్తిగా తెలుసుకుని దరఖాస్తు పత్రాలను స్వీకరించారు. ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, సంఘ సభ్యులు నాగేశ్వరరావు, వెంకటేష్ యాదవ్, సంతోష్ రాజు తదితరులు పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. నాగిరెడ్డి మాట్లాడుతూ, ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేయించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, గడువులోపు దరఖాస్తులను సమర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వా మ్యంతోనే పరిశుభ్రమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందుతుందని ఆయన పేర్కొన్నారు

# సగం డ్రైనేజీతో ప్రజల ప్రాణాలతో చెలగాటం!

**- వర్షాకాలంలో వడ్లకుంట ఎస్సీ వీధి వాసుల్లో భయం --**

**- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంపై మండిపాటు**

**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి జూలై 05( పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ మండలం: గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ వీధి నుంచి వెళ్లే రహదారికి ప్రభుత్వం సైడ్ డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి అనుమతి ఇచ్చినా, కాంట్రాక్టర్లు ఒక వైపు మాత్రమే కాల్వ నిర్మించి మరో వైపు పనులను మధ్యలోనే వదిలేయడం తీవ్ర విమర్శలకు దారితీసింది.

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండి దోమలు, దుర్వాసన, సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం నెలకొంది. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనులు అసంపూర్తిగా వదిలేయడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వేసవి కాలంలో ప్రారంభించిన పనులను ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తుందని ముందే తెలిసినా పనులు పూర్తి చేయకపోవడం వల్ల ఇప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. "డ్రైనేజీ పనుల్లో కాంట్రాక్టర్ల అలసత్వం కారణంగా వ్యాధులు వ్యాపిస్తే దానికి బాధ్యత ఎవరు వహిస్తారు?" అని స్థానికులు నిలదీస్తున్నారు. పనులు ఎందుకు జాప్యం అయ్యాయో అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, నిలిచిపోయిన డ్రైనేజీ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రజారోగ్య సమస్యగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# 7 వేల పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్.

**- ఆసక్తికల అభ్యర్థులకు**

**ఉచిత కోచింగ్, వసతులు కల్పిస్తామన్న జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.**



**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 05 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణలో పోలీసు, ఎస్పీఎఫ్, జైళ్ల శాఖల్లో సుమారు 7,000 ఉద్యోగాల భర్తీ నేపథ్యంలో ములుగు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత రెసిడెన్షియల్ పోలీసు రిక్రూట్‌మెంట్ కోచింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ తెలిపారు.

అర్హులైన అధ్యాపకులు, ఫిజికల్ ట్రైనర్లతో ఉచిత వసతి, తరగతులు, శారీరక శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. పేద, గ్రామీణ, గిరిజన ప్రాంతాల యువతీ యువకులు, మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల వారు సమీప పోలీస్ స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కోచింగ్ ప్రారంభ తేదీ, వేదిక తదితర వివరాలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

# మద్యం తాగి వాహనాలు నడిపే వారి పట్ల పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంది

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 05 (పీపుల్స్ న్యూస్) :**
మద్యం తాగి వాహనాలు నడిపే ఉల్లంఘనల పట్ల పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అన్నారు. రహదారి భద్రతను పెంపొందించే లక్ష్యంతో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం లిఈ నెల 3 నుంచి రెండు రోజుల పాటు మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ మొత్తం లి312 మంది వాహనదారులు పట్టుబడ్డారు. పట్టుబడిన వారిలో ద్విచక్ర వాహనదారులు 245, త్రిచక్ర వాహనదారులు 35, నాలుగు చక్రాల , ఇతర వాహనదారులు 32 ఉన్నాయని తెలిపారు. ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలను ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయి. కావున, ప్రయాణికులందరూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుధగాని గోపయ్య మాతృ మూర్తి కి నివాళి



**ఖమ్మం,జూలై 05 (పీపుల్స్ న్యూస్):**
ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం చింతగుర్తి గ్రామం లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుధగాని గోపయ్య మాతృ మూర్తి సుధగాని లక్ష్మీ మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ వారి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మి ఫోటో కి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, మార్కెట్ చైర్మన్ హనుమంత్ రావు, ఆత్మ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వర్లు, తమ్మినేని నాగశ్వరావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవుసింగ్, డి వెంకన్న, కొమరయ్య., తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలల్లో తరగతులు చెప్పేదెవరు?



**హైదరాబాద్, జూలై 5 :** ఆదిలాబాద్ జిల్లాలో 4 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి.. పైతరగతులకు వచ్చిన ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులతోపాటు ఇటీవలే ప్రవేశాలు పొందిన ప్రథమ సంవత్సర విద్యార్థులు కలిపి 3 వేల మంది ఉన్నారు. జూన్ 8వ తేదీనే సెకండియర్, ఫైనలియర్ తరగతులు ప్రారంభమవగా.. ఈ నెల 6 నుంచి ఫస్టియర్ తరగతులు మొదలవుతున్నాయి. కానీ విద్యార్థులకు బోధించేందుకు అధ్యాపకులు లేరు. ఈ నాలుగు కాలేజీల్లో గత ఏడాది ఉన్న అధ్యాపకులు 96 మందికాగా, అందులో ప్రభుత్వ, కాంట్రాక్టు లెక్చరర్లు 34 మందే. మిగతా 62 మంది అతిథి అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్లు). వారిని ఈసారి తిరిగి నియమించలేదు. దీంతో కేవలం 32 మంది రాష్ట్రవ్యాప్తంగా ఏ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి వెళ్లినా కనిపిస్తున్న దుస్థితి. కొత్తగూడెం జిల్లాలో 5 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలుండగా.. 51 ఖాళీలున్నాయి. మల్కాజ్‌గిరిలోని 4 కాలేజీల్లో 51, ఖమ్మంలోని 5 కాలేజీల్లో 50, వికారాబాద్ జిల్లాలో 4 కాలేజీల్లో 41, మెదక్‌లో 4 కాలేజీల్లో 40, హన్మకొండలోని 3 కాలేజీల్లో 30, ఆసిఫాబాద్‌లోని 2 కాలేజీల్లో 26 ఖాళీలు.. ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. చదువు చెప్పేవారు లేక 4 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. రాష్ట్రంలోని 150 ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో 1,200 మంది ప్రభుత్వ, 530 మంది ఒప్పంద అధ్యాపకులు ఉన్నారు. మరో 1,900 ఖాళీ పోస్టుల్లో ప్రభుత్వం ఏటా అతిథి అధ్యాపకులను నియమిస్తూ వస్తోంది. ఈసారి వీరి నియామకానికి సంబంధించి ఆర్థికశాఖ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. ఇప్పుడే కాదే డిగ్రీ కాలేజీల్లో అతిథి అధ్యాపకుల నియామక ప్రక్రియ ఏటా జాప్యమవుతూ వస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడంతో కాలేజీలు ప్రారంభమైనా బోధన జరగడం లేదు. నిజానికి జూనియర్ కాలేజీలు, గురుకుల డిగ్రీ కాలేజీల్లో ఒకసారి అతిథి అధ్యాపకులను నియమిస్తే.. ఏటా వారినే కొనసాగిస్తున్నారు. దానితో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే బోధనకు ఇబ్బంది ఉండటం లేదు. కానీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఏటా త్రిసభ్య కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక చేపడుతున్నారు. అంతేకాదు వారితో ఒప్పందం 11నెలలకు అని పేర్కొన్నా.. 7 నెలల పాటే తరగతులుంటాయి. ఆమేరకే వేతనాలిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో గత ఏడాది నియమించిన గెస్ట్ లెక్చరర్లనే ఈసారీ కొనసాగించాలని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల గెస్ట్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు కొర్ర ఈశ్వర్‌లాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ట్రాఫిక్ పోలీసు సిబ్బంది బాధ్యతలకు నిరంతర శారీరక ఓర్పు, అంకితభావం అవసరం

**- తిరుమలగిరి డివిజన్, ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు**









**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 05 (పీపుల్స్ న్యూస్):**
ట్రాఫిక్ పోలీసు సిబ్బంది బాధ్యతలకు నిరంతర శారీరక ఓర్పు, అంకితభావం అవసరమని తిరుమలగిరి డివిజన్, ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు అన్నారు. మల్కాజిగిరి కమిషనరేట్ పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు , మల్కాజిగిరి ట్రాఫిక్–1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి, చొరవతో, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఆరోగ్యం, ఫిట్‌నెస్ , సంపూర్ణ శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో ఆదివారం బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ, ప్రజల భద్రతను నిర్ధారిస్తూ, సిబ్బంది మారుతున్న వాతావరణ పరిస్థితులలో రద్దీగా ఉండే రహదారులపై ఎక్కువసేపు విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీసింగ్ యొక్క శారీరక శ్రమను దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరం నిర్వహించబడింది. నివారణ ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, సిబ్బందిలో క్రమం తప్పని వైద్య పరీక్షలను ప్రోత్సహించడం , ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమన్నారు. అధికారులు తమ విధులను సమర్థవంతంగా, ప్రభావవంతంగా నిర్వర్తించడానికి, క్రమం తప్పని వైద్య పరీక్షలు, శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలి ద్వారా మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ప్రాముఖ్యతను ఆయన ఉద్ఘాటించారు. ఈ ఆరోగ్య పరీక్షా శిబిరాన్ని రెటినోవా ఫౌండేషన్, శ్రీకర హాస్పిటల్, ప్లానెట్ ఆప్టిక్స్, పద్మ సాయి డెంటల్ క్లినిక్, స్కై ఫిట్ ఫిజియోథెరపీల సమన్వయంతో నిర్వహించారు. ఈ వైద్య బృందంలో డా. భవానీ, డా. సాయి వంశీ, డా. తిలక్ (శ్రీకర హాస్పిటల్), డా. హరిత (పద్మ సాయి డెంటల్ క్లినిక్), డా. ప్రవళిక, ఫిజియోథెరపిస్ట్ (స్కై ఫిట్), భరత్ కుమార్, ఆప్టోమెట్రిస్ట్ (ప్లానెట్ ఆప్టిక్స్) ఉన్నారు. వీరు ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం సాధారణ ఆరోగ్య పరీక్షలు, ఫిజియోథెరపీ సంప్రదింపులు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు , ఆరోగ్య సలహాలతో సహా విస్తృత శ్రేణి ఆరోగ్య సంరక్షణ సేవలను అందించింది. పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది ఈ సౌకర్యాలను ఉపయోగించుకుని, శిబిరంలో అందించిన నిపుణుల వైద్య మార్గదర్శకత్వం ద్వారా ప్రయోజనం పొందారు.ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఆరోగ్యం , సంక్షేమం కోసం అంకితభావంతో సేవ చేసి, విలువైన సహకారం అందించిన పాల్గొన్న వైద్యులు, వైద్య నిపుణులు మరియు సహాయక సంస్థలందరికీ ధన్యవాదాలు , అభినందనలు తెలియజేయడంతో ఈ కార్యక్రమం ముగిసింది.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరం

**- సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ అ డ్రైవ్..190 మందిపై కేసులు నమోదు**






**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 05 (పీపుల్స్ న్యూస్) :**
మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ డిసీపీ ట్రాఫిక్ ×, జి హన్మంతరావు అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 190 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.154 ద్విచక్ర వాహనదారులు,02 ఆటోలు,34 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 158 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,– 16 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, – 16 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (29.06.2026 -- 04.07.2026) లో 376 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.10 మందికి జరిమానా, జైలు శిక్ష, 04 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 362 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# చకచకా 2 భారీ ఎలివేటెడ్ కారిడార్? నిర్మాణ పనులు - పూర్తైతే గంట ప్రయాణం 15 నిమిషాల్లోనే

**హైదరాబాద్, జూలై 5 :** ప్రస్తుతం సుదూర ప్రాంతాల నుంచి ? మహా నగర శివార్లను చేరుకోవడం ఒక ఎత్తయితే, అక్కడి నుంచి ప్రధాన ప్రాంతాలకు వెళ్లేందుకు ట్రాఫిక్ కారణంగా మరింత క్లిష్టంగా ఉంటోంది. ఇక ఉదయం, సాయంత్రం పీక్? అవర్స్??లో ఐదారు కిలోమీటర్లకు గంట నుంచి గంటన్నర వరకు ట్రాఫిక్?లో నిరీక్షించాల్సిందే. కొద్ది రోజుల్లో ఈ కష్టాలు తగ్గడంతో పాటు తెలంగాణలోని ఉత్తర జిల్లా ప్రాంతాలకు ప్రయాణం కూడా వేగవంతం కానుంది. దీనికోసం సర్కారు చేపట్టిన రెండు భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు మొదలై, చకచకా సాగుతున్నాయి.క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు : ప్రస్తుతం ఉత్తర? జిల్లాల నుంచి హైదరాబాద్ శివార్ల వరకు సాఫీగా ప్రయాణిస్తున్నా, అక్కడి నుంచి శామీర్‌పేట, హకీంపేట మీదుగా సికింద్రాబాద్ వెళ్లే ప్రయాణికులు పీక్ అవర్?లో ట్రాఫిక్ వల్ల నరకం చూస్తున్నారు. ఈ రెండు కారిడార్ల నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తీరనున్నాయి. వీటికి సంబంధించిన పనులు ఇటీవల ప్రారంభం కాగా, హెచ్?ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ ఆదేశాల మేరకు అధికారుల బృందం మీడియాతో కలిసి పనులను పరిశీలించింది.సుమారు 45 నిమిషాల సమయం ఆదా : హెచ్?ఎండీఏ అధికారులు ఆయా ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్షించారు. నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తి చేయాలంటూ ఆదేశించారు. ఈ రెండు కారిడార్లను పూర్తి చేసి,



వినియోగంలోకి తీసుకొస్తే దాదాపు 45 నిమిషాల నుంచి గంట పట్టే ప్రయాణ సమయం, 10 నుంచి 15 నిమిషాలకు అభివృద్ధి చెందుతున్నాయి. దీంతో ఈ ప్రాజెక్టులు శామీర్?పేట్?, సికింద్రాబాద్, కంటోన్మెంట్ ప్రాంతాలకు గేమ్? ఛేంజర్లుగా మార్గం : ఓ కారిడార్? నిర్మాణాన్ని రద్దీగా ఉండే ప్యారడైజ్? జంక్షన్?ను మొదలుకొని బాలంరాయ్ జంక్షన్?, రాజీవ్?గాంధీ విగ్రహ కూడలి, బేగంపేట రన్?వే ఏరియా, బోయిన?పల్లి చెక్?పోస్టు, డెయిరీఫాం దాకా మొత్తం 5.3 కి.మీ చేపట్టారు. ఇందులో 4.6 కి.మీ వరకు ఎలివేటెడ్ కారిడార్, బేగంపేట ఎయిర్?పోర్టు రన్?వే, విమానాల రాకపోకలకు అంతరాయం కలగకుండా 600 మీటర్ల మేర అండర్? టన్నెల్ మార్గం కూడా ఉంది.సొరంగ మార్గానికి సంబంధించి ప్రస్తుతం శరవేగంగా పిల్లర్ల నిర్మాణం సాగుతోంది. ఇప్పటికే 20 పిల్లర్లు, 6 వయోడక్ట్?ల పనులు జరుగుతున్నాయి. బేగంపేట ఎయిర్?పోర్టు దగ్గర భూగర్భ సొరంగ మార్గం పనులు చేపట్టేందుకు బాలంరాయ్? దగ్గర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులన్నీ రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ కారిడార్ కోసం భూసేకరణ సహా మొత్తం రూ.1,487 కోట్లు ఖర్చు చేస్తోంది.1.3 కి.మీల ఓపెన్ 18.14 కి.మీ.ల మేర మరో ఎలివేటెడ్ కారిడార్‌కు సంబంధించిన పనులు త్వరలో ఊపందుకోనున్నాయి. దీనిని తిరుమలగిరి, అల్వాల్, హకీంపేట మీదుగా శామీర్‌పేట వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానిస్తారు. ఇందులో 1.3 కి.మీ.ల ఓపెన్ అండర్‌పాస్ రానుంది. ఇది టివోలీ జంక్షన్, జనరల్ చౌదరి రోడ్డు, సికింద్రాబాద్ క్లబ్ జంక్షన్, విక్రంపురి వరకు కొనసాగుతుంది.హకీంపేట దగ్గరా ఓ అండర్? టన్నెల్ : అండర్‌పాస్‌కు రెండు వైపులా రెండు లేన్ల సర్వీసు రోడ్లు రానున్నాయి. ఈ అండర్?పాస్? రోడ్డు ముగిసిన దగ్గర నుంచి మళ్లీ ఫ్లైఓవర్? ప్రారంభం కానుంది. హకీంపేట విమానాశ్రయం వద్ద కూడా 400 మీటర్ల సొరంగ మార్గం, తూంకుంట దగ్గర వెహిక్యులర్ అండర్?పాస్ (వీయూపీ)ని నిర్మించనున్నారు. ఈ కారిడార్?ను కూడా రెండు సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు అంటున్నారు. రూ.4,263 కోట్లు వెచ్చించి ఈ కారిడార్?ను నిర్మించనున్నారు

## ఆ మేనిఫెస్టోతో వెళ్తే ఒక్క సీటు కూడా దక్కదు.



**అమరావతి, జులై 5 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మహిళ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గొడ్డ ఓలి పార్టీ అధినేత మావిగన్‌పై చెప్పే మాటలు నిలకడలేనివని ఎద్దేవా చేశారు. (ఆదివారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి సంధ్యారాణి మాట్లాడారు. తల్లి, చెల్లిని గెంటేసి చిన్నాన్న హత్య నిందితులపై చర్య తీసుకోలేని వ్యక్తిని మనుషుల జాబితాలో చేర్చలేమని విమర్శించారు.నిలకడలేని మనిషి, నిలకడలేని మనస్తత్వంతో మాట్లాడుతుంటే ఆయన మాటలను పిచ్చెక్కించిన మాటలంటార ని మంత్రి ఎద్దేవా చేశారు. జగన్ తాను పిచ్చోడి నని చెప్పుకుంటున్నారా..? లేక ప్రజల్ని అమాయకులను చేద్దామని అనుకుంటున్నారా.. ? అని వ్యంగ్యంగా అన్నారు. పిచ్చితో మాట్లాడుతున్నారో లేక వెర్రితో మాట్లాడుతున్నారో ఆయనకే తెలియాలని సెటైర్లు గుప్పించారు. మొన్నటి ఎన్నికల్లో 11 సీట్లు వచ్చినా బుద్ధి రాలేదని.. ఇప్పుడు మావిగన్ మేనిఫెస్టోతో వెళ్తే వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కదని ఎద్దేవా చేశారు.జగన్ కంటే సీనియర్ నేతలు ఉత్తరాంధ్ర నుంచి బొత్స సత్యనారాయణ, ధర్మాన లాంటి వారు గొడ్డలి పార్టీలో ఉన్నారని మంత్రి తెలిపారు. జగన్ నిలకడలేని మాటలతో వైసీపీకి జరిగే నష్టం గురించి ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. విశాఖపట్నం రాజధాని అని ఎన్నికలకు వెళ్తే ఆ చుట్టు పక్కల ప్రజలు వైసీపీకి ఎవ్వరూ ఓటేయలేదని విమర్శించారు. జగన్ మాటలను ప్రజలు నమ్మడం లేదని అన్నారు. తన పేరులో గన్ ఉన్నట్లుగానే రాజధాని పేరులోనూ గన్‌లు, గొడ్డళ్లు ఉండాలనుకుంటున్నారని.. తప్ప మానవ సంబంధాలతో ఆయనకు పనిలేదని మంత్రి సంధ్యారాణి వ్యంగ్యంగా అన్నారు.

## మంత్రి లోకేశ్‌కు దక్షిణ కొరియా ఆహ్వానం 6 రోజుల పాటు పర్యటన

**అమరావతి, జులై 5 :**6 రోజుల పాటు మంత్రి లోకేశ్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా (దక్షిణ కొరియా)లో పర్యటించనున్నా రు. దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబం ధాల బలోపేతం చేసేందుకు తమ దేశంలో పర్యటించాలని రిపబ్లిక్ ఆఫ్ కొరియా ఆయన్ని ఆహ్వానించింది. వారి ఆహ్వానం మేరకు నుంచి ఈ నెల 11 వరకు ఆరు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా కొరియాలో వివిధ మంత్రిత్వశాఖల ప్రతినిధులతో అధికారిక సమావేశాల్లో లోకేశ్ పాల్గొంటారు.ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ అధికారిక సమావేశాలను నిర్వహిస్తున్నామని దక్షిణ కొరియా కాన్సులేట్ జనరల్ చాంగ్ న్యూన్ కిమ్ మంత్రి లోకేశ్?కు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య మరింత సహకారం, సంబంధాల బలోపేతానికి ఈ పర్యటన కీలక అడుగు కాగలదని భావిస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలోనే నేడు దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో ఇండియా డయాస్పోరా




ఆత్మీయ సమావేశానికి లోకేశ్? హాజరకానున్నారు. అక్కడి భారతీయులు, తెలుగువారిని ఉద్దేశించి లోకేశ్ ప్రసంగిస్తారు. ఈ నెల 6న దక్షిణ కొరియా టెక్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంతో పాటు వివిధ సంస్థలతో పెట్టుబడి చర్చల్లో పాల్గొంటారు. అనంతరం హ్యోసంగ్ భారీ పరిశ్రమ సంఘం అధ్య వైస్ ప్రెసిడెంట్ టేహ్యుంగ్ లీతో సమావేశమవుతారు.ఈనెల 7న ఎల్జీ కెమ్ గ్లోబల్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్, ఎల్జీ ఓవర్సీస్ కంపెనీస్ హెడ్ ఏర్పాటు చేసిన విందు సమావేశంలో లోకేశ్ పాల్గొంటారు. ఎల్జీ అనుబంధ సంస్థలకు చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలు ఈ సమావేశానికి హాజరు కానున్నాయి. 8న కొరియన్ మెరైన్ అక్విప్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశానికి లోకేశ్ హాజరవుతారు. ఈనెల 9న కొరియన్ పొలిటికల్ ఎఫైర్స్ డిప్యూటీ మినిస్టర్ మిస్. యుయి–హే సిసిలియా చుంగ్?తో భేటీ అవుతారు. అనంతరం కొరియన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఁ ఇన్వెస్టిమెంట్స్ డిప్యూటీ మినిస్టర్ కాంచన్ కాంగ్?తో సమావేశమవుతారు.ఈనెల 10న వివిధ సంస్థల ప్రతినిధులతో పెట్టుబడి చర్చలతో పాటు కొరియా ఆటో ఇండస్ట్రీ టేబుల్ సమావే శానికి లోకేశ్ హాజరవుతారు. అదేరోజు రాత్రి సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్––2026 విజ యవంతం చేయాలని కోరుతూ కొరియా కంపె నీల ప్రతినిధులతో రోడ్ షోలో పాల్గొంటారు.

## సముద్రంలో మత్స్యకారుల గల్లంతు – ఐదుగురి ఆచూకీ గుర్తింపు, మరో ఇద్దరి కోసం గాలింపు

**విశాఖ:** విశాఖ ఫిషింగ్ హార్బర్ నుంచి చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో గల్లంతయ్యారు. వీరిలో ఐదుగురి ఆచూకీ గుర్తించగా, మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. ఈనెల 1న ఫిషింగ్ హార్బర్ నుంచి విజయనగరం జిల్లా భోగాపురం మండలం ముక్కాంకు చెందిన అప్పలరాజు, కె.చిన్నయ్య, చిన్న, గరగయ్య, సీతోడు, విశాఖ జిల్లా భీమిలి మండలం పెదనాగమయ్యపాలేనికి చెందిన బండియ్య, విశాఖకు చెందిన చిన్నఅమ్మోరుగా బోటులో చేపల వేటకు వెళ్లారు.సముద్రంలో గల్లంతైన ఏడుగురు మత్స్యకారుల్లో ఒకరు క్షేమంఅయితే శనివారం సాయంత్రానికి వేటకువెళ్లిన ఏడుగురు ఒడ్డుకు చేరుకోవాల్సి ఉంది. అయితే శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో మత్స్యకారులు చివరి సారిగా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఆ తర్వాత నుంచి వారి ఫోన్లు పని చేయలేదు. అనుకున్న సమయానికి బోటు ఒడ్డుకు చేరుకోకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే వారు కోస్ట్, మెరైన్ పోలీసులకు సమాచారమిచ్చారు. తమ వారి సమాచారం కోసం వారంతా ఫిషింగ్ హార్బర్ కన్నీరుమున్నీరవుతున్నారు.సుమారుగా 50 మైళ్ల



దూరం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లారు. పూడిమడక పరిసర ప్రాంతాల్లో వేట కొనసాగించారు. చివరిసారిగా గంగవరం పోర్టు సమీపం నుంచి ఇంట్లో వారితో మాట్లాడారు. అలలు ఉద్ధృతికి బోటు ఏదైనా ఒడ్డుకి కొట్టుకుని పోయిందా అని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గల్లంతైన జాలర్ల కోసం ముమ్మరంగా సాగుతున్న గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కోస్ట్ గార్డ్, నావీ అధికారులు రంగంలోకి దిగారు. గజ ఈతగాళ్ల బృందం సముద్రంలోకి వెళ్లింది. మత్స్యకారులు వేట కొనసాగించిన ప్రాంతంలో గాలింపు చేస్తున్నారు. నేవీ హెలికాప్టర్‌తోనూ గాలింపు చేపట్టారు.ఈ క్రమంలో వేటకు వెళ్లిన ఏడుగురులో ఐదుగురి ఆచూకీ లభ్యమైంది. బోటు యజమాని కారె చిన్నాను వాణిజ్య నౌక సిబ్బంది కాపాడారు. షిప్ ఎక్కే సమయంలో చిన్నాతో పాటు మరో నలుగురు మత్స్యకారులు ఉన్నారు. వీరు వాణిజ్య నౌక ఎక్కలేకపోవడంతో నలుగురి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆచూకీ తెలియని మరో ఇద్దరు గాలిస్తున్నారు. ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. జాలర్లను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. కోస్టుగార్డు నౌకలతో గాలింపు ముమ్మరం చేయాలని ఆదేశించారు. నేవీ హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూ ఆపరేషన్ విస్తృతం చేశామని అధికారులు, చంద్రబాబుకు తెలియజేశారు. గాలింపు చర్యలను సమన్వయం చేసుకోవాలని మెరైన్ ఐజీపీ, విశాఖ సీపీలకు సీఎం ఆదేశాలిచ్చారు. అలాగే గాలింపు చర్యలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని సూచించారు.మత్స్యకారుల గల్లంతుపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆరా తీశారు. గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. మెరైన్ పోలీసులు, కోస్టు గార్డు, నేవీ సహకారం తీసుకోవాలని సూచించారు. ఆందోళన చెందవద్దని మత్స్యకార కుటుంబసభ్యులకు పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు.మత్స్యకారుల గల్లంతుపై మంత్రులు ఆరా తీశారు. ఈ మేరకు కలెక్టర్, ఎస్పీ, అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గల్లంతైన వారి కోసం యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. తీర ప్రాంతానికి దగ్గరలోనే ఉండడంతో జాలర్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మత్స్యకారులను క్షేమంగా తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని చెప్పారు.మత్స్యకారుల గల్లంతుపై హోంమంత్రి అనిత ఆరా తీశారు. ఈ మేరకు కలెక్టర్, ఎస్పీ, మత్స్య శాఖ అధికారులతో ఆమె ఫోన్?లో మాట్లాడారు. కోస్టుగార్డ్ నౌకలతో గాలింపు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశించారు. మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అనిత భరోసా ఇచ్చారు.

## గల్లంతైన మత్స్యకారుల కుటుంబాల బాధ వర్ణనాతీతం



**విశాఖపట్నం, జులై 05:** ఫిషింగ్ హార్బర్ నుంచి వేటకు వెళ్లి సము ద్రంలో బోటు గల్లంతైన ఘటన చాలా బాధా కరమని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి తెలి పారు. మత్స్యకారులు గంటలో తీరానికి చేరుకు ంటామని చెప్పిన వెంటనే ఈ ఘటన జరిగిం దని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం విశాఖపట్నం షిప్పింగ్ హార్బర్‌లో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను ఎమ్మెల్యే శ్రీ ॒ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌తో కలిసి ఆమె పరామర్శించారు. అనంతరం నెల్లిమర్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గల్లంతైన మత్స్యకారు ల్లో ఆరుగురు నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన వారని వివరించారు. ఆ మత్స్యకారుల కుటుంబాల బాధ వర్ణనాతీతమని అన్నారు. రెస్క్యూ ఆపరేషన్లు ముమ్మరంగా జరుగుతున్నా యని వివరించారు. గల్లంతైన మత్స్యకారులు సురక్షితంగా తిరిగి రావాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని చెప్పారు.మత్స్యకారులు గల్లంతైన వార్త తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే జిల్లా ఉన్నతాధికారులు.. నేవీ కోస్ట్ గార్డ్‌తో నిరంతరం గాలింపు చర్యలు జరుపుతున్నారని వివరించారు. గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టామని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వెల్లడించారు. రెండు బోట్లుతోపాటు చాపర్లతో గాలింపు కొనసాగుతుందని పేర్కొన్నారు. మత్స్యకారుల్లో కారే చిన్న అనే వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారని వివరించారు. గల్లంతైన వారి ఆచూకీ ఈ రోజు లభ్యం కాకుంటే సోమవారం కూడా గాలిస్తామని చెప్పారు. వీరిని గాలించడం కోసం నేవీ, కోస్ట్ గార్డ్ సహాయం తీసుకున్నామని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వివరించారు.

## మా ప్రభుత్వంలో 62ఆలయాల్లో నిత్యాన్నదానం చేస్తున్నాం

**నెల్లూరు జిల్లా, జులై 5 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 62 ఆలయాల్లో నిత్యాన్నదానం చేస్తున్నామని ఏపీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 6200 ఆలయాల్లో ధూప, దీప నైవేద్యం కింద నెలకు రూ.10 వేలు ఇస్తున్నామని పేర్కొన్నారు. (ఆదివారం) నెల్లూరు జిల్లా చేజర్లలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పెరుమాళ్ల పాడులోని నాగలి గేశ్వరస్వామి ఆలయం, చేజర్లలోని కపోతేశ్వ స్వామి ఆలయం, చిత్తలూరు గ్రామంలోని చెన్నకేశవ ఆలయాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాటా డారు.పురాతన ఆలయాల ను పునఃనిర్మించడం తన పూర్వజన్మ సుకృతం గా భావిస్తున్నానని మంత్రి ఆనం వ్యాఖ్యాని ంచారు.. ఎన్నికల సందర్భంగా తాము చెప్పినవి అన్నీచేశామని తెలిపారు. గతంతో పోలిస్తే ఆలయాల్లో గణనీయంగా భక్తుల సంఖ్య పెరిగిందని



వివరించారు. నెలకు 24 లక్షల మందికి దేవాలయాల్లో అన్నదానం ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. వచ్చే సంవత్సరం పుష్కరాలు ప్రారంభం కానున్నాయని చెప్పుకొచ్చారు. గోదావరి నది వద్దున రూ. 500కోట్లతో ఆలయాలకు మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆలోచన ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## మళ్లీ పోలీసుల అదుపులోకి యూట్యూబర్ ప్రశ్న రావణ్

**ఏలూరు:**ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న యూ ట్యూబర్ ప్రశ్న రావణ్ అలియాస్ జోసెఫ్ అరె స్టుల పర్వం సరికొత్త మలుపులు తిరుగుతూ తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై తొలి సారి అరెస్టయిన రావణ్‌ను పోలీసులు పిఠా పురం తరలించారు. అప్పటి నుంచి ఇప్పటివర కు ఆయనను పోలీసులు వరుసగా నాలుగు వేర్వేరు కేసుల్లో అరెస్ట్ చేయగా.. అన్నింటిలోనూ కోర్టుల నుంచి బెయిల్ లభించింది. తాజాగా ఎలమంచిలి కోర్టులో రావణ్‌కు బెయిల్ మం జూర్.. ఆయన జైలు నుంచి విడుదలైన కొద్దిసే పటికే నక్కపల్లి టోల్ ప్లాజా వద్ద ఏలూరు పోలీ సులు ఆయనను ఐదోసారి అత్యంత నాటకీయ పరిణామాల మధ్య అదుపులోకి తీసుకున్నారు. ఏలూరు పరిధిలో నమోదైన మరో పాత కేసు ఆధారంగానే ఈ తాజా అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది.ఈ ఐదో అరెస్టుకు కొద్ది నిమిషాల ముందు రావణ్ సోషల్ మీడియాలో విడుదల చేసిన ఒక సెల్ఫీ వీడియో ఇప్పుడు రాష్ట్రవ్యా



ప్తంగా విపరీతంగా వైరల్ అవుతోంది. అందులో ఆయన ప్రభుత్వంపై, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. తనపై కావాలనే వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. 'నన్ను ఇలా మానసికంగా, శారీరకంగా వేధించే బదులు నేరుగా పోలీస్ స్టేషన్‌లోనే చంపేయండి' అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. గత మూడు రోజులుగా తాను పోలీస్ కస్టడీలోనే ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నానని, కనీసం నీళ్లు కూడా ముట్టలేదని వెల్లడించారు. తనను చంపకుండా ఇలా రాష్ట్రంలోని అన్ని స్టేషన్ల చుట్టూ తిప్పినా.. తానే ఆహారం పూర్తిగా మానేసి ప్రాణాలు విడుస్తానని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేవలం తన ఒక్కడిని బంధించడానికి ప్రభుత్వం వందలాది మంది పోలీసులను, ఎస్పీ స్థాయి అధికారులను కాపలా పెడుతోందని పోలీసుల విలువైన సమయాన్ని వృథా చేస్తున్నా రని విమర్శించారు.యూట్యూబర్ రావణ్ కు బెయిల్.. మరో కేసులో అరెస్ట్ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసలు ప్రజా సమస్యలేవీ లేవా? పోలీసులు అన్ని పనులు మానుకుని కేవలం ఒక యూట్యూబర్ వెంట పడటం ఏంటని రావణ్ ప్రశ్నించారు. తన వెనుక ఉండి ఎవరు ఈ కక్ష సాధింపు రాజకీయాలు నడిపిస్తున్నారో ప్రజలందరికీ బాగా తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. భౌతికంగా తనను నిర్మూలించవచ్చని, చంపవచ్చునని.. కానీ సమాజాన్ని ప్రశ్నించే తన గొంతు ను తన 'ప్రశ్న'ను ఎప్పటికీ చంపలేరని స్పష్టం చేశారు. ఒక కేసులో బెయిల్ రాగానే చట్టాన్ని అడ్డం పెట్టుకుని మరో కేసుతో వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన మద్దతుదారు లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, ఈ వ్యవహారం కేవలం ఒక యూట్యూ బర్ అరెస్ట్‌కే పరిమితం కాకుండా ఏపీ రాజకీయాల్లో పెద్ద దుమారంగా మారింది. ప్రముఖ సినీ నటుడు ప్రకాష్ రాజ్ ఈ అరెస్టుల పర్వాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒకరిని టార్గెట్ చేసి వరుస కేసులు పెట్టడం సరైంది కాదంటూ ఆయన చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలపై ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, ఘర్షణ వాతావరణాన్ని సృష్టించేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్న రావణ్, నటుడు ప్రకాష్ రాజ్ ఇద్దరూ సమాజంలో అలజడి సృష్టించే సంఘ విద్రోహ శక్తులుగా మారిపోయారంటూ సంచలన ఆరోపణలు చేశారు.

## కూటమి ప్రభుత్వ దృష్టంతా అభివృద్ధి, సంక్షేమంపైనే

**అనంతపురం:** ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం ప్రజల ముందుకు తీసుకెళ్తోందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాష్ట్రాభివృద్ధికి పరిశ్రమలే ప్రధాన ఆధారమని, పెట్టుబడులు వస్తేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని బూదిగుమ్మ సమీపంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' విజయోత్సవ సభలో మంత్రి పయ్యావుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏపీకి, ఉరవకొండ నియోజకవర్గానికి చేసిన పనులను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ.. ఉరవకొండలో రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్ల మరమ్మతుల పనులను కేవలం మూడు నెలల్లో పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు



ఉన్నప్పటికీ ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయడం లేదని మంత్రి స్పష్టం చేశారు. గత 30 ఏళ్లుగా ఉరవకొండ ప్రజల కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్నానని, ఇకపై కూడా ఈ నియోజకవర్గానికి ఒక సాధారణ కూలీలా పనిచేస్తానని పయ్యావుల కేశవ్ భావోద్వేగంగా చెప్పారు. ఉరవకొండ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని, తనకు లభించిన ప్రతి గౌరవం వెనుక ప్రజల ఆశీర్వాదమే ఉందని అన్నారు.బూదిగుమ్మ వంతెన నిర్మాణానికి రూ. 90 కోట్ల వ్యయంతో పనులు చేపట్టామని, ఈ వంతెన పూర్తయితే కూడేరు, బెళుగుప్ప మండలాల మధ్య రవాణా సౌకర్యం గణనీయంగా మెరుగుపడుతుందని చెప్పారు. ఉరవకొండ నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు, ప్రతి రైతుకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. హంద్రీ-నీవా, పెద్దకౌత్తపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని, మరోవైపు 12 చెరువులకు నీరు అందించే ప్రాజెక్టులను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందని వివరించారు. సాగునీరు, మౌలిక సదుపాయాలు, విద్యుత్, పరిశ్రమల ఏర్పాటుతో ఉరవకొండ రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.

## నటుడు ప్రకాశ్‌రాజ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**అమరావతి, జులై 5 :**నటుడు ప్రకాశ్‌రాజ్ ను తక్షణమే అరెస్ట్ చే యాలని ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయనపై సుమో టోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై కొందరు 'కాలకేయులు' తం'హో' దాడులు చేస్తున్నారని విష్ణువర్ధన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు విష్ణు వర్ధన్ రెడ్డి సోషల్ మీడియా లో స్పందించా రు.'కొంతమంది హిందూ ధర్మం, శ్రీరాముడు, సీతాదేవిపై అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు' అని విమర్శించారు. తెలంగాణ కేంద్రంగా ఏపీకి



వ్యతిరేకంగా ఈ కుట్రలు జరుగుతున్నాయని ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈ కుట్రలకు సహకరిస్తున్న వారిని గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విష్ణువర్ధన్ రెడ్డి కోరారు.

సోమవారం, జూలై 06, 2026 | పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# పట్టాలెక్కనున్న భారత తొలి హైడ్రోజన్ రైలు

**న్యూ ఢిల్లీ** భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలు ప్రారంభానికి సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఈ రైలు ట్రయల్స్ తుది దశకు చేరుకున్నాయి. రానున్న 10 నుంచి 12 రోజుల్లో అన్ని పరీక్షలు పూర్తయ్యే అవకాశం ఉందని రైల్వే వర్గాలు వెల్లడించాయి. అనంతరం రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్డీఎస్వో) నుంచి తుది అనుమతి లభిస్తే, సాధారణ రైలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉందని సమాచారం. భారతదేశపు మొట్టమొదటి హైడ్రోజన్ రైలు ప్రారంభానికి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఢిల్లీ డివిజన్ 'డివిజనల్ రైల్వే మేనేజర్' (డీఆర్ఎం) పుష్పేశ్ త్రిపాఠి, రైల్వే పరిపాలనా అధికారులతో కలిసి ప్రత్యేక రైలులో జింద్ జంక్షన్‌కు చేరుకుని ఏర్పాట్లను సమీక్షించారు. స్టేషన్ ప్రాంగణంతో పాటు హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం, స్టేడియం లోని హెలిప్యాడ్‌ను కూడా ఆయన తనిఖీ చేశారు. రైలు ప్రారంభోత్సవానికి ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని అధి కారులకు పలు సూచనలు చేసినట్లు రైల్వే అధి కారులు



తెలిపారు. ప్రయాణికుల భద్రత, సాం కేతిక ప్రమాణాలు, స్టేషన్ మౌలిక సదుపా యాలు, హైడ్రోజన్ ఇంధన సరఫరా వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హైడ్రోజన్ రైలు ట్రయల్స్ ఉన్నత దశలో ఉన్నాయని డీఆర్ఎం పుష్పేశ్ త్రిపాఠి తెలిపారు. "సోనిపత్–జింద్ రైలు మార్గంలో గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ఇప్పటికే ఒక స్పీడ్ ట్రయల్ నిర్వహించాం. అదే సమయంలో భవిష్యత్ కార్యకలాపాలను దృష్టిలో పెట్టుకుని ఢిల్లీ–సోనిపత్, జింద్–ఢిల్లీ రైలు మార్గాలను కూడా నిరంతరం తనిఖీ చేస్తున్నాం. ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ, భద్రతా ప్రమాణాలు, ఇంధన సరఫరా వ్యవస్థలపై సాంకేతిక నిపుణులు సమగ్ర పరిశీలన చేస్తున్నారు."– పుష్పేశ్? త్రిపాఠి, డివిజనల్ రైల్వే మేనేజర్, ఢిల్లీ డివిజన్మరో 10 రోజుల్లో ట్రయల్స్? పూర్తి!రైల్వే అధికారుల ప్రకారం, మిగిలిన అన్ని ట్రయల్స్‌ను రానున్న 10 నుంచి 12 రోజుల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అనంతరం పరీక్షలకు సంబంధించిన పూర్తి నివేదికను రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్డీఎస్వో)కు సమర్పిస్తారు. అక్కడి నిపుణులు అన్ని అంశాలను పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాతే తుది అనుమతి జారీ చేస్తారు. ఆమోదం ప్రారంభం కానున్నాయి.ప్రధానమంత్రి చేతుల మీదుగా!ఇదిలా ఉండగా దేశంలో తొలి హైడ్రోజన్ రైలు ప్రారంభోత్సవాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా నిర్వహించే అవకాశాలు ఉన్నాయని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. అయితే ఇందుకు సంబంధించిన తేదీని రైల్వే శాఖ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. హైడ్రోజన్ రైళ్లు ప్రపంచవ్యాప్తంగా పర్యావరణహిత రవాణా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రైల్వే కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు, స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని పెంచేందుకు పలు చర్యలు చేపడుతోంది. ఆ దిశగా హైడ్రోజన్ రైలు ప్రాజెక్టు ఒక కీలక ముందడుగుగా అధికారులు భావిస్తున్నారు. ఈ రైలు విజయవంతమైతే భవిష్యత్తులో దేశంలోని మరిన్ని మార్గాల్లో కూడా హైడ్రోజన్ ఆధారిత రైలు సేవలను విస్తరించే అవకాశం ఉంది. తక్కువ ఖర్చుతో హైడ్రోజన్ రైలుసాధారణంగా డీజిల్‌తో నడిచే రైళ్లు గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను విడుదల చేస్తాయి. దీంతో వాయు కాలుష్యం పెరుగుతుంది. ఎలక్ట్రిక్ రైళ్లు నడపాలంటే బాగా ఖర్చుతో కూడుకున్న విషయం. ముఖ్యమైన ఓవర్‌హెడ్ లైన్ మౌలిక సదుపాయాలు అవసరం. తక్కువ ఖర్చుతో హైడ్రోజన్ రైలును నడపొచ్చు. అలాగే ఇది కాలుష్య కారకాలను ఉత్పత్తి చేయదు. దీంతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. అంతే కాకుండా ఈ హైడ్రోజన్ రైలు డీజిల్ ఇంజిన్ల లాగా భారీ శబ్దాలు చేయకుండా చాలా నిశబ్దంగా వెళ్లిపోతుంది. భారతీయ రైల్వే కూడా ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

# 'నన్ను అడ్డుకోవాలంటే నన్ను చంపాల్సిందే'

**పశ్చిమ బెంగాల్ :** శాసనసభ ఎన్నికల్లో తృణమూ ల్ కాంగ్రెస్ ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతు న్నప్పటికీ.. మాజీ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఏమాత్రం తగ్గడం లేదు. ఆ పార్టీకి చెందిన 80 మంది ఎమ్మెల్యేల్లో మెజార్టీ సంఖ్య రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని రెబల్స్ వర్గం ఏర్పడటం, లోక్‌సభ ఎంపీలు తిరుగుబాటుతో 'అసలైన తృణమూల్ ఎవరు?' అనే వివాదానికి తెరలేపింది. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రత్యర్థులకు సవాల్ విసిరిన దీదీ.. 'నేను ప్రాణాలతో ఉన్నంత వరకు నన్ను ఆపడం మీవల్ల కాదు' అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. రెబల్స్‌ను ద్రోహులుగా అభివర్ణించిన మమతా బెనర్జీ .. తనవైపు ఉన్నవారికే తృణమూల్ గుర్తు దక్కుతుందని స్పష్టం చేశారు. దీంతో రెబల్స్ చట్టపరమైన సుదీర్ఘ పోరాటాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని పరోక్షంగా తేల్చిచెప్పారు. "పార్టీ గుర్తు ఎక్కడికీ పోదు..



నన్ను ఆపాలనుకుంటే.. నన్ను చంపాల్సిందే" అని పేర్కొన్నారు. దీదీకి అత్యంత నమ్మకస్థురాలిగా గుర్తింపు పొందిన చంద్రిమా భట్టాచార్య టీఎంసీ బెంగాల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, రెబల్స్ వర్గంలో చేరారు. దీనిపై కూడా మాజీ సీఎం స్పందించారు. 'చంద్రిమా కలపడం వల్ల తలెత్తిన పరిస్థితుల నేపథ్యంలో తాను కూడా రాజీనామా చేస్తానని ముందే సమాచారం ఇచ్చారు' అని అన్నారు.

# కేతన్ ఇంట్లో మరో విషాదం.. కేతన్ మృతిని తట్టుకోలేక

**ముంబై, జులై 5:** పుణెకు చెందిన ప్రముఖ యువ వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ తనకు కాబోయే భార్య సియా గోయల్ చేతిలో హత్యకు గురైన సంగతి తెలిసిందే. సియా, ఆమె ప్రియుడు చేతన్ చౌదరీలు చేతన్‌ను లోనావాలాలోని లోహగడ్ కోట దగ్గర లోయలోకి తోసి ప్రాణాలు తీశారు. కేతన్ మృతితో కుదేలైన అతడి కుటుంబంలో మరో విషాదం చోటుచేసుకుంది. కేతన్ తాత దేవీచంద్ అగర్వాల్ చనిపోయారు. 71 ఏళ్ల వయసులో శనివారం తుదిశ్వాస విడిచారు. కేతన్ మర్డర్ తర్వాత దేవీచంద్ ఆరోగ్యం బాగా దెబ్బతింది. దీంతో ఆయనను కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్చారు. గత కొద్దిరోజుల నుంచి ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం దేవీచంద్ ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారింది. వైద్యులు ఆయనను ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. అయితే, కార్డియాక్ అరెస్ట్ కారణంగా ఆయన ప్రాణాలు కోల్పోయారు. వరుణ్ కుమార్ రాణా అనే వ్యక్తి



ఈ సంఘటనపై తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టాడు. ఆ పోస్టులో.. 'మనవడి మరణాన్ని తట్టుకోలేక కేతన్ అగర్వాల్ తాత దేవీచంద్ అగర్వాల్ చనిపోయారు. దారుణమైన నేరాల కారణంగా ఒక ప్రాణం మాత్రమే కాదు.. కుటుంబం మొత్తం నాశనం అవుతుంది. చట్టప్రకారం తప్పు చేసిన వారికి కఠిన శిక్షలు విధించాలి' అని రాసుకొచ్చాడు.

# 2027 యూపీ ఎన్నికల్లో ఎన్డీయేకి అఖండ విజయం.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ధీమా

**లఖ్‌నవూ, జులై 5:** ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయాలు 2027 అసెంబ్లీ ఎన్నికల దిశగా వేడెక్కుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అఖండ విజయాన్ని నమోదు చేయబోతోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్ అందిస్తున్న సేవా భావమే కూటమిని మళ్లీ అధికారంలోకి తీసుకువస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో రెండు రోజుల సంస్థాగత పర్యటనలో ఉన్న నితిన్ నబిన్, లఖ్‌నవూలో పార్టీ పదాధికారులు, ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాలతో కీలక సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల వ్యూహాలు, రోడ్‌మ్యాప్‌పై ఈ సందర్భంగా ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన నితిన్ నబిన్, బీజేపీ ఎల్లప్పుడూ ఎన్నికల బరిలో ముందుంటుందని పేర్కొన్నారు. 'ఉత్తర్‌ప్రదేశ్‌ను ఒక



అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఎన్డీయే కూటమిలోని అన్ని పార్టీలు కలిసికట్టుగా శ్రమించాయి. ప్రధాని మోదీ, సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రజల కోసం అందించిన నిరంతర సేవలు, సంక్షేమ పథకాలు మాపై నమ్మకాన్ని పెంచాయి. 2027 ఎన్నికల్లో మేము భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం' అని ఆయన వ్యాఖ్యానించారు. యూపీ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ప్రతిపక్ష(ర్రా) సమాజ్‌వాభారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు దీ పార్టీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రజలు గుండాయిజం, వంశపారంపర్య రాజకీయాలను తిరస్కరించి, అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్యంతో ముందుకు సాగుతున్న తరుణంలో, రాబోయే 21 ఏళ్ల పాటు సమాజ్‌వాదీ పార్టీ అధికారానికి దరిదాపుల్లో కూడా కనిపించదని మౌర్య జోస్యం చెప్పారు. పార్టీ నాయకత్వం, ప్రభుత్వం, సంస్థాగత యంత్రాంగం అంతా కలిసికట్టుగా 2017 నాటి చరిత్రాత్మక విజయాన్ని 2027లో పునరావృతం చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎస్పీ నేతలు సమాజాన్ని కులం, భాష, ప్రాంతాల వారీగా విభజించి దేశాన్ని బలహీనపరచాలని చూస్తున్నారని, వారిది పూర్తిగా ప్రతికూల అజెండా అని యూపీ మంత్రి భూపేంద్ర చౌదరి మండిపడ్డారు. నితిన్ నబిన్ పర్యటనతో ఉత్తర్‌ప్రదేశ్ బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా సరే క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఎన్డీయే కూటమి ఇప్పటినుంచే క్షేత్రస్థాయి వ్యూహాలకు పదును పెడుతోంది.

# అయోధ్య రామమందిర విరాళాల కేసులో దోషులకు కఠిన శిక్ష పడాలి

**అయోధ్య:** అయోధ్య రామ మందిర విరాళాల అవకతవకలపై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్? (ఆర్ఎస్ఎస్) అధినేత ఆదివారం కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన తీవ్రంగా ఖండించదగినదని, దోషులను కఠినంగా శిక్షించాలని ఈ సంస్థ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే చేసిన ప్రకటననే ఆయన బలపరిచారు. ఇంతకు మించి అదనపు వ్యాఖ్యలు చేయడానికి ఆయన నిరాకరించారు. 'సన్మార్గ్ మైండ్ వెల్నెస్' ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఆయన, ఒక రోజు క్రితం ఆర్ఎస్ఎస్ విడుదల చేసిన అధికారిక ప్రకటనను చూడాలని కోరారు. శుక్రవారం హోసబలే మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "తరాల పోరాటాలు, కోట్ల మంది రామభక్తుల అంకిత భావం, త్యాగం, బలిదానాల వల్ల శ్రీరామ జన్మభూమిపై నిర్మించిన ఈ అద్భుత ఆలయం యావత్? హిందూ సమాజానికి భక్తి, శ్రద్ధ, విశ్వాసాలకు కేంద్రంగా మారింది. అయితే ఈ ఆయోధ్య రామమందిరంలో ఉంచిన విరాళాల దొంగతనం ఒక దురదృష్టకర ఘటన. ఇది మొత్తం సమాజం, రామభక్తుల మనోభావాలను, భక్తిని గాయపరిచింది. మనందరినీ ఎంతగానో గాయపరిచింది. ఇది తీవ్రంగా ఖండించదగినది. కనుక దర్యాప్తులో



దోషులుగా తేలిన ఎవరికైనా కఠినమైన శిక్ష పడేలా చూడడం అత్యవసరం" అని అన్నారు. మరోవైపు అయోధ్య రామ మందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణల కేసు రాజకీయంగా మరింత వేడెక్కుతోంది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ తాజాగా బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. మరోవైపు విశ్వ హిందూ పరిషత్ (ఎవూ) ప్రతిపక్ష నేతలు చేసిన ఆరోపణలపైనా దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. దీంతో ఈ కేసు రాజకీయంగా కొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆదివారం రోజు మీడియాతో మాట్లాడుతూ బీజేపీపై విరుచుకుపడ్డారు. బీజేపీ రాజకీయ వ్యూహం ఇప్పుడు 'ఓటు చోరీ, సీటు చోరీ, చందా చోరీ' గా మారిందని విమర్శించారు. అయోధ్య రామ మందిరం కోసం భక్తులు సమర్పించిన వేల కోట్ల రూపాయల విరాళాల్లో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. రామ తీసుకున్న నాయకులు ఇప్పుడు ఈ ఆరోపణలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ' రామ మందిరం నిర్మాణం, అలాగే 2024 జనవరి 22న రామ మందిరం ప్రారంభోత్సవ ఘనతను తమ ఖాతాలో వేసుకున్న ప్రధాన మంత్రి– ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అయోధ్యను కోల్పోయినప్పటికీ– దీనిపై ఏదైనా ప్రకటన చేస్తారని మేం ఆశిస్తున్నాం. కానీ వారు పూర్తిగా మౌనంగానే ఉన్నారు.' అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ కేసును సిట్టింగ్ సుప్రీం కోర్టు న్యాయ మూర్తితో విచారణ జరిపించాలని, నిందితులపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ 'చందా దో.. ధందా లో' అనే విధానమే బీజేపీ రాజకీయ సంస్కృతిలో భాగమని ఆరోపించారు. ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని సుప్రీం కోర్టు రద్దు చేసిందని, విరాళాల రాజకీయాలు బీజేపీ డీఎన్ఏలో భాగమని ఆయన ఆరోపించారు. ఇక ఇదే సమయంలో విశ్వ హిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షుడు అలోక్ కుమార్ మరో కీలక డిమాండ్ చేశారు. రామ మందిరం విరాళాల దుర్వినియోగం కేసుపై బహిరంగంగా ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేతల్ని కూడా దర్యాప్తు అధికారులు విచారించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆప్ ఎంపీ సంజయ్ సింగ్, సమాజ్‌వాదీ పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్ చేసిన వ్యాఖ్యల నిజానిజాల్ని పరిశీలించాలని సూచించారు. ఈ నేతలు తమ ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పిస్తే వాటిని దర్యాప్తులో భాగంగా పరిగణించాలని, ఆధారాలు లేకుండా ప్రజల్ని తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేసి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అలోక్ కుమార్ తన లేఖలో పేర్కొన్నారు.

# హర్యానాలో ఎన్‌కౌంటర్.. ఇద్దరు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు హతం

**హర్యానా :** ఈ ఉదయం జరిగిన ఓ భారీ ఎన్‌కౌంటర్ లో లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు కీలక సభ్యులు హతమయ్యారు. మరణించిన ఆ ఇద్దరిపై హర్యానా పోలీసులు తలా లక్ష రూపాయల రివార్డు ప్రకటించారు. బహదూర్‌గఢ్ లో ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్ కౌంటర్ ఇంటెలిజెన్స్ యూనిట్, హర్యానా 'స్పెషల్ టాస్క్ ఫోర్స్' సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో ఢిల్లీ పోలీసు కానిస్టేబుల్ ఒకరికి గాయాలయ్యాయి. ఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్ అధికారి ప్రమోద్ కుష్వా ఈ ఆపరేషన్ వివరాలు వెల్లడించారు. నిందితులను హిసార్‌కు చెందిన ప్రవేశ్, జఖోద్ ఖేరా గ్రామానికి చెందిన హిమాన్షుగా గుర్తించినట్టు తెలిపారు. వీరు లారెన్స్ బిష్ణోయ్–హరిరామ్ అలియాస్ హ్యారీ బాక్సర్–అనిల్ పండిట్ క్రైమ్ నెట్‌వర్క్‌తో సంబంధాలు కలిగి ఉన్నారని, పలు కేసుల్లో పరారీలో ఉన్నారని చెప్పారు. జూన్ 11న హన్సీలో కపిల్ అనే జిమ్ ఆపరేటర్‌ను పట్టపగలే దారుణంగా హత్య చేసిన కేసులో వీరు ప్రధాన నిందితులుగా ఉన్నారు. ఈ హత్యకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ కూడా అప్పట్లో సంచలనం సృష్టించింది. మరో తీవ్రమైన నేరానికి పాల్పడేందుకు నిందితులు ఆయుధాలతో బహదూర్‌గఢ్ ప్రాంతానికి వచ్చినట్లు పోలీసులకు కచ్చితమైన సమాచారం అందింది. దీంతో ఢిల్లీ స్పెషల్ సెల్, హర్యానా ఎస్టీఎఫ్ బృందాలు సంయుక్తంగా వారిని ట్రాక్ చేసి



చుట్టుముట్టాయి. లొంగిపోవాలని కోరగా నిందితులు పోలీసులపై కాల్పులు జరిపారని హర్యానా ఎస్టీఎఫ్ ఎస్పీ విక్రాంత్ భూషణ్ తెలిపారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపాల్సి వచ్చిందన్నారు. ఈ కాల్పుల్లో ఇద్దరు నిందితులతోపాటుఢిల్లీ పోలీసు స్పెషల్ సెల్‌కు చెందిన కానిస్టేబుల్ అంకిత్ కాలికి బుల్లెట్ గాయమైంది. గాయపడిన ముగ్గురినీ వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ నిందితులిద్దరూ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. కానిస్టేబుల్ అంకిత్ చికిత్స పొందుతున్నారని, అతనికి ప్రాణాపాయం లేదని అధికారులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌పై బహదూర్‌గఢ్ సదర్ పోలీస్ స్టేషన్‌లో కొత్త కేసు నమోదు చేసి, చట్టపరమైన విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు.

# టెహ్రాన్‌లో అలీ ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం.. హాజరైన ముగ్గురు కుమారులు



**టెహ్రాన్ (ఇరాన్)జులై 5:** ఇరాన్‌ను సుదీర్ఘకాలం (1989 నుంచి 2026 వరకు) పరిపాలించిన సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో తీవ్ర భావోద్వేగాల మధ్య ప్రారంభమయ్యాయి. ఇవాళ (ఆదివారం) టెహ్రాన్‌లోని ప్రసిద్ధ 'ఇమామ్ ఖొమేనీ గ్రాండ్ మొసల్లా' మతపరమైన కాంప్లెక్స్‌లో నిర్వహించిన అధికారిక అంత్యక్రియల ప్రార్థనలకు లక్షలాది మంది ప్రజలు, ప్రముఖులు హాజరయ్యారు. అయితే, ఈ ప్రార్థనల్లో అలీ ఖమేనీ వారసుడు, ఇరాన్ ప్రస్తుత సుప్రీం లీడర్ అయిన మోజ్తబా ఖమేనీ ఎక్కడా కనిపించలేదు. శవపేటికల వద్ద కన్నీరు పెట్టుకున్న కుటుంబ సభ్యులుఅంత్యక్రియల ప్రార్థన సమయంలో అలీ ఖమేనీ ముగ్గురు కుమారులు.. ముస్తఫా, మసౌద్, మేసమ్ ఖమేనీ తమ తండ్రి శవపేటిక వెనుక నిలబడి అంజలి ఘటించారు. ఇరాన్ జాతీయ జెండాతో కప్పిన అలీ ఖమేనీ శవపేటికపై ఆయన సాంప్రదాయ నల్లటి తలపాగాను ఉంచారు.

# ప్రత్యక్ష రాజకీయాల్లోకి జన్‌సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్

**న్యూ ఢిల్లీ** ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీఎ) వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. బీహార్ ) లోని బంకిపూర్ అసెంబ్లీ స్థానానికి జరగనున్న ఉపఎన్నికలో ఆయన పోటీ చేయనున్నట్టు జన్ సురాజ్ పార్టీ చీఫ్ మనోజ్ భారతి ) ఆదివారం ప్రకటించారు. దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానం నుంచి కిశోర్ బరిలో దిగుతుండటంతో ఆయన రాజకీయ అరంగేట్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బంకిపూర్ నియోజకవర్గం నుంచి గెలిచిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజ్యసభకు వెళ్లడటగా ఉన్న ఈ స్థానం నుంచి కిశోర్ బరిలో ంతో ఈ



ఉపఎన్నిక అనివార్యమైంది. బంకిపుర్ స్థానంలో బీజేపీ దశాబ్దాలుగా వరుస విజయాలు సాధిస్తోంది. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ.. పార్టీ పూర్తి విశ్వాసంతో, శక్తియుక్తులతో ఈ ఉపఎన్నికలో పోరాడు తుందని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఈ విజయమే పునాది వేస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. 'గత నాలుగేళ్లుగా జన్ సురాజ్ నా జీవితంగా మారింది. బీహార్‌లో మార్పు లక్ష్యం నెరవేరే వరకు ఇదే నా ధ్యేయం. బంకిపూర్ ఉపఎన్నికలో పోటీచేసే బాధ్యతను ఆ లక్ష్యం దిశగా ఒక అడుగుగా భావిస్తున్నాను' అని కిశోర్ తెలిపారు. తనపై నమ్మకముంచిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బంకిపూర్ ఉపఎన్నికకు జూలై 30న పోలింగ్ జరగనుండగా.. ఆగస్టు 3న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ ఎన్నికల్లో కిశోర్‌కు మద్దతిస్తామని కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే బీజేపీ కంచుకోటను బద్దలుకొట్టే ప్రయత్నంలో రాష్ట్రీయ జనతా దళ్ కూడా పీకేకు మద్దతు ఇస్తుందా లేదా అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

# తొండం లేని వినాయకుడు- ప్రపంచంలోనే ఏకైక నరముఖ బాల గణపతి ఆలయం ఇదే!



సాధారణంగా వినాయకుని స్వరూపం అనగానే చిన్న చిన్న కళ్లు, పెద్ద చెవులు, అతి పెద్ద బొజ్జ, తొండంతో కూడిన స్వరూపం మన కళ్ల ముందు కదలాడుతుంది. సాధారణంగా గజముఖం తో దర్శనమిచ్చే దర్శనమిచ్చే వినాయకుడు ఒకచోట మాత్రం మనవాకారంలో దర్శనమివ్వడం విశేషం, అది కూడా తొండం లేకుండా! ఈ ప్రత్యేకమైన గణపతి ఆకారం ప్రపంచంలో మరెక్కడా ఉండదు. నరముఖ వినాయక ఆలయం ఎక్కడ ఉంది?మానవుని ముఖంతో తొండం లేకుండా ఉండే ఆది గణపతి ఆలయం తమిళనాడు రాష్ట్రంలోని తిలతర్పణపురి గ్రామంలో ముక్తీశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసి ఉంది. ఈ దేవాలయంలో మానవ రూపంలో వినాయకుడు దర్శనమిస్తాడు. ఈ గుడి తొండం లేని ఏకైక దేవాలయంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. మానవ రూపంలో కనిపించే ఈ దేవుడిని 'నర ముఖ' గణపతిగా పిలుస్తారు. ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు ముక్తీశ్వరర్?గా స్వర్ణవల్లి సమేతుడై వెలసి ఉన్నాడు.

తిలతర్పణపురి పేరు ఇలా వచ్చింది

పూర్వం శ్రీరాముడు దశరథ మహారాజు మరణానంతరం భారతదేశమంతా తిరిగి ఎన్నో చోట్ల పిండాలు పెట్టినప్పటికీ తన తండ్రికి ముక్తి లభించకపోవడంతో శివుని ప్రార్థించగా పరమశివుడు ఇక్కడ ఉన్న కొలనులో స్నానం చేసి తన తండ్రికి పితృ తర్పణాలు వదిలి పెట్టమని చెప్పినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. శ్రీరాముడు తర్పణాలు విడిచిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రాన్ని "తిలతర్పణపురి" అంటారు. తిలలు అంటే నువ్వులు, తర్పణాలు అంటే నీటిని విడిచి పెట్టడం, పురి అంటే స్థలం. శ్రీరాముడు తన పితృదేవతలకు సద్గతులు కల్పించడం కోసం నువ్వుల నీటిని విడిచి పెట్టిన ప్రదేశం కాబట్టి ఈ క్షేత్రానికి తిల తర్పణపురి అని పేరు వచ్చింది. లింగాలుగా మారిన శ్రీరాముని పూర్వీకులు

తిలతర్పణపురిలో రాములవారు తన తండ్రి అయిన దశరథునికి నాలుగు పిండాలు పెట్టగా ఆ వంశంలోని వారు లింగాల రూపంలో మారటం జరిగిందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అందువల్ల ఈ ఊరిని తిలతర్పణపురిగా వ్యవహరించసాగారు.

పవిత్ర ధామంఈ ఆలయం ముఖ్యంగా భారతదేశంలోనే 7 మోక్ష ధామాలుగా భావించే కాశీ, రామేశ్వరం, శ్రీవాణ్యం తిరువెంకాడు, గయ, త్రివేణి సంగమంతో సరిసమానమైన పవిత్ర స్థలంగా ఖ్యాతి చెందింది.

పితృదోషాలు నుంచి విముక్తి

ఎవరైతే తమ పూర్వీకులకు పితృ కార్యక్రమాలు నిర్వహించలేక ఎన్నో బాధలతో ఇబ్బంది పడుతుంటారో వారు ఈ ఆలయాన్ని దర్శించి పెద్దలకు తర్పణాలు వదలటం ద్వారా ఆ దోషాల నుంచి విముక్తి పొందగలరు.

నరముఖ బాల గణపతి ప్రత్యేకత

అంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే ఇక్కడ నర ముఖంతో ఉన్న గణపతి బాల గణపతిగా పూజలందుకుంటున్నాడు. గర్భాలయంలో గణపతి తొండం లేకుండా బాలగణపతి రూపంలో మనిషి ముఖంతో వెలసి ఉండడం విశేషం. ఇలాంటి ఆలయం చాలా అరుదుగా ఉంటుంది. దీన్నే ఆది వినాయక ఆలయం అని కూడా పిలుస్తారు.

ఇతర ఉపాలయాలు

తిలతర్పణపురి క్షేత్రంలో నరముఖ గణపతి తో పాటు పరమేశ్వరుడిని, స్వర్ణవల్లి దేవిని, సరస్వతి దేవిని కూడా దర్శించుకోవచ్చు.

అగస్త్యుడు పూజించే గణపతి

ప్రతి మాసంలో పౌర్ణమి తరువాత వచ్చే సంకటహర చతుర్థి రోజు అగస్త్య మహర్షి స్వయంగా ఆది వినాయకుడిని పూజిస్తారని ఇక్కడి భక్తుల విశ్వాసం. ఈ నరముఖ గణపతిని పూజించడం వల్ల విద్యార్థులకు బుద్ధి బలం పెరుగుతుందని, అఖండ విజయాలు సాధిస్తారని నమ్మకం. అంతేకాదు నరముఖ గణపతి దర్శనంతో కుటుంబ సంబంధాలు బలపడతాయని, కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

ఎలా చేరుకోవాలి?

తిలతర్పణపురి నరముఖ గణపతి ఆలయం తమిళనాడులోని కూతనూరు సరస్వతీ ఆలయానికి 3 కి. మీల దూరంలోను, తిరునల్లార్ శని భగవానుని ఆలయానికి 25కి.మీ ల దూరంలోను వెలసి ఉంది.

సిద్ధి బుద్ధిని ప్రసాదిస్తున్న ఈ నరముఖ గణపతి ఆలయాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమఃఅంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం .

# మటన్ ప్రియులకు అలర్ట్.. మాంసంలోని ఆ భాగాలను తింటే గుండె జబ్బులు తప్పవు.. వైద్యుల షాకింగ్ నివేదిక!



మటన్ ప్రియులు పొరపాటున ఈ పార్ట్ తిన్నారో... ఈ జబ్బుల ముప్పు

అంతర్జాతీయ వైద్య సంస్థ అయిన క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ నివేదికల ప్రకారం... మటన్‌లోని అన్ని భాగాలలో ఒకే పరిమాణంలో కొవ్వు ఉండదు. మనం కొనుగోలు చేసే భాగాలను బట్టి అందులోని కేలరీలు , సంతృప్త కొవ్వుల శాతం మారుతుంటుంది. చెడు ముక్కలను ఎంచుకోవడం వల్ల అది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను విపరీతంగా పెంచుతుంది. కాబట్టి మటన్ తినేముందు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ భాగంలో కొవ్వు , కేలరీలు ఎక్కువగా ఉంటాయి? మాంసాహార ప్రియులు ఎక్కువగా ఇష్టపడే మటన్‌లోని రొమ్ము (దీతీమ్షుర్), పక్కటెముకలు (=ఱఎం) , మెడ (చీవఙఎ) భాగాలలో కొవ్వు , కేలరీలు అత్యధిక పరిమాణంలో ఉంటాయి. ఈ భాగాలు వండిన తర్వాత తినడానికి చాలా జ్యూసీగా, మృదువుగా , ఎంతో రుచికరంగా ఉన్నప్పటికీ, వీటిలో ఉండే అధిక కొవ్వు పదార్థాలు శరీరంలో ఎల్‌డీఎల్ (ఌణూ -- చెడు కొలెస్ట్రాల్) స్థాయిలను చాలా వేగంగా పెంచుతాయి. కాబట్టి గుండె జబ్బులు ఉన్నవారు లేదా బరువు తగ్గాలనుకునే వారు ఈ భాగాలకు దూరంగా ఉండటం మంచిది.ఏ భాగాలు ఆరోగ్యకరమైనవి? మీరు తక్కువ కొవ్వు , ఎక్కువ ప్రోటీన్ పొందాలనుకుంటే మటన్ కొనేటప్పుడు సరైన భాగాలను ఎంచుకోవాలి. మేక వీపు భాగం, కాలు లేదా తొడ మాంసంలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. వైద్య పరిభాషలో దీనిని 'లీన్ మీట్' అంటారు. మీరు బరువు నియంత్రణలో ఉంచుకోవాలన్నా లేదా కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతున్నా కూడా ఈ తొడ లేదా కాలు భాగంలోని ముక్కలను ఎంచుకుని తినడం అత్యంత సురక్షితమైన మార్గం.

గుండెపోటు ప్రమాదం మటన్‌ను పరిమితికి మించి ఎక్కువగా తినడం వల్ల శరీరానికి తీవ్రమైన హాని కలుగుతుంది. మటన్‌లోని సంతృప్త కొవ్వులు రక్తనాళాల లోపలి పొరలలో (ూాతీవతీఱవం) కొవ్వు గడ్డలుగా పేరుకుపోయేలా చేస్తాయి. దీనివల్ల కాలక్రమేణా రక్త ప్రసరణకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి, అధిక రక్తపోటు, గుండెపోటు వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది.

యూరిక్ యాసిడ్ , కీళ్ల నొప్పులు మటన్‌లో 'ప్యూరిన్లు' అనే రసాయన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో జీర్ణం అయినప్పుడు యూరిక్ యాసిడ్‌గా మారతాయి.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!



నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

## గురువారం పరిహారం!

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

## దక్షిణామూర్తి ఆరాధన

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

## కొబ్బరి చిప్పులో దీపారాధన

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

## గోపూజ

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంయివారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

## దత్త పారాయణ

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

## గురు క్షేత్రాల దర్శనం

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాధుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

## పిల్లలు మాట వినడం లేదా!

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరఫున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరఫున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శు భాలు పొందవచ్చు.

## ఓం శ్రీ గురుభ్యోనమః!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# వేంకటేశుని నామస్మరణతో 32 వేల సంకీర్తనల- భక్తి సాగరంలో అమృతధారగా అన్నమయ్య జీవితం

బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే!' అంట ఈ చరాచర సృష్టి మొత్తం వ్యాపించి ఉన్నది శ్రీనివాసుడే అని భావించి తన కీర్తనలతో కొండలలో నెలకొన్న కోనేటిరాయుని స్వరాభిషేకం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం. జననంఎందరో మహనీయులు జన్మించిన వైశాఖమాసంలోనే శ్రీ అన్నమాచార్యులు కూడా జన్మించాడు. అన్నమయ్య మే 9, 1408 వ సంవత్సరంలో కడప జిల్లా మండలంలోని తాళ్లపాకలో జన్మించారు.



## అదృశ్య తేజస్సు ప్రసాదించిన దివ్య ఖడ్గం

శ్రీనివాసుని భక్తులైన నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో తీవ్ర వ్యధకు గురయ్యారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. తమకు సంతానం ప్రసాదించమని ఆ దంపతులు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమల చేరుకొని స్వామి మందిరంలోకి ప్రవేశించారు. గరుడ స్థంభం వద్ద సాష్టాంగపడి మొక్కారు. ఆ సమయంలో వాళ్లకు ఏదో మైకం కమ్మినట్లైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే ఒక తేజస్సు కనిపించి ధగధగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. ఆ విధంగా వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించాడు. వాళ్లు పరమానందంతో వేంకటపతిని దర్శించి, సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

## అన్నమయ్య జననం

కొంతకాలానికి లక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖ మాసం పౌర్ణమి రోజు విశాఖ నక్షత్రంలో ఆ పుణ్య దంపతులకు అన్నమయ్య జన్మించాడు. ఆ దంపతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బాల్యంలో అన్నమయ్య మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతి మీద జోల పాడితే నిద్ర పోయేవాడు.

## తిరుమల పయనం

ఊరికే పాటలు పాడుతూ ఉంటే జీవనం ఎలా సాగుతుందని పెద్దలు మందలించిన మీదట పశువుల కోసం గడ్డి కోయడానికి అడవికి వెళ్లిన అన్నమయ్య జీవితం ఆ రోజు నుంచి గొప్ప మలుపు తిరిగింది. వేంకటనాథుని దర్శనం కోసం తిరుమల వెళ్తున్న యాత్రికుల గుంపుతో కలిసి తిరుమల చేరుకున్నాడు.

## శ్రీవారి దివ్య దర్శనం

బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్య పాదాలతో, కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

**వివాహం**కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

అన్నమయ్య తిరుమలలో ఉన్నాడని తెలిసి అతని తల్లిదండ్రులు ఇంటికి రమ్మని బ్రతిమాలి తిరిగి తీసుకు వెళ్లారు. తిమ్మక్క, అక్కమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహం చేసుకున్నాడు. తిరిగి తన భార్యలతో కలిసి శ్రీనివాసుని దర్శించినప్పుడు శ్రీవారికి రోజుకొక సంకీర్తన వినిపించాలని నిర్ణయిం చుకుంటాడు. అప్పటి నుంచి అన్నమయ్య శ్రీవారి మీద పుంఖానుపుంఖాలుగా కీర్తనలు రచించగా, అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు.

## రాజాశ్రయం

కొంతకాలం అన్నమయ్య సాళ్వ నరసింగరాయలు ఆస్థానంలో రాజును ఆశ్రయించి ఉన్నాడు. కానీ రాజాశ్రయం తనకు సరైనది కాదని తలచిన అన్నమయ్య తిరుమల చేరాడు. తన శేషజీవితాన్ని స్వామి సన్నిధిలో నిత్యారాధనలో, సంకీర్తనా దీక్షలో గడిపాడు. ఈ దశలో బహుశా ఆధ్యాత్మిక సంకీర్తనలు అధికంగా రచించాడు.

## వేంకటేశ్వరునితో ఐక్యం

95 సంవత్సరాలు జీవించి, వేంకటేశుని సేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న అన్నమయ్య ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు 1503 ఫిబ్రవరి 23 రోజున శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వామిలో ఐక్యమయ్యాడు. ఆ కాలంలో రాగిరేకుల మీద రాసిన తిథుల కారణంగా అన్నమయ్య జనన, మరణ విశేషాలు లోకానికి తెలుస్తున్నాయి. నేటికీ ఏడుకొండలవాడు అన్నమయ్య వంశస్థులు పాడే సుప్రభాతంతో మేల్కొంటాడు. లాలిపాట తో నిద్రపోతాడు. భక్తి మార్గంలో పయనిస్తూ దాదాపు 32 వేల సంకీర్తనలతో శ్రీనివాసునికి స్వరాభిషేకం చేసిన అన్నమయ్య జయంతి ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తారు. ఆ మహనీయుని జన్మదినం రోజు అన్నమయ్య చూపిన భక్తి మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి. ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

సోమవారం,
జూలై 06, 2026
పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఏక పద శ్లోకం

ఆ ఒక్క పదం అత్యంత శక్తివంతం
ప్రపంచాన్ని ఏకం చేసే మంత్రం
సంబంధాలను కొనసాగించే యంత్రం
అపార్థాలను చెరిపేసే లేపనం
గర్వాన్ని అణచివేసే ఏక పద శ్లోకం
మనసులో ఒత్తిడిని తగ్గించే తంత్రం
గౌరవాన్ని పెంచే జీవన సూత్రం
అజాతశత్రువుగా మలిచే సాధనం
లోకాన్ని జయించే మహా జపం
దానికి లేదు మరో పర్యాయపదం
పొగలుతో ఉన్నోళ్లను మెచ్చరు జనం
జన హృదయాలను గెలిపించే గీతం
ఆ ఒక్క పదంతో విభేదాలు మటుమాయం
అదే కదా 'సారీ' అనే దివ్య పద ప్రయోగం !

మధుపాళీ

# అభివృద్ధి బాటలో నెల్లూరు.. బడులకు కార్పొరేట్ కళ

**అక్టోబరుకల్లా అంతర్జాతీయ స్థాయి స్కూలు సిద్ధం**
**డిసెంబరులోపు డ్రైన్ల పనులు పూర్తి: మంత్రి నారాయణ**
**పాఠశాల మైదానంలో బ్యాట్ పట్టి అలరించిన మంత్రి**





**నెల్లూరు** నెల్లూరు నగర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిపోయిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన నెల్లూరు నగరంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. పలు వార్డుల్లో జరుగుతున్న కాలువలు, పాఠశాలల ఆధునీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరు

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. "గత ఐదేళ్లలో నగరాభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. రూ.1100 కోట్లతో ప్రారంభించిన యూజీడీ, తాగునీటి ప్రాజెక్టులను గాలికొదిలేశారు. విపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, అభివృద్ధిని మాత్రం అడ్డుకోలేరు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం" అని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విజన్ మేరకు, 15 ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునీకరిస్తున్నామని వివరించారు. ముఖ్యంగా 42, 43 వార్డుల్లో వక్ఫ్ బోర్డు కేటాయించిన 5.5 ఎకరాల్లో నిర్మిస్తున్న ఇంటర్నేషనల్ స్కూలు భవనాన్ని అక్టోబరు విజయదశమి నాటికే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇందులో అత్యాధునిక స్విమ్మింగ్ పూల్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరద ముప్పు తప్పించేందుకు రూ.50 కోట్లతో చేపట్టిన 15 ప్రధాన కాలువల ఆధునీకరణ పనులు డిసెంబరు నాటికి పూర్తవుతాయని భరోసానిచ్చారు.

పేద బిడ్డలకు నాణ్యమైన విద్య: అబ్దుల్ అజీజ్

రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. "పేదరిక నిర్మూలనకు చదువే ఏకైక ఆయుధం. మంత్రి నారాయణ చొరవతో నెల్లూరులో వందల కోట్లతో ప్రభుత్వ బడులు కార్పొరేట్ స్థాయిలో రూపుదిద్దుకుంటున్నాయి" అని కొనియాడారు. అబ్దుల్ కలాం పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్యను అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. స్వర్ణాల చెరువును రూ.50 కోట్లతో నెక్లెస్ రోడ్‌గా మార్చుతున్నందుకు ఆయన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

సరదాగా క్రికెట్.. ఉత్సాహంగా విద్యార్థులు

పర్యటనలో భాగంగా మూలాపేటలోని డీఎస్ఆర్ బాలికోన్నత పాఠశాలకు వెళ్లిన మంత్రి నారాయణ, అబ్దుల్ అజీజ్ విద్యార్థులతో కలిసి కాసేపు సరదాగా గడిపారు. పాఠశాల మైదానంలో అబ్దుల్ అజీజ్ బౌలింగ్ చేయగా, మంత్రి నారాయణ బ్యాట్ పట్టి బ్యాటింగ్ చేశారు. మంత్రి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా, ఇలా క్రీడాకారుడిగా మారడం చూసి విద్యార్థులు, అధికారులు ఆశ్చర్యపోయారు. మైదానమంతా చప్పట్లతో మార్మోగింది. ?ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, డీఈఓ బాలాజీరావు, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 'వెంకయ్య నాయకుడు' : అలుపెరగని పోరాటయోధుడి జీవిత ప్రస్థానం

**సర్వేపల్లికి జాతీయ సంస్థల కానుక.. ఆ ఘనత వెంకయ్యదే!**
**సర్వేపల్లికి జాతీయ సంస్థల ఘనత ముప్పవరపు వెంకయ్య నాయుడిదే : ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**
**'వెంకయ్య నాయకుడు' పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**





**నెల్లూరు** ఏ స్థాయికి ఎదిగినా సొంత గడ్డపై మమకారాన్ని మర్చిపోని వ్యక్తిత్వానికి నిలువుటద్దం ముప్పవరపు వెంకయ్య నాయుడు అని, ఆయన రుణం తెలుగు ప్రజలు, ముఖ్యంగా సర్వేపల్లి వాసులు ఎప్పటికీ తీర్చుకోలేరని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కొనియాడారు. నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో పాత్రికేయులు మాశర్మ రచించిన 'వెంకయ్య నాయకుడు' పుస్తక పరిచయ సభ ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆతిథ్యం ఇవ్వగా, దీపా వెంకట్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడిని ఆత్మీయంగా సత్కరించారు.

అభివృద్ధికి చిరునామాగా సర్వేపల్లి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ, వెంకయ్య నాయుడి చొరవతో సర్వేపల్లి నియోజకవర్గం జాతీయ పటంలో నిలిచిందని పేర్కొన్నారు. "గొలగమూడి వద్ద ఐఐటీఎం, వెంకటాచలంలో ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, దివ్యాంగుల కోసం సీఆర్సీ కేంద్రం, చవటపాళెంలో రూ.1000 కోట్లతో నిర్మిస్తున్న ఎన్సీఈఆర్టీ.. ఇవన్నీ ఆయన కృషితోనే సాధ్యమయ్యాయి. ముఖ్యంగా ఎన్సీఈఆర్టీ తరలిపోతుందన్నప్పుడు వెంకయ్య గారే స్వయంగా జోక్యం చేసుకుని ప్రాజెక్టును కాపాడారు," అని వివరించారు.

అది మాకు దక్కిన స్ఫూర్తి

"జైఆంధ్రా ఉద్యమం, ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటాల్లో వెంకయ్య నాయుడు చూపిన పోరాట పటిమ మాకు ఆదర్శం. మా తండ్రి రాజగోపాల్‌రెడ్డి నుంచి ఆయనతో మా కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉంది. నిజాయితీగా ఉండాలి, కష్టపడి పనిచేయాలి అని ఆయన ఎప్పుడూ చెబుతుంటారు," అని సోమిరెడ్డి పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ సీట్ల పెంపులో కీలక పాత్ర

రాష్ట్ర విభజన తదనంతర పరిస్థితుల్లో ఏపీకి అన్యాయం జరగకుండా, ఎమ్మెల్సీల సంఖ్య పెంపులో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా వెంకయ్య నాయుడు పోషించిన కీలక పాత్రను సోమిరెడ్డి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావ్యా కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, రచయిత మాశర్మ తదితరులు పాల్గొన్నారు.

# జంతువుల నుంచి సంక్రమించే వ్యాధులతో జర జాగ్రత్త !

**(06 జూలై "ప్రపంచ జునోసిస్ దినం" సందర్భంగా)**

అనాదిగా మనిషికి, పశుపక్ష్యాదులకు మధ్య అవిభాజ్య సంబంధం బలపడింది. గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో ఎడ్లు, బర్రెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు, పిల్లులు, బాతులు, పక్షులు, గుర్రాలు, పందులు, కుందేళ్లు మొదలైన పెంపుడు జంతువులు భాగమై ఉంటాయి. ఈ పెంపుడు జంతువులతో మానవులు ప్రేమను పంచుకుంటూ, వాటిని కుటుంబ సభ్యులుగా భావిస్తూ, వాటి ఆలనాపాలనా చూసుకుంటూ, ఎత్తుకొని ముద్దు చేస్తూ, భుజాన వేసుకొని తిరుగుతూ ఉంటారు. ఇలాంటి సాదు జంతువులు వ్యాధికారక సూక్ష్మజీవులైన బ్యాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులతో ఇన్ఫెక్ట్ అయితే ఆయా జంతువుల నుంచి మానవులకు కొన్ని ప్రమాదకర వ్యాధులు సంక్రమిస్తాయి. ఈ విధంగా జంతువుల నుంచి మనుషులకు (జునోటిక్) లేదా మనుషుల నుంచి జంతువులకు సంక్రమించే (రివర్స్ జునోటిక్) వ్యాధులను "జునోటిక్ వ్యాధులు"గా పిలుస్తాం. దాదాపు 130 రకాల సూక్ష్మజీవులు, 60 వరకు పరాన్నజీవుల వల్ల దాదాపు 250 రకాల జునోటిక్ వ్యాధులు సోకుతాయని వెల్లడయ్యింది. . ప్రుంచవ్యాప్తంగా 114కు పైగా దేశాల్లో జునేటిక్ వ్యాధుల బెడద అధికంగా నమోదు అవుతున్నాయి. ప్రతి 10 వ్యాధుల్లో 6 జునోటిక్ సంబంధ వ్యాధులే ఉన్నాయని తెలుస్తున్నది.

ప్రపంచ జునోసిస్ దినం–2026 ఇతివృత్తం:

జునోటిక్ వ్యాధుల పట్ల సంపూర్ణ అవగాహన, నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలను చర్చించే వేదికలుగా ప్రతి ఏట 06 జూలై రోజున "ప్రపంచ జునోసిస్ దినం (వరల్డ్ జునోసిస్ డే)" పాటించనట ఆనవాయితీగా మారింది. 06 జూలై 1885 రోజున "లూయీ పాశ్చర్" అను ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు తొలిసారి పిచ్చి కుక్క కరిచిన వ్యక్తికి ఆంటీ రాబిస్ టీకా ఇవ్వడం జరిగింది. ఈ విప్లవాత్మకమైన ఘనతకు గుర్తుగా ప్రతి ఏట 06 జూలైన ప్రపంచ జునోసిస్ దినం పాటించడం పరిపాటి అయ్యింది. ప్రపంచ జునోసిస్ దినం–2026 ఇతివృత్తంగా "ఒకే ప్రపంచం, ఒకే ఆరోగ్యం (వన్ వరల్డ్, వన్ హెల్త్)" అను అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం ప్రకారం 61 శాతం వ్యాధులు జునోటిక్ సంబంధమైనవే అని, దాదాపు 1400 వ్యాధికారక సుక్ష్మజీవులు లేదా పాథోజెన్స్ పలు రకాల జంతువులను ఇన్ఫెక్ట్ చేస్తాయని, గత దశాబ్ద కాలంలో కరోనా లాంటి 75 శాతం కొత్త జునోటిక్ వ్యాధులే ఉన్నాయని తేల్చారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 మిలియన్ల ప్రజలు సాదు జంతువులతో సహజీవనం చేస్తున్నారు. ఈగలు, దోమలు, పేలు, కీటకాలతో కూడా జునోటిక్ వ్యాధులు సంక్రమించవచ్చు. గతంలో మిలియన్ల ప్రజల మరణాలకు కారణం అయిన బొవైన్ టిబీ, బుబోనిక్ ప్లేగ్, గ్లార్స్, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు కూడా జునోటిక్ సంబంధమైనవా మాత్రమే అని తెలుసుకోవాలి.

జునోటిక్ వ్యాధులు సోకడానికి కారణాలు:

ప్రత్యక్షంగా వ్యాధికారక బ్యాక్టీరియా లేదా వైరస్ సోకిన పెంపుడు జంతువుల లాలాజలం, మూత్రం, మలం, రక్తం, శ్లేష్మం లాంటివని మనుషులు తాకినపుడు జునోటిక్ వ్యాధులు సోకుతాయి. పెంపుడు జంతువులను తాకినా, సమీపంలో గడిపినా, గోర్లతో గీకినా కూడా ఈ వ్యాధులు రావచ్చు. కలుషిత, పూర్తిగా ఉడకని ఆహారం (మాంసం, గుడ్లు, పాలు, జంతువులు ముట్టిన పండ్లు) తీసుకున్నపుడు కూడా ఈ వ్యాధులు రావచ్చు. పచ్చి పాలు తాగినా జునేటిక్ వ్యాధులు రావచ్చని, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్న వ్యక్తులకు కూడా జునోటిక్ వ్యాధులు సులభంగా సోకుతాయి. భారత్‌లో జునోటిక్ వ్యాధుల బెడద అధికంగా కనిపిస్తున్నది. సాదు జంతువులు, జంతు ప్రయోగశాలలు, వ్యాధి నిర్ధారణ కేంద్రాలు, పశు వైద్యులు, చర్మం/తోళ్ళ పరిశ్రమలు, ధాన్య గిడ్డంగులు జునోటిక్ వ్యాధులకు కారణాలుగా నిలుస్తున్నాయని హెచ్చరిస్తున్నారు. పాడి పంటలు, సాదు జంతువులే జీవనోపాధులుగా గడుపుతున్న పేద కుటుంబాలకు జునోటిక్ వ్యాధుల సమస్యలు అధికంగా ఉంటున్నాయి.

జునోటిక్ వ్యాధుల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు:

జునోటిక్ వ్యాధులు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. జంతువులను తాకిన ప్రతిసారా చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలి. దోమలు, ఈగలు లాంటివని రాకుండా జాగ్రత్త పడాలి. పచ్చి పాలు తాగడం మానేయాలి. ఆహారాన్ని పూర్తిగా ఉడికించాలి. వంట సామాగ్రిని శుభ్రంగా కడగాలి. చనిపోయిన జంతువులను భూమిలో పాతి పెట్టాలి. జంతువులను తాకు సందర్భాల్లో మాస్కులు, చేతి గ్లౌజులు ధరించాలి. అధిక కాలం ఫ్రిజ్‌లో నిలువ ఉంచిన ఆహారాన్ని తీసుకోరాదు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి. వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలి. జంతు మలమూత్రాలతో నీరు కలుషితం కాకుండా చూసుకోవాలి. త్రాగే నీటిని మరిగించి వాడాలి. గర్భిణులు, శిశువులు, వృద్ధులు, అవయవ మార్పిడి చేయించుకున్న వారు, మధుమేహం గల వారు, ఆల్కహాల్ సేవించే వారు జునోటిక్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. పెంపుడు జంతువులతో జాగ్రత్తగా మసులుకుంటూ, జీవనోపాధులను పొందుతూ, జునోటిక్ వ్యాధులకు దూరంగా, ఆరోగ్యకర కుటుంబాలకు దగ్గరగా జీవిద్దాం, జంతు సంబంధ వ్యాధులను పొలిమేరలు దాటిద్దాం.

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి

# గ్రామీణ సాధికారతతో ప్రపంచ మానవాళిపై సానుకూల ప్రభావం

**(జూలై 06న "ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవం" సందర్భంగా)**

గ్రామీణ పేదరిక నిర్మూలన, ఆర్థిక సామాజిక అసమానతల తొలగింపు, ప్రజారోగ్య పరిరక్షణ, కనీస వసతుల లేమి, నిరుద్యోగ నిర్మూలన, విద్యాహక్కు చట్టం అమలు, , ఆకలి చావులను నిర్మూలించడం, చైతన్యశీల సమాజ స్థాపన, అలాగే సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజిలు) దిశగా పురోగతిని సాధించడంలో గ్రామీణాభివృద్ధి పథకాల కీలక పాత్రపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు, 2024లో జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం జూలై 06వ తేదీని అధికారికంగా "ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవం"గా ప్రకటించింది. గ్రామీణ ప్రాంతాలలో పేదరికం, ఆకలిని తగ్గించడానికి, ఉత్పాదక ఉపాధి మరియు వ్యవస్థాపకతను పెంపొందించడానికి, అలాగే గ్రామీణ సమాజాలు లేదా సంస్థలకు డిజిటల్ ఆర్థిక సదుపాయాన్ని విస్తరించడానికి, అవసరమైన మౌలిక సదుపాయాలు మరియు సేవలలో వ్యూహాత్మక పెట్టుబడులు ప్రాథమికమైనవని కూడా ఈ రోజు నొక్కి చెబుతున్నది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాలు, పౌర సమాజం, అంతర్జాతీయ సంస్థలు, విద్యాసంస్థలు సంయుక్తంగా ప్రభావవంతమైన కార్యక్రమాలను నిర్వహించడం, విధాన చర్చలను సులభతరం చేయడం, గ్రామీణాభివృద్ధి దిశగా ముందుకు నడిపించే క్షేత్రస్థాయి కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా ఈ వార్షిక దినోత్సవాన్ని ఆచరణలో పెట్టాలని ప్రోత్సహిస్తున్నది.

గ్రామీణ ఉపాధి, ప్రపంచ మానవాళిపై సానుకూల ప్రభావం :

ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవం–2026 యొక్క ఇతివృత్తంగా "గ్రామీణ ఉపాధి, ప్రపంచ మానవాళి పై సానుకూల ప్రభావం" అనబడే అంశాన్ని తీసుకొని పేదరికం, ఆకలి, ఆహార అభద్రత వంటి తీవ్రమైన సమస్యలను పరిష్కరించడానికే కాకుండా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి గ్రామీణ సమాజంలో పెట్టుబడుల పాత్రను నొక్కి చెబుతోంది. కృత్రిమ మేధస్సు (ూ×), డిజిటల్ టెక్నాలజీలోని పురోగతులను గ్రామీణ, వ్యవసాయ వర్గాలకు అందుబాటులోకి తీసుకురావడం, గ్రామీణ మహిళలను ఆర్థికంగా సాధికారత కల్పించడానికి స్వయం సహాయక బృందాల (ూఃం+లు) వంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం, అలాగే గ్రామీణ ఆరోగ్యం, ఆర్థిక, గృహనిర్మాణం, కనెక్టివిటీ రంగాలలో పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన సమయం ఇది. భారతదేశంలో, "గ్రామీణాభివృద్ధి పితామహుడిగా" సాధారణంగా గ్రామ స్వరాజ్ దార్శనికతకు గాను "మహాత్మా గాంధీ"ని, లేదా ప్రపంచంలోనే మొట్టమొదటి భారీ "సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను" అమలుకు కృషి చేసిన "సురేంద్ర కుమార్ డే"ని కూడా పేర్కొంటారు.

భారతదేశంలో సహకార ఉద్యమం:

భారతదేశ గ్రామీణాభివృద్ధి పథకాలు అనేవి పేదరికాన్ని నిర్మూలించడం, ఉపాధి కల్పించడం, మౌలిక సదుపాయాలను నిర్మించడం, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం కోసం రూపొందించిన ప్రభుత్వ కార్యక్రమాలను పేర్కొనవచ్చు. ఈ గ్రామీణాభివృద్ధి పథకాలను "గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ" నిర్వహిస్తుంది. గృహవసతి, జీవనోపాధి, కనెక్టివిటీ, సామాజిక భద్రత వంటి రంగాలను విస్తరించడానికి నిరంతర కృషి జరుగుతోంది. భారతదేశపు ప్రధాన గ్రామీణాభివృద్ధి పథకాలుగా నాడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA) లేదా నేడు వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (విబి – జి రామ్ జీ), ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (PMAY-G), దీన్‌దయాల్ అంత్యోదయ యోజన – జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, ప్రధాన మంత్రి గ్రామ సదర్ యోజన, ణణఖ–+ఫ్, చీూూ్రా మొదలైనవి. తెలుగు రాష్ట్రాలలో సహకార ఉద్యమం విస్తృతమైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (PACS), జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలు (DCMS), పాడి సహకార సంఘాలు, చేనేత ు నేత కార్మికుల సంఘాలు, మత్స్య పరిశ్రమ మొదలైన సహకార సంఘాలు నడపబడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో బలహీన వర్గాలు, రైతుల సమస్యలను పరిష్కరించడానికి వేలాది క్రియాశీల సంఘాలు పని చేస్తున్నాయి.

గ్రామం లేనిదే దేశం లేదు. దేశానికి వెన్నెముక వ్యవసాయ రంగం. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక ప్రగతి కూడా జరిగితే అసలైన వికసిత్ భారత్ సుసాధ్యం అవుతుంది. సమగ్ర గ్రామీణాభివృద్ధికి పటిష్ట పునాదులు వేసి, గ్రామీణ వికాసంతో పల్లెల్లో నవ్వులు పూయిస్తే నా నేటి భారతం రేపటి ప్రపంచానికి ఆదర్శ గురువుగా నిలుస్తుందని నమ్ముతూ ముందడుగు వేద్దాం.

ఆచార్య : మధుసూధన్ రెడ్డి బుర్ర

# ప్లాస్టిక్ భూతాన్ని తరమకపోతే మానవాళి మనుగడ ప్రశ్నార్థకమే- కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్





ప్లాస్చిక్ భూతం ప్రపంచ మానవాళినే కాకుండా జీవకోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నదని, ప్రతి పౌరుడు విధిగా ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని పాటించాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ రోజు మేయర్ క్యాంపు ఆఫీసులో శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన ప్లాస్టిక్ బ్యాగ్ రహిత సమాజ నిర్మాణం జరగాలనే ఉద్దేశంతో తయారు చేసిన గోడ పత్రికను ఆవిష్కరించిన మేయర్ క్లబ్ చూపిన చొరవను ప్రశంసించి మాట్లాడుతూ నగర మురికి కాలువలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి ఉన్నాయని, వాటిని తొలగించడానికి కార్పొరేషన్ సిబ్బంది ఎంతో శ్రమించాల్సి వచ్చిందని గుర్కు చేశారు. ప్రతి ఒక్కరు సుస్థిర హరిత జీవనశైలిని అలవర్చుకోవాలని, లేని పక్షంలో క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పు తప్పదని హెచ్చరించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం చైతన్య కార్యక్రమాలు చేపట్టేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుందని, నగర పౌరులు ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా నగర మేయర్ శ్రీనివాస్‌ను క్లబ్ సభ్యులు సముచితంగా సత్కరించారు. ఈ సమావేశంలో శాతవాహన లయన్స్ క్లబ్ నాయకులు లయన్: కెప్టెన్: డాక్టర్ బుర్ర మధు సూదన్ రెడ్డి,ఉపాధ్యక్షులు లయన్: డాక్టర్: వడ్లూరి శ్రీనివాస్, కార్యదర్శి లయన్: నార్ల వేణుగోపాల్, కోశాధికారి లయన్: సిఏ మెరుగు ప్రవీణ్ కుమార్, లయన్: పచ్చునూరి సురెందర్, లయన్: ఎడవెల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు అండగా బీజేపీ: సమస్యల పరిష్కారానికి మనుబోలులో ప్రత్యేక కార్యచరణ



**నెల్లూరు** మనుబోలు మండల పరిధిలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ నేతలు కార్యాచరణను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం మనుబోలులోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా నేతలు బోలా శీను, పెనమల్లి వెంకటకృష్ణారెడ్డి హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సామాన్యుల జీవితాల్లో సానుకూల మార్పులు తెస్తున్నాయని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రతి ఇంటికి, ప్రతి ఓటరుకు చేరవేసే బాధ్యతను కార్యకర్తలు భుజాన వేసుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారానికి భరోసా ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని నేతలు స్పష్టం చేశారు. మండలంలో ఎవరికి ఎలాంటి సమస్య ఎదురైనా నిస్సంకోచంగా పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. తమ దృష్టికి వచ్చిన ఏ సమస్యను అయినా సరే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ?ఈ సమావేశంలో మండల స్థాయి నాయకులు వెనుంబాకం రంగారెడ్డి, జి. జీవనకుమార్, అశోక్, రవి ఇంకా పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# మాల చలో ఇంద్రపార్క్ ధర్నా విజయవంతం..



**(గోదావరిఖని) జూలై 5 :**మాలల హక్కులను పరిరక్షించాలని, రోస్టర్ విధానంలో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన "మాల చలో ఇంద్రపార్క్" ధర్నా కార్యక్రమం హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ వద్ద ఆదివారం విజయవంతంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో మాల సంఘాల నాయకులు, సంఘ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానంలో రోస్టర్ పాయింట్‌ను 22 నుంచి 16కు సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే షమీమ్ అక్తార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.మాలల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాలలు మద్దతుగా నిలిచినా, తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో రిజర్వేషన్లకు ముప్పు ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి జేఏసీ అధ్యక్షుడు మందల భాస్కర్, మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, మాదాసి రాహుల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్దపల్లి జిల్లా నుంచి రామగుండం నియోజకవర్గ అధ్యక్షుడు మాలెం మధు, జనరల్ సెక్రటరీ మరి ఐలయ్య, నంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ

**నిర్మల్, జులై 5,**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జోనల్ కార్యాలయం బాసర 2026-27 సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ సోమవారం బాసర జోన్ నిజాంబాద్ జిల్లా బాలికల గురుకులం ధర్మారం, అదిలాబాద్, బాలికల గురుకులం అదిలాబాద్, జగిత్యాల జిల్లా బాలుర మేడిపల్లి, నిర్మల్ జిల్లా లెఫ్ట్, పోచంపాడు, నందు స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుందని బాసర జోనల్ అధికారిని ఎస్. యుగంధర లక్ష్మి, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొందరి ఒక జిల్లా నుండి సుధీర దూర ప్రాంతాలకు గురుకుల పాఠశాలలో సీట్లు రావడంతో అదే విధంగా తమకు కావలసిన కాలేజీను ఎంపిక చేసుకొని దరఖాస్తులు చేసుకోవాలని కొందరికి చదివిన కాలేజీలో సీట్లు రానివారు కూడా అవకాశం ఉండడం వలన వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో పైన తెలిపిన వివిధ కళాశాలలోని కోర్సుల్లో ప్రవేశాలకు తక్షణ ప్రవేశాలు కోసం దరఖాస్తు చేసుకొని సదరు కళాశాల ప్రిన్సిపాల్ కు సంప్రదించాలని అదేవిధంగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు దరఖాస్తులు రిజిస్ట్రేషన్ చేస్తారు. అనంతరం 2 గంటల నుండి మెరిట్ లిస్ట్ ప్రకటించిన వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. అదేవిధంగా కౌన్సిలింగ్లో ఎంపికైన వారు, కులం ఆదాయ నివాస ధ్రువపత్రుల తోపాటు పదో తరగతి మార్క్ మెమో టీసీ బోనఫైడ్లు సమర్పించాలని తెలిపారు.

# కా,, అరుణోదయ నాగన్న కు విప్లవ జోహార్లు



**(గోదావరిఖని) :** సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ, అంతర్గాం సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెద్దంపేట్ సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమాక్రసీ కార్యాలయంలో అరుణోదయ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కామ్రేడ్ పరకాల నాగన్న కు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే రాజన్న హాజరై మాట్లాడుతూ..కామ్రేడ్ నాగన్న విప్లవ ఉద్యమం లొ అమరులైన విప్లవీరుల విరాగాథలను, సారా వ్యతిరేక ఉద్యమం, భూస్వామి వ్యతిరేకంగా దున్నేవానికి భూమి కావాలని, కార్మిక, యువత, మహిళా, రైతాంగా సమస్యలపై , అనేక పాటలు రాసి, పాటలు పాడినాడని, అనేక సినిమాలకు పాటలు రచించాడని, రాజ్యం అనేక చిత్ర హింసలు పెట్టిన ఎదుర్కొని రాజ్యంపై పాటతో యుద్ధం చేసిన వీరుడు అని,ఆర్థికంగా పేదరికం తో ఎన్నో ఇబ్బందులు ఉన్న కళని, అరుణోదయని వదలి పెట్టలేదని, కుటుంబం మొత్తం కూడా కళరంగానికి అంకితం అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పి. ఓ. డబ్లూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె జ్యోతి, ఎ.ఐ.కె.ఎం.ఎస్ రాష్ట్ర జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య, ఐ రాజేశం, గుండేటి మల్లేశం, కొల్లూరి మల్లేశం, దోనురి రాజమొగిలి, గుండు రాజయ్య, పైడిపెల్లి రమేష్, పెద్దంపేట్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్, పి.వై. ఎల్ నాయకులు ఎన్ రమేష్, సతీష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన

**మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు**



**కుత్బుల్లాపూర్, జులై 05** కుత్బుల్లాపూర్ సాయిబాబా నగర్ డివిజన్ పరిధిలోని పాండు బస్తీలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ - స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, బీఎల్వో అధికారి అంజలితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మన్నే రాజు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు.కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఓటు హక్కు పొందిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దని కోరారు. పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# ప్రతి బొగ్గు పెళ్లలో సింగరేణి కార్మికుల గుండె చప్పుడు ఉంది...

**-ఇకనైనా కూలగొట్టడం కాదు కట్టడాల మీద దృష్టి పెట్టండి...**
**-సింగరేణి అధికారుల డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి...**
**-రిలే నిరాహార దీక్షకు జనసేన నేత ఆర్.కే. సాగర్ సంఘీభావం...**



**(గోదావరిఖని) జులై :**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జీఎం కాలనీ వద్ద సింగరేణి అధికారుల సంఘం చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఏడో రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, సింగరేణి వెంటనే పరిష్కరించాలని కోరుతూ అధికారులు కొనసాగిస్తున్న ఈ రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ తెలంగాణ ప్రచార కార్యదర్శి మొగిలిరేకులు హీరో ఆర్.కే. సాగర్ సంఘీభావం ప్రకటించారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన అధికారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఆర్.కే. సాగర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి చేసే పరిశ్రమ మాత్రమే కాదని, లక్షలాది కుటుంబాల జీవనాధారమని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులు కూడా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, అలాంటి అధికారులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టడం ఆందోళనకర పరిణామమని అన్నారు. ఇకనైనా ప్రజల కన్నీటి చుక్క బయటకు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమస్యలను మరింత జటిలం చేసే పరిస్థితి తీసుకురాకూడదని అన్నారు.. చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలని సూచించారు.ప్రతి బొగ్గు పెళ్లలో సింగరేణి కార్మికుడి చెమట,గుండె చప్పుడు దాగి ఉందని పేర్కొన్న ఆయన, దేశ పారిశ్రామికాభివృద్ధికి, విద్యుత్ ఉత్పత్తికి సింగరేణి అందిస్తున్న సేవలు అమూల్యమని చెప్పారు. దేశానికి వెలుతురు అందించేందుకు ఎన్నో కుటుంబాలు తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన చరిత్ర రామగుండం నేలకుందని గుర్తు చేశారు.రామగుండం ప్రాంతం ఉద్యమాల పురిటి గడ్డగా చరిత్రలో నిలిచిందని, కార్మిక ఉద్యమాలకు ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి కార్మిక హక్కుల పోరాటాల వరకు రామగుండం ప్రజలు ఎప్పుడూ ముందుండి పోరాడారని తెలిపారు. అలాంటి ప్రాంతంలో ఉద్యోగులు, అధికారులు ఉద్యమం చేపట్టడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ కార్మికులు ఉద్యమం ప్రారంభిస్తే దాన్ని ఆపడం ప్రభుత్వానికి కూడా సులభం కాదు. సమస్యలను పెంచడం కాదు.. పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. కూలగొట్టే కార్యక్రమాలు కాకుండా కట్టడాల ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.ప్రభుత్వ ఏర్పాటులో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించారని, అదే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. అధికారుల న్యాయమైన డిమాండ్లను పెండింగ్‌లో ఉంచడం వల్ల సంస్థలో అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రస్తుతం అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష పెన్‌డౌన్ ఉద్యమం వరకు కొనసాగితే పరిపాలనా వ్యవస్థతో పాటు సింగరేణి కార్యకలాపాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. ఉత్పత్తి, నిర్వహణ, నిర్ణయాల అమలు వంటి అంశాల్లో జాప్యం ఏర్పడితే సంస్థ పని తీరుపై ప్రతికూల ప్రభావం చూపే పరిస్థితి తలెత్తుతుందని అభిప్రాయపడ్డారు. తాను రాజకీయ నాయకుడిగా కాకుండా సింగరేణి కార్మికుడి బిడ్డగా ఈ ఉద్యమానికి మద్దతు తెలుపుతున్నానని ఆర్.కే. సాగర్ స్పష్టం చేశారు. కార్మికులు, అధికారులు ఇద్దరూ సంస్థకు రెండు కళ్లు లాంటివారని, వారి సంక్షేమం కాపాడినప్పుడే సింగరేణి మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం ఆలస్యం చేయకుండా అధికారుల సంఘం ప్రతినిధులతో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, సంస్థలో నెలకొన్న ప్రతిష్టంభనకు ముగింపు పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు.దీక్షా శిబిరంలో సింగరేణి అధికారుల సంఘం నాయకులు దిటి చంద్రమౌళి , రావుల దామోదర్, ఎతీ.సందీప్ , బైరి రాజు, హేమంత్, రాజేశ్వర్ రావు, సద్దాం హుస్సేన్,అధికారులు, ఉద్యోగులు, జనసేన పార్టీ నాయకులు రావుల మధు, బేతి మహేందర్, రాజీ రెడ్డి, హరీష్, రసూరి హరి, జనార్దన్ , అరవింద్ , రమేష్, మాయ రమేష్, తగరపు శ్రీనివాస్, కస రాజు మంథని శ్రవణ్, రాజేంద్ర ప్రసాద్ , ఉదయ్ రెడ్డీ, విశ్వజ్ఞ , ఆశ్రీత్, రాజశేఖర్ , బషీర్,బూస శ్రీనివాస్, మేకల సంతోష్ , వీరమహిళలు,మణిత,మంగా,లావణ్యనియోజకవర్గం నాయకులు కార్యకర్తలు పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

# ఖని లో "ఎవరికి ఎవరు" సినిమా షూటింగ్ ప్రారంభం..

**-ఎల్లమ్మ ఆలయంలో పూజలతో ఎవరికి ఎవరు సినిమా ప్రారంభోత్సవం**
**-క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించిన సినీ నటుడు ఆర్.ఎస్ నంద**



**(గోదావరిఖని) జూలై 5 :**రామగుండం పారిశ్రామిక ప్రాంతం మరోసారి సినీ కళతో కళకళలాడుతోంది. యువ దర్శకుడు నరేష్ వర్మ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'ఎవరికి ఎవరు' సినిమా షూటింగ్‌కు ఆదివారం గోదావరిఖని ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా శ్రీకారం చుట్టారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రముఖ సినీ నటుడు ఆర్.ఎస్. నంద తొలి క్లాప్ కొట్టి చిత్రీకరణను ప్రారంభించారు. చిత్రబృందం,స్థానిక ప్రజలు,కళాకారుల సమక్షంలో ప్రారంభోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీరాజ్ శాఖ డివిజనల్ ఇంజినీర్ అప్పల నాయుడు చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్థానిక ప్రాంతాల్లో సినిమా చిత్రీకరణ జరగడం వల్ల ఇక్కడి సంస్కృతి, ప్రకృతి అందాలు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని అన్నారు. అలాగే స్థానిక కళాకారులకు ఇలాంటి సినిమాల ద్వారా మంచి అవకాశాలు లభిస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తార ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకే రాజేష్, దామర శంకర్, దయానంద్ గాంధీ, దయా నర్సింగ్, శ్రీ రేణుక దేవి ఆలయ కమిటీ సభ్యులు, పలువురు ప్రముఖులు, స్థానిక కళాకారులు, సినీ అభిమానులు పెద్దఎత్తున పాల్గొని చిత్రబృందానికి అభినందనలు తెలిపారు.ఈ చిత్రానికి బాయి శ్రీనివాస్ నిర్మాతగా వ్యవహరిస్తుండగా, నిశాంత్, అశ్విత (పింకీ), తిరుపతి గౌడ్, శ్రీలత నేత, రాజేష్, రహీం ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కొత్త కథాంశంతో, సామాజిక అంశాలను స్పృశించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు చిత్రబృందం తెలిపింది.ఈ సందర్భంగా దర్శకుడు నరేష్ వర్మ మాట్లాడుతూ, రామగుండం పారిశ్రామిక ప్రాంతం, గోదావరిఖని పరిసర ప్రాంతాల్లోని సహజసిద్ధమైన అందాలు, పారిశ్రామిక నేపథ్యం కథకు చక్కగా సరిపోతాయని పేర్కొన్నారు. అందుకే సినిమా ప్రధాన భాగాన్ని ఈ ప్రాంతాల్లోనే చిత్రీకరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. స్థానిక కళాకారులకు కూడా సినిమాలో ప్రాధాన్యం కల్పిస్తున్నామని, వారి ప్రతిభను వెండితెరకు పరిచయం చేయడం తమ లక్ష్యమని వివరించారు. నిర్మాత బాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, మంచి కథతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సాంకేతికంగా ఉన్నత ప్రమాణాలతో పాటు భావోద్వేగాలకు ప్రాధాన్యం ఇచ్చేలా చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో దర్శకుడు నరేష్ వర్మ, నిర్మాత బాయి శ్రీనివాస్, నటీనటులు నిశాంత్, అశ్విత (పింకీ), తిరుపతి గౌడ్, శ్రీలత నేత, రాజేష్, రహీం, ముఖ్య అతిథి అప్పల నాయుడు, సినీ నటుడు ఆర్.ఎస్. నంద, సంకే రాజేష్, దామర శంకర్, దయానంద్ గాంధీ, దయా నర్సింగ్, శ్రీ రేణుక దేవి ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కళాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.స్థానిక ప్రతిభకు ప్రోత్సాహం, రామగుండం ప్రాంత సౌందర్యాన్ని వెండితెరపై ఆవిష్కరించే లక్ష్యంతో రూపొందుతున్న 'ఎవరికి ఎవరు' చిత్రం ప్రేక్షకుల్లో ఇప్పటికే ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**జగిత్యాల, జూలై 5** గోదావరి పుష్కరాల ను దృష్టిలో ఉంచుకుని గోదావరి తీరం వెంబడి ఉన్న ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంతో పాటు ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి భారీ నిధులు కేటాయించి, పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలోని శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు ఏడాది ముందుగానే ఏర్పాట్లు ప్రారంభించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించడం ప్రభుత్వ ముందుచూపుకు నిదర్శనమన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంబడి ఉన్న ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు, ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ధర్మపురి నియోజకవర్గంలో పుష్కరాల ఏర్పాట్ల కోసం మొత్తం రూ.117 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కోటిలింగాలలో పుష్కర ఘాట్ నిర్మాణానికి రూ.8 కోట్లు, కోటిలింగాల--పాశీగాం రహదారి నిర్మాణానికి రూ.8 కోట్లు, వెల్గటూర్--కోటిలింగాల నాలుగు లైన్ల రహదారి విస్తరణ కు రూ.20 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. రాజక్కపల్లి వద్ద మినీ ట్యాంక్‌బండ్ తరహాలో నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, పారిశుద్ధ్యం,రవాణా, వసతి తదితర అన్ని సౌకర్యాలు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం కోటిలింగాల గ్రామానికి చెందిన మంచికట్ల మణితేజ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి 5లక్షల చెక్కును మంత్రి అందజేశారు. అలాగే వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహం సింగం రాజేశ్వరి--తిరుపతి దంపతుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ

**- జిల్లాలో 1.81 లక్షల మందికిపైగా రైతులకు రూ.222.42 కోట్ల పెట్టుబడి సాయం**
**- అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందేలా ప్రత్యేక చర్యలు**
**- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



**నిర్మల్, జులై 5,** వానాకాలం --2026 సీజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద నిర్మల్ జిల్లాలో అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయాన్ని నేరుగా జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 4వ తేదీ నాటికి జిల్లాలో 1,81,379 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.222.42 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసినట్లు ఆయన వెల్లడించారు.సాగు ప్రారంభ దశలోనే రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, సకాలంలో వ్యవసాయ పనులు చేపట్టేందుకు అవసరమైన ఆర్థిక చేయూత అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిధుల విడుదల కొనసాగు తోందని పేర్కొన్నారు. ముధోల్ నియోజకవర్గంలో 85,468 మంది రైతులకు రూ.118.34 కోట్లు, ఖానాపూర్ నియోజకవర్గంలో 62,632 మంది రైతులకు రూ.75.31 కోట్లు, నిర్మల్ నియోజకవర్గంలో 63,752 మంది రైతులకు రూ.69.37 కోట్లు వారి ఖాతాల్లో జమ అయినట్లు ఆయన వెల్లడించారు. అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక పర్యవేక్షణతో చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, సాంకేతిక లేదా పరిపాలనా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# భారీ వర్షానికి బెజ్జూరు వారసంత జలమయం

- వ్యాపారులు, వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు....
- నిద్రమత్తులోఉండి పట్టించుకోని అధికారులు...

కొమరంభీమ్ఆసిఫాబాద్ :జులై 05

:కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షంతో వారసంత ప్రాం గణం పూర్తిగా జలమయమైంది. వర్షపు నీరు మార్కెట్లో నిలిచి పోవడంతో వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.వారసంతకు వచ్చిన ప్రజలు బురద, నిల్వ నీటి మధ్య సంచరించాల్సి రావడంతో అసౌకర్యానికి గురయ్యారు.



కూరగాయలు, ఇతర వస్తువులు విక్రయిస్తున్న వ్యాపారులు కూడా తమ వ్యాపారాన్ని కొనసాగించడంలో ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. వర్షపు నీరు వెళ్లేలా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.జీపీ వారు టాక్స్ వసూలు చేసి కనీసం సౌకర్యాలు కల్పించరు.నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, జీపీ పాలకవర్గం.వారసంత వేలం డబ్బులు,, వారవారం వినియోగదారులవద్ద రసీదుఇచ్చి డబ్బులు వసూలు చేస్తారు కానీ వార సంత సమస్యలు పట్టించుకోరు. బస్టాండ్ కూడా లేదు ప్రయాణికులు రోడ్డుపై, షాపులముందువేచి ఉండవల్సిందే. వారసంత ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ కాకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని వ్యాపారులు,
స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# తొలి వర్షాల వేళ సలుగుపల్లిలో ఘనంగా ఆకాడి పండుగవేడుకలు



కొమరంభీమ్ ఆసిఫాబాద్ :జులై 05, : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలోని సొరంగపల్లిజీపీ(సలుగుపల్లి, ). గ్రామంలో ఆకాడి పండుగను ఆదివారం గ్రామస్తులు ఘన ంగా నిర్వహించారు. తొలి జల్లులు కురవడంతో ఆనందోత్సాహాల మధ్య గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయ బిందెలతో గ్రామ వీధుల్లో నీటిని చల్లి, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని గ్రా మదేవతను ప్రార్థిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. పండుగలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. సంప్రదాయాలను పరిరక్షిస్తూ నిర్వహించిన ఆకాడి పండుగ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

# నిరుపేద కుటుంబానికి రేకులు, ఐరన్ పైపులు అందజేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



వర్ధన్నపేట ప్రతినిధి: జులై 5.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణానికి అవసరమైన సహాయ సామాగ్రిని అందజేశారు. ఇటీవల గ్రామ పర్యటన సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన కోలా పున్నం తన ఇంటి పైకప్పు నిర్మాణానికి రేకులు అంది ంచాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డిను కోరారు. ఈ విజ్ఞప్తికి వెంటనే స్పందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదు రేకులు, ఐరన్ పైపులు అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సహాయ సామగ్రి రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, వార్డు సభ్యులు గాడిపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ, పార్టీ ముఖ్య నాయకులు గుడెల్లి వెంకటయ్య, సంధి దేవేందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, పోశర్ల సమ్మయ్య, బాధ సంపత్ తదితరులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# బచ్చల కూర జోసెఫ్ అలియాస్ రావణ్ ను చట్టపరంగా శిక్షించాలి...



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జులై 5, సనాతన ధర్మంపై, హిం దూ ధర్మంపై, హిందూ దేవుళ్ళపై డిప్యూటీ సీ ఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి న బచ్చలకూర జోసెఫ్ అలియాస్ రావణ్ అనే వ్యక్తి పై జనసేన పార్టీ సాలూరు మండలం తరపున సాలూరు పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు శివకృష్ణ, మీసాల నవీన్, జనసేన లీగల్ సెల్ ప్రతినిధి సుశాంత్ కుమార్ పాడి, నేతలు బోను హేమంత్,సతీష్ భాను ప్రకాష్ సంతోష్ కుమార్ శ్రావణ్ కుమార్, యుదస్టర్ ంాఘ్, నాగార్జున, చంటి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అస్తవ్యస్తంగా మారిన త్రాగునీటి వ్యవస్థ

- పట్టించుకోని సర్పంచ్, అధికారుల నిర్లక్ష్యం!
- గ్రామాల్లో త్రాగునీటి కష్టాలు – కలుషిత నీటితో ప్రజల ఆరోగ్యం విలవిల!
- ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

కొమరంభీమ్ ఆసిఫాబాద్ :జులై 05

:కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానెపల్లి మండలం దిందా గ్రామంలోని చిత్రం, కేతిని లోని బోరింగ్ ల నుండి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంలో స్థానిక సర్పంచ్, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. గ్రామాల్లోని త్రాగునీటి వ్యవస్థ తీవ్రంగా అస్తవ్యస్తంగా మారింది.కలుషితమవుతున్న బోరింగ్ నీరు



గ్రామ ప్రజలు ప్రధానంగా ఆధారపడే చేతి పంపులు (బోరింగ్ ల) చుట్టూ మురుగు నీరు నిలిచిపోయి తీవ్ర దుర్వాసన వస్తోంది.చేతి పంపుల పరిసర ప్రాంతాలు మురుగు నీటి కుంటలుగా మారిపోయాయి. ఈ మురుగు నీరు భూమిలోకి ఇంకి, బోరింగ్ ల ద్వారా వచ్చే త్రాగునీరు పూర్తిగా కలుషితమవుతోంది. ఈ నీటిని తాగడం వల్ల గ్రామాల్లో చిన్న పిల్లలు, వృద్ధులు సీజనల్ వ్యాధులు, విరేచనాలు, మరియు ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు.పట్టించుకోని సర్పంచ్, నిమ్మకు నీరెత్తినట్లున్న పంచాయతీ కార్యదర్శి అధికారులు వ్యవహరిస్తున్నారు, ఈ సమస్యపై గ్రామస్తులు పలుమార్లు స్థానిక సర్పంచ్కు, పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. కనీసం బోరింగ్ ల చుట్టూ డ్రైనేజీ సౌకర్యం కల్పించాలనే కనీస ఆలోచన కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు లేకపోవడం శోచనీయం. నిధులు ఉన్నా, పనులను పర్యవేక్షించడంలో సర్పంచ్ చూపిస్తున్న నిర్లక్ష్యంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇట్టి విషయం పై సర్పంచ్ ను చరవాణి ద్వారా జిల్లా రిపోర్టర్ లింగయ్య వివరణ కోరగా సానుకూలంగా స్పందించారని,కార్యదర్శిని వివరణ కోరగా సానుకూలంగా స్పందించి బోరింగ్ ల చుట్టు మురికి నీళ్లు లేకుండా శుభ్రం చేయిస్తామని తెలిపారు..

# జనసేన ఎమ్మెల్సీ నాగబాబు తో గొల్లపల్లి వరప్రసాద్ భేటీ



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జులై 5, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సాలూరు నియో జకవర్గ సారథులు సమాచార సేకరణ ప్రక్రియ లో భాగంగా ఎమ్మెల్సీ సభ్యులు కొణిదెల నాగబాబు ఆధ్వర్యంలో పార్వతీపురం లో శుక్రవారం సాలూరు కు చెందిన నేత గొల్లపల్లి వరప్రసాద్ కలిశారు. ప్రస్తుతం ఉన్న కమిటీలు రద్దు అయ్యాయని, ఆగస్టు 15 తరువాత నూతన కమిటీలు ప్రకటిస్తామని నూతన కమిటీలో ఎస్సీ సెల్ లో మంచి పదవి ఇస్తానని నాగబాబు మాటిచ్చారని, సాలూరు జ్యూట్ మిల్లు విషయం సీఎం దృష్టికి తీసుకువెళతానని మాట ఇచ్చారని అన్నారు.

# ఎంతో ఘనంగా, హట్టహాసంగా ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జన్మదినోత్సవ వేడుకలు

పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం, జులై 5

: ప్రజానేత, ప్రియతమ నాయకులు ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంకాడ రామకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు వారి స్వగ్రా మమైన చిన కుదమ గ్రామంలో ఎంతో ఘనంగా, హట్ట హాసంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ ు కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే లి తోయక జగదీశ్వరిలి గారు హాజ రయ్యారు. ముందుగా కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించిన శాసనసభ్యులు తరువాత నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసిన అభిమానులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేయడం జరిగింది. ఈ సందర్భంగా చినకుదమ గ్రామం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరంలో అభిమానులు పెద్దఎత్తున పాల్గొని 186 యూనిట్ల రక్తాన్ని దానం చేయడం జరిగింది. మరియు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో పెద్ద ఎత్తున పాల్గొని 393 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది.



ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "ప్రశ్న" రావణ్ పై విరుచుకుపడ్డ సాలూరు హైందవ ధర్మసేన సభ్యులు...



పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జులై 5, :"ప్రశ్న రావణ్" అనే యూ ట్యూబ్ ఛానల్ పైన, బచ్చల కూర జోసెఫ్ అలియాస్ రావణ్ అనే ఉన్మాద స్వభావం తో రాక్షసుడిలా హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మ ంపై, హిందూ దేవుళ్ళపై, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ సా లూరు హైందవ ధర్మసేన తరఫున, సనాతన ధర్మ పరిరక్షకులు అందరూ కలిసి పట్టణ పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. హిందూ దేవుళ్ళపై, సమాజంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వీడియోలు చేస్తున్న సదరు వ్యక్తిపై రాజ్యాంగబద్ధ యాక్షన్ తీసు కోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో సాలూరు హైందవధర్మసేన సభ్యులు అప్పికొండ గణపతిరావు, కూరపాం శివకృష్ణ, సంతోష్ కుమార్ ధర్మ పాత్రిగాహి బేవర నాగార్జున, మీసాల నవీన్ శ్రావణ్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక తల్లి కన్నీళ్లను తుడుద్దాం... నలుగురు చిన్నారులకు అండగా నిలుద్దాం...

- సహకరించి ఆదుకోండి అంటూ ఆందోళన చెందుతున్న ఓ తల్లి గాథా.....
- ఒక చిన్న సహాయం,, ఒక కుటుంబానికి పెద్ద ఆధారము..

కొమరంభీమ్ ఆసిఫాబాద్,:జులై 05,:

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, పెంచికలపేట్ మండలం, అగర్గూడ గ్రామానికి చెందిన బో యిని భిక్షపతి, పెద్ద కుమార్తె కుటుంబం ప్రస్తుతం తీవ్రమైన విషాదంలో ఉంది.ఆమె భర్త గిరుగుల శంకర్ (హేటిగూడ గ్రా మం, చింతలమానెపల్లి మండలం) ఇటీవల అకాల మరణం చెం దడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. భర్తను కోల్పోయిన ఆ మహిళకు ఇప్పుడు నలుగురు చిన్నారుల భవి ష్యత్తు భారంగా మారింది.రోజూ కష్టపడి పని చేస్తేనే పొయ్యి వెలిగే పరిస్థితి. సొంత ఇల్లు లేదు. స్థిరమైన ఆదాయం లేదు. పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టడం, చదివించడం కూడా కష్టంగా మారింది. ఒకవైపు భర్తను కోల్పోయిన బాధ, మరోవైపు పిల్లల



భవిష్యత్తుపై ఆందోళన ఆ కుటుంబాన్ని కన్నీటి సంద్రంలో ముంచెత్తుతోంది.మనలో ప్రతి ఒక్కరం కొద్దిగా చేయూతనిస్తే ఆ నలుగురు చిన్నారుల జీవితాల్లో ఆశాకిరణం వెలుగుతుంది. మీకు తోచిన చిన్న సహాయం కూడా వారికి పెద్ద అండగా నిలుస్తుం ది.వ నావవత్సంతో స్పందించండి...ఓ ఒక తల్లి కన్నీళ్లను తుడవండని, నలుగురు చిన్నారుల భవిష్యత్తుకు చేయూ తనివ్వ ండని ఆందోళన చెందుతున్న కుటుంబాన్ని ఆదుకోండని,ఫోన్‌పే / గూగుల్ పే :9949737355ఈ నంబర్ కు ఆర్థికసహాయం అందించాలని ఒక ప్రకటనలో వేడుకొంటున్నారు.

# ఆ 33 బంతులే కొంపముంచాయ్



ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 190 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే, ఒకానొక దశలో 200 పరుగులను అలవోకగా దాటేలా కనిపించిన భారత్, మిడిల్ ఓవర్లలో చేసిన కొన్ని చిన్నపాటి తప్పుల వల్ల ఆ మైలురాయిని అందుకోలేకపోయింది.అదిరిపోయే ఆరంభం ఇచ్చిన ఓపెనర్లు ..మాంచెస్టర్‌లో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు యువ ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన పునాది వేశారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు తొలి వికెట్‌కు కేవలం ఐదు ఓవర్లలోనే 50 పరుగులు జోడించి ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. జట్టు స్కోరు 65 పరుగుల వద్ద ఉన్నప్పుడు సూర్యవంశీ, అభిషేక్ శర్మ ఇద్దరూ అవుట్ అయినప్పటికీ, వారు అందించిన వేగం జట్టుకు ఎంతగానో ఉపయోగపడింది.శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ మెరుపులు..పవర్‌ప్లే ముగిసిన తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మైదానంలో పరుగుల వరద పారించాడు. కేవలం 22 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 37 పరుగులు చేసి భారత స్కోరును వేగంగా ముందుకు నడిపించాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దిన అయ్యర్, జట్టు స్కోరును 12.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 130 పరుగులకు చేర్చాడు. ఈ దశలో భారత్ కనీసం 210 పరుగులైనా చేస్తుందని అందరూ భావించారు.ఆ 33 బంతులు.. కొంపముంచిన తడబాటు

13వ ఓవర్ చివరి బంతికి శ్రేయస్ అయ్యర్ అవుట్ కావడంతో భారత ఇన్నింగ్స్ ఒక్కసారిగా మందగించింది. 13వ ఓవర్ నుండి 18.3 ఓవర్ల మధ్య భారత్ వరుసగా 4 వికెట్లు కోల్పోయింది. ఈ 33 బంతుల్లో భారత బ్యాటర్లు కేవలం 34 పరుగులు మాత్రమే చేయగలిగారు. ఇక్కడే రన్‌రేట్ ఘోరంగా పడిపోయింది. సామ్ కరన్ బౌలింగ్‌లో శివం దుబే కేవలం 5 పరుగులు (7 బంతులు) చేసి అవుట్ కాగా, ఇషాన్ కిషన్ 49 పరుగులు చేసినప్పటికీ దాని కోసం ఏకంగా 40 బంతులు తీసుకున్నాడు. అక్షర్ పటేల్ కూడా కేవలం 2 పరుగులకే రన్ అవుట్ కావడంతో భారత్ తీవ్ర ఒత్తిడిలో పడింది.ఆదుకున్న తిలక్ వర్మ..

మిడిల్ ఆర్డర్ వైఫల్యంతో తక్కువ స్కోరుకే పరిమితం అవుతుందనుకున్న తరుణంలో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ జట్టును ఆదుకున్నాడు. చివరి ఓవర్లో జోఫ్రా ఆర్చర్ వేసిన మొదటి మూడు బంతుల్లో 2 సిక్సర్లు, ఒక ఫోర్ బాది స్టేడియాన్ని హోరెత్తించాడు. తిలక్ కేవలం 11 బంతుల్లో 24 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడంతోనే భారత్ 190 పరుగుల గౌరవప్రదమైన స్కోరునైనా అందుకోగలిగింది. ఇంగ్లండ్ బౌలర్లలో సామ్ కరన్ 3 వికెట్లతో భారత మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు.

# 'ఇంగ్లాండ్‌లో ఐపీఎల్ పిచ్‌లు ఉండవురా బాబూ



అద్భుతమైన ఐపీఎల్ ఫామ్‌తో, ఎన్నో భారీ అంచనాల నడుమ భారత జాతీయ జట్టులోకి అడుగుపెట్టిన 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీకి తొలి మ్యాచ్‌లోనే చేదు అనుభవం ఎదురైంది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ కుర్రాడు దారుణంగా విఫలమయ్యాడు. దీంతో నెట్టింట భారత అభిమానులు అతడిపై విమర్శల వర్షం కురిపిస్తూ తీవ్ర స్థాయిలో ట్రోల్ చేస్తున్నారు.

ఆరంభం అదుర్స్.. ముగింపు బెదుర్స్..!

మాంచెస్టర్ వేదికగా ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్ ద్వారా వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. సీనియర్ ఆటగాడు, వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ సభ్యుడు సంజూ శాంసన్‌ను పక్కనపెట్టి మరీ టీమిండియా మేనేజ్‌మెంట్ ఈ 15 ఏళ్ల కుర్రాడికి ఓపెనర్‌గా అవకాశం ఇచ్చింది. ఇంగ్లాండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో భారీ సిక్సర్‌తో ఇన్నింగ్స్ ప్రారంభించిన వైభవ్.. ఆ తర్వాత అదే ఊపును కొనసాగించలేకపోయాడు. క్రీజులో ఎదుర్కొన్నది 10 బంతులే అయినా అందులో కేవలం 14 పరుగులు మాత్రమే చేసి, పార్ట్ టైమ్ స్పిన్నర్ విల్ జాక్స్ బౌలింగ్‌లో జోస్ బట్లర్‌కు చిక్కి స్టంపౌట్ అయ్యాడు. ఎంతో ఉత్కంఠగా అతడి బ్యాటింగ్ కోసం ఎదురుచూసిన అభిమానులకు ఈ ప్రదర్శన తీవ్ర నిరాశను మిగిల్చింది.సచిన్ రికార్డు బద్దలు.. కానీ ప్రదర్శన నిరాశ!

ఈ మ్యాచ్‌తో వైభవ్ సూర్యవంశీ ఒక అరుదైన చరిత్ర సృష్టించాడు. కేవలం 15 ఏళ్ల 99 రోజుల వయసులో బరిలోకి దిగి, అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అత్యంత పిన్న వయస్కుడైన భారతీయ క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. 1989లో పాకిస్థాన్‌పై అరంగేట్రం చేసి దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన రికార్డును వైభవ్ బద్దలు కొట్టాడు. అయితే, రికార్డులటైమ్ స్పిన్నర్ విల్ జాక్స్ బౌలింగ్‌లో జోస్ పరంగా సచిన్‌ను దాటేసినా, మైదానంలో మాత్రం తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేక విమర్శల పాలయ్యాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద పారించి ఏకంగా ఆరెంజ్ క్యాప్ కైవసం చేసుకున్న వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్ గడ్డపై మాత్రం తేలిపోయాడు. దీంతో నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా అతడిని ఆటాడుకుంటున్నారు. "ఇంగ్లాండ్‌లో ఐపీఎల్ తరహాలో ఉండే ఫ్లాట్ పిచ్‌లు ఉండవు తమ్ముడూ.. ఇక్కడ బంతి స్వింగ్ అవుతుంది, పరుగులు చేయడం అంత సులువు కాదు" అంటూ ఘాటుగా కామెంట్లు పెడుతున్నారు. "కేవలం ఒక అద్భుతమైన ఐపీఎల్ సీజన్ చూసి, విరాట్ కోహ్లీ లాంటి దిగ్గజాలతో పోల్చడం మానేయాలి" అని మరికొందరు విమర్శిస్తున్నారు

# టీమిండియా ఫ్యాన్స్‌కు మళ్లీ నిరాశే..



ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టీ20లో టీమిండియా ఓటమి చెందింది. మాంచెస్టర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. 20 ఓవర్లలో 190-7 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్.. 19 ఓవర్లలో 191-6 పరుగులతో గెలుపును సొంతం చేసుకుంది. తొలి టీ 20 వర్షం కారణంగా రద్దవ్వగా.. రెండో టీ20లో భారత్ రాణించలేకపోయింది. దీంతో రెండో టీ20 ఇంగ్లండ్ వశమైంది. భారత బ్యాటర్లలో అభిషేక్ శర్మ 43(24), ఇషాన్ కిషన్49(40), శ్రేయస్ అయ్యర్37(22), తిలక్ శర్మ 24(11) పరుగులతో రాణించారు. ఇక ఇంగ్లండ్ బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ 39(15), టామ్ బాంటన్ 39(32), జాకబ్ బెథెల్ 76(46) పరుగులతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో సామ్ కర్రన్ 3, జోఫ్రా ఆర్చర్ 1, విల్ జాక్స్ 1 వికెట్ తీశారు.కాగా తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. 20 ఓవర్లలో 189-7 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (59), శ్రేయస్ అయ్యర్ (47 బంతుల్లో 68) పరుగులతో రాణించారు. ఆఖర్లో శివమ్ దూబె (21 బంతుల్లో 42 నాటౌట్)గా నిలిచాడు. కానీ వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడంతో టీమిండియా ఫ్యాన్స్ నిరాశ చెందారు.

# 10 ఏళ్లలో కోటీశ్వరులు కావాలా.. నెలకు ఎంత SIP చేయాలో తెలుసుకోండి!



ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఒక పెద్ద ఆర్థిక లక్ష్యం ఉంటుంది. అయితే, బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఫీణ) లేదా బంగారం కొనుగోలు చేయడం ద్వారా కోటి రూపాయల వంటి భారీ నిధిని సంపాదించుకోవాలనే ఆశతో దశాబ్దాల కాలం వేచి చూడాల్సి వస్తుంది. ఒకవేళ మీరు కేవలం 10 ఏళ్ల మధ్యకాలిక వ్యవధిలోనే కోటీశ్వరులు కావాలని లక్ష్యంగా పెట్టుకుంటే, దానికి మ్యూచువల్ ఫండ్స్‌లో ాౄ ఒక అత్యుత్తమమైన, క్రమశిక్షణతో కూడిన మార్గంగా మారుతుందని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.10 ఏళ్లలో రూ. 1 కోటి: ఎంత పెట్టుబడి పెట్టాలి?:

మ్యూచువల్ ఫండ్స్ క్యాల్కులేటర్ ప్రకారం.. 10 ఏళ్లలో కోటి రూపాయల మైలురాయిని అందుకోవడానికి మీరు ప్రతి నెలా ఇన్వెస్ట్ చేయాల్సిన మొత్తం, మీ పెట్టుబడిపై వచ్చే వార్షిక రాబడి (=ఐబతీఅం) శాతంపై ఆధారపడి ఉంటుంది. ఆ లెక్కలు ఇలా ఉన్నాయి:12శాతం వార్షిక రాబడి లభిస్తే: ఒకవేళ మీ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిపై సగటున ఏడాదికి 12 శాతం వడ్డీ లభిస్తే, 10 ఏళ్లలో రూ.1 కోటి పూర్తి కావడానికి మీరు ప్రతి నెలా రూ. 43,150 చొప్పున ాౄ చేయాలి. 10 సంవత్సరాల తర్వాత మీ వద్ద సుమారు రూ.1,00,25,431 నిధి సిద్ధంగా ఉంటుంది.మీ బెడ్‌రూమ్‌లో ఈ మొక్క ఉంటే చాలు.. ఆరోగ్యం,ప్రశాంతత మీ సొంతం!


14శాతం వార్షిక రాబడి లభిస్తే: స్టాక్ మార్కెట్ పనితీరు బాగుండి, మీకు వార్షికంగా 14 శాతం రిటర్న్స్ వస్తే, మీ నెలవారీ పెట్టుబడి భారం తగ్గుతుంది. అప్పుడు మీరు నెలకు రూ.38,250 ఇన్వెస్ట్ చేస్తే సరిపోతుంది. ఇది 10 ఏళ్లలో రూ.1,00,24,995 అవుతుంది.16శాతం వార్షిక రాబడి లభిస్తే: ఒకవేళ మీరు ఎంచుకున్న ఫండ్స్ అత్యుత్తమంగా రాణించి 16 శాతం వరకు వార్షిక రాబడిని అందిస్తే, మీ నెలవారీ భారం మరింత తగ్గుతుంది. మీరు నెలకు కేవలం రూ. 33,750 పెట్టుబడి పెడితే చాలు, 10 ఏళ్లలో రూ.1,00,05,913 మార్కును సులభంగా దాటవచ్చు.ఇక్విటీ మ్యూచువల్ ఫండ్స్ ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 10 శాతానికి మించి వార్షిక రాబడిని ఆశించే వారికి ఇక్విటీ మ్యూచువల్ ఫండ్స్ (షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే ఫండ్స్) ఏకైక ప్రత్యామ్నాయం. డెట్ ఫండ్స్ లేదా ప్రభుత్వ పొదుపు పథకాలలో ఇంత పెద్ద మొత్తంలో రిటర్న్స్ రావడం కష్టం. కాబట్టి మీ లక్ష్యం 10 ఏళ్లలో కోటి రూపాయలు అయితే, మీ పెట్టుబడిలో సింహభాగం ఇక్విటీ ఫండ్స్‌లో ఉండాలి. అయితే, ఇక్విటీ మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ అస్థిరతలకు లోబడి ఉంటాయి.. కాబట్టి, పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టే ముందు ఒక సర్టిఫైడ్ ఆర్థిక సలహాదారుని సంప్రదించడం ఎల్లప్పుడూ శ్రేయస్కరం.

# గృహ బీమా తీసుకోవడం మంచిదేనా..? ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి..?



చాలామంది తమ సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు డబ్బులు పొదుపు చేసుకుంటూ ఉంటారు. తమ కష్టార్జితం మొత్తాన్ని కూడబెట్టుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణానికి అయ్యే మెటిరీయల్ ఖర్చులు పెరుగుతున్న క్రమంలో సొంతిల్లు నిర్మాణానికి అదనపు ఖర్చు అవుతుంది. దీంతో పొదుపు చేసుకున్న డబ్బులు సరిపోకపోవడం వల్ల బ్యాంకుల నుంచి హోమ్ లోన్లు తీసుకుంటున్నారు. హోమ్ లోన్లకు వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది. దీంతో చాలామంది ఈ లోన్లను తీసుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్ తీసుకున్నప్పుడు ఇంటికి బీమా తీసుకోవడం అవసరమా.. లేదా అనే విషయాలు తెలుసుకుందాం.హోమ్ ఇన్సూరెన్స్ ఎలా పనిచేసుంది..?గృహ బీమా అనేది చాలా ఉపయోగపడుతుంది. రుణ గ్రహీతకు ఏదైనా లపడకుండా ఇది కాపాడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన రుణాన్ని బీమా సంస్థ బ్యాంకులకు చెల్లిస్తుంది. దీని వల్ల ఈఎంఐ చెల్లించే చింతను తొలగిస్తుంది. లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే బీమా సంస్థ మిగిలిన హోమ్ భూకంపాలు లాంటి ప్రమాదాల వల్ల మీ ఇంటికి హాని జరిగితే బీమా వర్తిస్తుంది.ఎప్పుడు తీసుకోవాలి..?రుణ తీసుకున్న వ్యక్తి పేరుపై ఎలాంటి లైఫ్ ఇన్సూరెన్స్ లేని సమయంలో గృహ బీమా అనేది తీసుకోవాలి. ఒకవేళ రుణం పొందిన వ్యక్తికి జీవిత బీమా ఉంటే హోమ్ ఇన్సూరెన్స్ అనేది ముఖ్యం కాదు. ఇక మీ కుటుంబాన్ని మీరు ఒక్కరే పోషిస్తుంటే గృహ బీమా అనేది తీసుకోవాలి. ఇక గృహ బీమా ప్రీమియం విషయానికొస్తే.. ప్రీమియంను ఒకేసారి చెల్లిస్తారు. ఒక్కోసారి వార్షికంగా చెల్లిస్తారు. కొన్నిసార్లు బ్యాంకులు దీనిని గృహ రుణానికి జోడించి ఈఎంఐతో పాటు క్రమంగా చెల్లించేలా చేస్తాయి.

# ఉన్నపళంగా పాత బంగారం అమ్మేస్తున్న భారతీయులు



రికార్డు స్థాయికి చేరిన తర్వాత బంగారం ధరలు తగ్గుముఖం పట్టడంతో దేశవ్యాప్తంగా అనేక కుటుంబాలు తమ వద్ద ఉన్న పాత బంగారు ఆభరణాలను విక్రయించి నగదుగా మార్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనే అంచనాల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న అధిక ధరలను సద్వినియోగం చేసుకోవాలని చాలామంది భావిస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (×దీజీూ) గణాంకాల ప్రకారం.. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారతీయ కుటుంబాలు దాదాపు 50 టన్నుల పాత బంగారాన్ని విక్రయించాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 43 శాతం అధికం. బంగారం ధరలు గరిష్ఠ స్థాయికి చేరిన సమయంలో లాభాలను పొందేందుకు ప్రజలు పెద్దఎత్తున అమ్మకాలకు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.ఈ ఏడాది ప్రారంభంలో బంగారం ధరలు చరిత్రాత్మక గరిష్ఠ స్థాయికి చేరగా, ఇటీవల అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో కొంత తగ్గాయి. ప్రస్తుతం ధరలు ఇంకా అధికంగానే ఉన్నప్పటికీ, భవిష్యత్తులో మరింత తగ్గవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగంలో లేని పాత ఆభరణాలను విక్రయించి నగదు పొందాలని అనేక కుటుంబాలు నిర్ణయించుకుంటున్నాయి. ఐబీజేఏ జాతీయ కార్యదర్శి సురేంద్ర మెహతా మాట్లాడుతూ.. అధిక ధరలను లాభంగా మార్చుకునేందుకు వినియోగదారులు ముందుకు వస్తున్నారని తెలిపారు. ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనే భావన కూడా అమ్మకాలకు ప్రధాన కారణంగా మారిందన్నారు.పాత బంగారం విక్రయాలు పెరగడంతో దేశంలోని బంగారం రీసైక్లింగ్ పరిశ్రమకు కూడా ఊతం లభిస్తోంది. గృహాల్లో నిరుపయోగంగా ఉన్న ఆభరణాలను సేకరించి వాటిని శుద్ధి చేసి మళ్లీ ఆభరణాల తయారీదారులకు సరఫరా చేస్తున్నారు. ముత్తూట్ ఎగ్జిమ్ సంస్థ తన గోల్డ్ పాయింట్ల నెట్‌వర్క్‌లో పాత బంగారం లావాదేవీలు 40 శాతం పెరిగినట్లు వెల్లడించింది. వినియోగదారులు పారదర్శకమైన వ్యవస్థీకృత మార్గాల్లో బంగారాన్ని విక్రయించేందుకు ఆసక్తి చూపుతున్నారని సంస్థ సీఈఓ కీయుర్ షా పేర్కొన్నారు.ప్రపంచంలో అత్యధికంగా బంగారం వినియోగించే దేశాల్లో భారత్ ఒకటి. అయితే దేశ అవసరాల్లో అధిక భాగం దిగుమతుల ద్వారానే తీరుతోంది. ప్రస్తుతం రీసైకిల్ అయ్యే బంగారం పరిమాణం పెరగడం వల్ల దిగుమతులపై ఆధారపడటం కొంత మేర తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. భారతీయ కుటుంబాల వద్ద సుమారు 30 వేల టన్నుల బంగారం నిల్వ



## నేను తెలుగు వాడినే.. ఒక్క ఛాన్స్ ఇవ్వండి ప్లీజ్

ప్రస్తుతం తమిళ చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు శ్రీమన్. వందలాది చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మెప్పించిన ఆయన తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితమే. అయితే తాను పక్కా తెలుగువాడినని.. కానీ ఈ విషయం చాలా మందికి తెలియదని అంటున్నారు శ్రీమన్. తనకు ఒక్క ఛాన్స్ వస్తే తానేంటో నిరూపించుకుంటానని అంటున్నారు.తమిళ చిత్ర పరిశ్రమలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు శ్రీమన్. వందలాది తమిళ సినిమాల్లో నటించినప్పటికీ, ఆయన పక్కా తెలుగువాడు అనే విషయం చాలా మందికి తెలియదు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, మామిడాడ గ్రామానికి చెందిన శ్రీమన్.. సొంత మాతృభాష అయిన తెలుగులో సరైన గుర్తింపు రాలేదనే బాధతో ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఆయన ఆవేదనను గుర్తించి, టాలీవుడ్‌లో ఒక క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా పెద్ద బ్రేక్ ఇచ్చారు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. గతంలో హైదరాబాద్‌లో విజయ్ 'వారిసు' సినిమా షూటింగ్ జరుగుతున్న సమయంలో, నిర్మాత దిల్ రాజు ద్వారా అనిల్ రావిపూడితో శ్రీమన్‌కు పరిచయం ఏర్పడింది. ఆ సమయంలోనే శ్రీమన్ తన మాతృభాషలో నటించాలనే కోరికను దర్శకుడికి తెలియజేశారు. శ్రీమన్ ప్రతిభను గుర్తించిన అనిల్ రావిపూడి, ప్రస్తుతం వెంకటేష్ , కల్యాణ్ రామ్ కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక మల్టీస్టారర్ చిత్రంలో ఆయనకు ఒక అద్భుతమైన, కీలకమైన పాత్రను అందించారుఈ తెలుగు సినిమా అవకాశం కోసం శ్రీమన్ తమిళంలో అప్పటికే ఒప్పుకున్న నాలుగు పెద్ద సినిమాలను కూడా వదులుకోవడం విశేషం. సొంత భాషలో నటించడం కోసం ఆయన చేసిన ఈ త్యాగాన్ని తమిళ దర్శకులు, ఆయన స్నేహితులు కూడా ఎంతగానో అభినందిం చారు. ఇప్పటికే వారం రోజుల పాటు షూటింగ్‌లో పాల్గొన్న శ్రీమన్, ఈ సినిమా సెట్స్‌లో ఉన్న ఎనర్జీ , అయ్యారు."అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు" అనే సామెతను గుర్తుచేస్తూ, అనిల్ రావిపూడి సినిమాతో తెలుగులో తనకున్న పెద్ద వెలితి తీరిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు రెండు మూడేళ్ల తర్వాత మళ్లీ తెలుగులో డైలాగులు చెప్పడం తనకు ఎనకామెడీ టైమింగ్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని సోషల్ మీడియా వేదికగా ఎవెకామెడీ టైమింగ్ తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ ాషనల్ లేని ఆనందాన్ని ఇస్తోందని శ్రీమన్ పేర్కొన్నారు. పూర్తి వినోదాత్మకంగా సాగే ఈ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు శ్రీమన్ మరింత దగ్గరవ్వాలని, టాలీవుడ్‌లో ఆయనకు మరిన్ని మంచి అవకాశాలు రావాలని ఆశిద్దాం.



రెజీనా కాసాండ్రా.. ఈ అందాల భామ ఒకానొక సమయంలో టాప్ హీరోయిన్ గా రాణించింది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగు, తమిళం,కన్నడ సినిమాల్లో నటిస్తూ అలరిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. చిన్న వయస్సులోనే సినిమా రంగంలోకి అడుగుపెట్టిన రెజీనా, 2005లో తమిళ చిత్రం "కండా నాల్ ముదల్"తో తన నటనా జీవితాన్ని ప్రారంభించింది.తెలుగులో "శివ మనసులో శృతి" ద్వారా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు "సైమా ఉత్తమ తొలి చిత్ర నటి" అవార్డు కూడా వచ్చింది. రెజీనా తెలుగులో "రొటీన్ లవ్ స్టోరీ", "పిల్లా నువ్వు లేని జీవితం", "సుబ్రహ్మణ్యం ఫర్ సేల్", "పవర్" వంటి సినిమాల్లో నటించి క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. తమిళంలో "కేడి బిల్లా కిల్లాడి రంగా", "మానగరం" వంటి చిత్రాల్లో ఆమె నటన ప్రశంసలు పొందింది.తెలుగులో "శివ మనసులో శృతి" ద్వారా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ చిత్రంలో ఆమె నటనకు "సైమా ఉత్తమ తొలి చిత్ర నటి" అవార్డు కూడా వచ్చిలడ్కీ కో దేఖా తో ఐసా లగా" చిత్రంతో హిందీలో ప్రవేశించింది. తాజాగా ంది. రెజీనా తెలుగులో "రొటీన్ లవ్ స్టోరీ", "పిల్లా నువ్వు లేని జీవితం", "సుబ్రహ్మణ్యం ఫర్ సేల్", "పవర్" వంటి సినిమాల్లో నటించి క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. తమిళంలో "కేడి బిల్లా కిల్లాడి రంగా", "మానగరం" వంటి చిత్రాల్లో ఆమె నటన ప్రశంసలు పొందింది.ఈ బ్యూటీ విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటుంది. "సుబ్రహ్మణ్యం ఫర్ సేల్"లో సాంప్రదాయ అమ్మాయి, "జ్యో అచ్యుతానంద"లో స్టూడెంట్, "అ"లో డ్రగ్ అడిక్ట్ వంటి పాత్రల్లో తన సత్తా చాటింది. ఈ భామ బాలీవుడ్‌లోకి కూడా అడుగుపెట్టింది. 2019లో "ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసా లగా" చిత్రంతో హిందీలో ప్రవేశించింది. తాజాగా విడుదలైన సన్నీ డియోల్ "జాట్" చిత్రంలో కీలక పాత్రలో కనిపించింది. అలాగే, వెబ్ సిరీస్‌లలో కూడా నటిస్తూ తన సత్తా చాటుతుంది.ఈ బ్యూటీ విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటుంది. "సుబ్రహ్మణ్యం ఫర్ సేల్"లో సాంప్రదాయ అమ్మాయి, "జ్యో అచ్యుతానంద"లో స్టూడెంట్, "అ"లో డ్రగ్ అడిక్ట్ వంటి పాత్రల్లో తన సత్తా చాటింది. ఈ భామ బాలీవుడ్‌లోకి కూడా అడుగుపెట్టింది. 2019లో "ఏక్ లడ్కీ కో దేఖా తో ఐసా లగా" చిత్రంతో హిందీలో ప్రవేశించింది. తాజాగా విడుదలైన సన్నీ డియోల్ "జాట్" చిత్రంలో కీలక పాత్రలో కనిపించింది. అలాగే, వెబ్ సిరీస్‌లలో కూడా నటిస్తూ తన సత్తా చాటుతుంది.

గతంలో రెజీనా చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఆమె మాట్లాడుతూ.. ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో వచ్చిన "అ" సినిమా స్క్రిప్ట్ చెప్పారు. నాకు హీరోయిన్‌గా ఛాన్స్ ఇస్తే చేస్తా.. లేదా ఏదైనా కీలకమైన , నటనకు ప్రాధలడ్కీ కో దేఖా తో ఐసా లగా" చిత్రంతో హిందీలో ప్రవేశించింది. తాజాగాాన్యత ఉన్న పాత్ర ఇస్తే చేస్తా అని చెప్పిందట.. అయితే హీరోయిన్ గా ఇప్పటికే కాజల్ ను ఫిక్స్ చేశాం అని చెప్పారు. సరే మరో బలమైన పాత్ర ఇవ్వమని అడిగాను. లేదంటే సినిమా చేయను అని తెగేసి చెప్పా అని తేలింది.

## గత్తరలేపిన రెజీనా కాసాండ్రా.



## అన్న ఎన్టీఆర్‌కు 'విశ్వవిఖ్యాత నటసార్వభౌమ' బిరుదు ఎలా వచ్చిందో తెలుసా..?

ఎన్టీఆర్ భారతీయ సినిమా చరిత్రలో ఒక అగ్ర నటుడు. ఆయన పోషించిన అనేక పాత్రల వల్ల ఆయనకు పేరు ప్రఖ్యాతులు లభించాయి. అదే సమయంలో, ఆయన నటించడం వల్ల కొన్ని పాత్రలకు అమితమైన గుర్తింపు దక్కింది. రాముడు, కృష్ణుడు, భీముడు, భీష్ముడు, కర్ణుడు, దుర్యోధనుడు, అర్జునుడు వంటి పౌరాణిక పాత్రలు పోషించినప్పుడు ఆ పురాణ పురుషులందరూ ఎన్టీఆర్‌లోకి పరకాయ ప్రవేశం చేశారని చెప్పాలి. ఆయన రూపంలో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. కృష్ణుడు ఇలా, రాముడు అలా ఉండేవాడు కాబోలు అని జనాన్ని మురిపించి, ఆనందపారవశ్యంతో మైమరచిపోయే విధంగా ఎన్టీఆర్ పౌరాణిక పాత్రలు విశ్వవిఖ్యాతమయ్యాయి. అందుకే ఆయనను విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు అని పిలుచుకున్నారు. ఈ అపురూపమైన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ అనే బిరుదు ఎన్టీఆర్‌కు ఎలా వచ్చిందో, ఎవరు ఇచ్చారో తెలుసుకోవడం ఆసక్తికరం.1963 ఆరంభంలో జరిగిన ఒక దైవిక సంఘటనతో ఈ బిరుదు ఆయన జీవితంలోకి ప్రవేశించింది. ఆ సమయంలో ఎన్టీఆర్ నటించిన నర్తనశాల చిత్రం విడుదలై విజయవిహారం చేస్తోంది. ఆ సినిమాలో ఎన్టీఆర్ పోషించిన బృహన్నల పాత్రకు అద్భుతమైన స్పందన వచ్చింది. అరివీర భయంకరుడైన అర్జునుడిగా, శాపవశాత్తూ అర్ధనారిగా మారిన బృహన్నలగా ఎన్టీఆర్ ప్రదర్శించిన నటన అసామాన్యమైనది. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ ఒకరోజు గుంతకల్లుకు వెళ్లారు. సినిమా పంపిణీ రంగానికి కోస్తా ఆంధ్రలో విజయవాడ, నైజాంలో సికింద్రాబాద్ ఎలాగో, ఆ రోజుల్లో సీడెడ్‌లో గుంతకల్లు కూడా అలాగే ముఖ్యమైన కేంద్రం. సీడెడ్ అంటే రాయలసీమ జిల్లాలు. ఎన్టీఆర్ నటుడే కాదు, నిర్మాత కూడా. ఆయన సినిమాల పంపిణీ వ్యవహారాలను అట్లూరి బలరాం చూసుకునేవారు. నిర్మాత పుండరీకాక్షయ్యకు సొంత తమ్ముడే బలరాం. ఎన్టీఆర్‌కు పుండరీకాక్షయ్య దగ్గరి బంధువు, అత్యంత సన్నిహితుడు. గుంతకల్లు పర్యటనలో పనులన్నీ పూర్తయ్యాక, తిరుగు ప్రయాణానికి

## ప్రభాస్ చెప్పిన మాటలు జీవితంలో మార్చిపోలేను





విలక్షణ నటుడు రాజేంద్ర ప్రసాద్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఒకప్పుడు హీరోగా అలరించిన ఆయన.. ఇప్పుడు సహాయ నటుడిగా రాణిస్తున్నారు. తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఎన్నో విజయాలను చూశారు. అయితే, ఆయన వ్యక్తిగత జీవితంలో జరిగిన ఒక తీరని విషాదం సందర్భంగా తెలుగు సినిమా పరిశ్రమ ఆయనకు చూపిన అపూర్వ ప్రేమ, మద్దతు గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన కుమార్తె మరణం తర్వాత సినీ రంగం మొత్తం తన పట్ల చూపిన అభిమానం తనకెప్పటికీ గుర్తుండిపోతుందని రాజేంద్ర ప్రసాద్ భావోద్వేగంగా పంచుకున్నారు. తన కుమార్తె మరణించినప్పుడు ప్రభాస్ లాంటి స్టార్ హీరో స్వయంగా తన ఇంటికి వచ్చి ఓదార్చడం తనను ఎంతగానో ఆశ్చర్యపరిచిందని అన్నారు. సాధారణంగా ప్రభాస్ బహిరంగ కార్యక్రమాలకు, ఇండస్ట్రీలో చాలా తక్కువగా బయటికి వస్తారని, అలాంటిది తన ఇంటికి వచ్చి పర్సనల్‌గా కలవడం ఆయన గొప్పదనానికి నిదర్శనం అని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ప్రభాస్ కేవలం పరామర్శించడమే కాదు, రాజేంద్ర ప్రసాద్‌కి ధైర్యాన్నిస్తూ "మీరు మాకు కావాలి. మీరు మాత్రం తగ్గద్దు, డల్ అవ్వద్దు. మీతో మాకు చాలా పని ఉంది. మీరు హుషారుగా ఉండండి ప్లీజ్" అని అన్నారని, ఆ మాటలు తనకెంతో ఆసరాగా నిలిచాయని రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మాటలను తానెప్పటికీ మర్చిపోలేనని తెలిపారు.



## మేం సరదా సరదాగానే సినిమాలు చూస్తాం

ఓటీటీలో చాలా సినిమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అటు థియేటర్స్ లో కొత్త సినిమాలు మంచి విజయాలను అందుకుంటుంటే.. ఓటీటీలో రిలీజ్ అయిన సినిమాల కూడా ప్రేక్షకులను విశేషంగా మెప్పిస్తున్నాయి. కొన్ని సినిమాలు థియేటర్స్ లో ఆకట్టుకోలేకపోయిన సినిమాలు కూడా ఓటీటీలో మెప్పిస్తాయి. థియేటర్లలో డిజాస్టర్ అయిన చిత్రాలు సైతం డిజిటల్ ప్లాట్ ఫామ్ లో సంచలనం సృష్టిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఓ సినిమా కొన్నేళ్ళుగా ఓటీటీలో దుమురేపుతుంది. ఈ సినిమా మొత్తం ఓ ఎత్తు క్లైమాక్స్ ఒకెత్తు.. ఆ సినిమా మరేదో కాదు కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించి దర్శకత్వం వహించిన కాంతార. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ముందు కన్నడలో రిలీజ్ చేశారు. అక్కడ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఆతర్వాత ఇతర భాషల్లో విడుదల చేశారు. ఈ చిత్రానికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే.

2022 సంవత్సరంలో అత్యధిక వసూళ్లు సాధించిన నిలిచింది ఈ సినిమా. థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా మారింది. కేవలం రూ. 14 కోట్లతో నిర్మించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద మొత్తం వసూళ్లు రూ. 400 నుండి 450 కోట్ల వరకు కలెక్షన్స్ రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. దాదాపు 6 ఏళ్లుగా ఓటీటీలో ట్రెండ్ అవుతుంది ఈ సినిమా. ఈ సినిమాకు ప్రీక్వెల్ కూడా తెరకెక్కింది. ఆ సినిమా కూడా భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో 'కాంతార'కి ముందు కథను చూపించారు. ఈ సినిమాకు కూడా రిషబ్ శెట్టి స్వయంగా రచన, దర్శకత్వం వహించారు. హోంబాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరగందూర్, చలువే గౌడ నిర్మించారు.

కాంతార సినిమాలో రిషబ్ శెట్టితో పాటు సప్తమి గౌడ, కిషోర్, అచ్యుత్ కుమార్ నటించారు. ఈ చిత్రానికి రిషబ్ శెట్టి 70వ జాతీయ చలనచిత్ర అవార్డులలో ఉత్తమ నటుడిగా అవార్డ్ అందుకున్నారు. అలాగే ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా అవార్డును అందుకుంది. కర్ణాటకలోని ఒక మారుమూల గ్రామంలో జరిగిన కథతో ఈ సినిమాను తెరకెక్కించారు ఆ ప్రాంత సంప్రదాయం.. మనిషి దురాశను చూపిస్తుంది. స్థానిక జానపద కథలు, ఆచారాలు, కర్ణాటకలోని దక్షిణ కన్నడలోని ప్రసిద్ధ సంప్రదాయం భూత కోలను ఎంతో అందంగా వెండితెరపైకి తీసుకువచ్చారు. ప్రస్తుతం కాంతార చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com